కీర్తిశేషులైన శ్రీ కందుల శ్రీమన్నారాయణగారిచే స్థాపింపఁబడియె.

సంపుటము. II ‖ శెప్టంబరు 1912. ‖ సంచిక. 5.

# మానవసేవ.

మత సంఘ పరిశ్రమ భాషావిషయములఁ జర్చించు

## సచిత్ర మాసపత్రిక

రాజమహేంద్రవరము

పత్రికాసంపాదకులు

నాళము కృష్ణారావు

సత్యవోలు అప్పారావు.

సత్యవోలు అప్పారావుచే

శ్రీవిద్యానిలయ ముద్రాశాలయందు

ముద్రింపించి ప్రకటింపబడియె.

రాజమహేంద్రవరము.

1912.

# విషయములు

## I. పద్యములు.


| | | |
|---|---|---|
| 1. | ఆనందశతకము | నూరాబత్తుల సూర్యనారాయణగారు. |
| 2. | ఆర్యసూక్తిముక్తావళి | సత్యవోలు అప్పారావుగారు. |
| 3. | గ్రామ్యనిరసనము | శతావధాని, పిసుపాటి చిదంబరశాస్త్రిగారు. |
| 4. | కవులు-కవనము | టంగుటూరి శ్రీరాములుగారు. బి. ఏ. |


## II. విమర్శనములు.


| | | |
|---|---|---|
| 5. | శ్రీవీరేశలింగభాండాగారము | |
| 6. | నయనోల్లాసకృతివిమర్శనము | కవిరాజు, శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రిగారు. |
| 7. | కురుపాండవదాయభాగవిమర్శనము | ,, ,, ,, |
| 8. | ఆంధ్రశాకుంతలవిమర్శననిరసనము | తోలేటి వేంకటసుబ్బారావుగారు. |


## III. సారస్వతము.


| | | |
|---|---|---|
| 9. | పున్నాబాయి | సత్యవోలు అప్పారావుగారు. |
| 10. | ప్రభావతి | నూతాబత్తుల సూర్యనారాయణగారు. |


## IV. మతము—సంఘము.


| | | |
|---|---|---|
| 11. | దేవేంద్రనాధచారిత్రము | అత్తిలి సూర్యనారాయణగారు. |
| 12. | బ్రాహ్మమతము | పాలపర్తి నరసింహముగారు. |
| 13. | బ్రాహ్మసమాజచరిత్రము | పులపర్తి వేంకటసుబ్బారావుగారు. |


## చిత్రపటములు.


మన్మథదహనము

గంగాశంతనులు

# రా జ పో ష కు లు

1. శ్రీరాజా రావువేంకటకుమారమహీపతి సూర్యారావుబహద్దరువారు.
2. శ్రీరాజా నాయని వేంకటరంగారావుబహద్దరువారు. మునగాల.

# పో ష కు లు

1. శ్రీయుత శ్రీకొవ్వూరి చంద్రారెడ్డిగారు, జమీందారు. నిడదవోలు
2. ,, శ్రీకలిదిండి వేంకటరామరాజుగారు ,, ,,
3. ,, తమ్మన మాణిక్యముగారు ఏలూరు.
4. శ్రీరాజా కాళేపల్లి అచ్యుతరామయ్య బహద్దరుగారు. యాదవోలు.
5. ,, శ్రీమోతే గంగరాజుగారు, జమీందారు. ఏలూరు.

# అ భి మా ను లు

1. శ్రీయుత అద్దేపల్లి లక్ష్మణస్వామిగారు. ఏలూరు.
2. ,, శ్రీఉయ్యూరు మైనరు జమీందారుగారు. చెన్నపురి.
3. ,, చుండూరు శ్రీరాములుగారు. ఏలూరు.
4. శ్రీరాజా వెలుగోటి ముద్దుకృష్ణయాచేంద్ర బహద్దరు. వేంకటగిరి.
5. శ్రీయుత డి. పానకాలరావుగారు. కోయంబత్తూరు.
6. ,, రావుబహద్దరు రఘుపతి వేంకటరత్నమునాయుడుగారు. కాకినాడ.

# చందా వివరము.

| | | |
|---|---|---|
| చందాదారులకు | వత్సరమునకు | రు 3 |
| అభిమానులకు | ,, | 5 |
| పోషకులకు | ,, | 10 |

రాజపోషకులయాదరణము వారియనుగ్రహాధీనము.

మాదిరిపత్రిక వలయువారు 4 అణాలపోస్టుబిళ్ళలం బంపవలయును.

# ప్రకటనపద్ధతి

| | పుటకు. | అరపుటకు |
|---|---|---|
| వత్సరమునకు | రు 30 | రు 18 |
| అర్ధవత్సరమునకు | 18 | 10 |
| మూడుమాసములకు | 10 | 6 |
| మాసమునకు | 3-8 | 2-8 |

శా. నేమం బించుక సత్పథం బెఱుఁగకే నీచప్రవృత్తుండనై
క్షేమం బించుక లేక మిక్కుటముగాఁ జింతించుచున్ భీతిచే
స్వామీ! కావవె యంచు మ్రొక్కు లిడ నాశ్వాసించి యాప్తుండవై
యామోదం బిడుచున్ భయం బుడుపవా! యానందతేజోమయా!

మ. వడి గాఢమున నిన్ భజించి కృపకై వాంఛించుచున్నట్టి నేఁ
గడగండ్లం బడి చింతతో మిడుకుచున్ గాపాడు దీ వంచహో!
కడు నాసన్ బడియుంటి నీ విఁకను నిష్కారుణ్యమున్ బూనుచో
నడలు న్బాప నిఁకేది దిక్కు? జనకా! యానందతేజోమయా!

శా. వేలున్ లక్షలు కోట్లు గల్గుకొలఁదిన్ విత్తంబు సౌఖ్యంబుగాఁ
గాలంబున్ గడుపంగఁ జూడఁగ వృథాకాంక్షోపదేశోజ్జ్వల
జ్జాలం బడ్డగ బంధముల్ బడెడు నాస్వాంతంబు సంతృప్తి యి
మ్మాలంబించి తరింతు సాధనముగా నానందతేజోమయా!

మ. ధరలో నాబ్రతు కుండునంతపఱకున్ దారిద్ర్యమాలిన్యశో
కరుజోపద్రవబాధలం గెడపుచున్ గాపాడి యంత్యంబునన్
స్థిరసౌఖ్యంబును బొందఁ జేయుటకు నాచిత్తంపుఁజాంచల్యమున్
హరియింపించి విముక్తిఁ జూపఁ గదవే! యానందతేజోమయా!

శా. క్రోధం బించుక లేక మేలు ప్రజకున్ గూర్పంగ నే రెంతు, రా
మేధావంతులె చిక్కులం బడుదురా మే లింతయున్ లేక, యే
సాధుప్రజ్ఞయు లేనిమాగతి యిఁకన్ శంకాకళంకంబె గా
యాధారం బయి దేవ! కావఁ గదవే! యానందతేజోమయా!

మ. కడలిన్ బోవుచు యానపాత్రి నడుమన్ గాసిల్లుచున్ గాలిచే
సుడిగుండంబునఁ జిక్కి ముంపఁబడు నాజోకన్, జగంబందు నేఁ
జెడుకష్టంబులలోన మున్గి మిగులన్ జే టొంది యున్నాఁడ; నా
యిడుమలున్ బాపి సుఖంబుఁ గూర్పఁ గదవే! యానందతేజోమయా!

శా. ఏమాత్రింబును రెక్కఁబాఱి వెడపకే యెల్లప్పుడుం బిల్లలం
బ్రేమన్ బెంచెడుకుక్కుటంబువలె, న న్నీవాడ్పాటుగా నియ్యకే
మోమోటంబుగ లోఁగొనెన్ బ్రకృతి యీము ప్పింక దాటింప వ
య్యా! మాయన్ విడఁ జిమ్మి; బాధఁ బడలే నానందతేజోమయా!

మ. తనువే నిత్యము గా దటం చెఱిఁగియున్ దాల్మిన్ దిగన్ద్రోసి సా
ధనసంపత్తిని జేర్చి పామరతచేఁ దప్పొప్పులన్ జూడకే
జనసంఘంబును మోసపుచ్చి పగచే సాధింపఁగాఁ జూతు రీ
యనృజుల్ మోసము బొందరా? తలపరే? యానందతేజోమయా!

శా. నేఁ గావం దగువాఁడఁ గాన విధిగా నిత్యంబు జాగ్రత్తతో
రాగం బొప్పఁగఁ గొల్చి కోర్కులను గోరన్ లోభి వై కొంకి నా
బాగున్ జూడక యున్న నేమిగతి? దేవా! తీర్చినన్ నీదుభాం
డాగారంబు కొంత గల్గఁ జెడెదో? యానందతేజోమయా!

మ. నను సన్మార్గమునుండి పాపి చెఱుపన్ నాయింద్రియానీక మే
మనమున్ గాసిలఁ జేసి సంతతము దుర్మార్గంబునన్ ద్రిప్పెడున్
నిను సేవించెద నింద్రియాదులవెతల్ నిర్మూలముం జేసి న
న్ననుకంపన్ గుణయుక్తతన్ మెలపవే! యానందతేజోమయా!

శా. దాసోహం బని దోసి లొగ్గి యడుగన్ ధాతృత్వమున్ జూపవో
నీసామ్రాజ్యము కొల్ల బో దిడఁ గదే నీభక్తు లెల్లప్పుడున్
గాసిం జెందిన నీకె లోపము గదా కాపాడఁగాఁ బూని నీ
వాసాదింపుము వారికోర్కు లిఁక నో యానందతేజోమయా!

మ. సుగుణాత్మా! తలపోఁతకున్ గడఁగి నేఁ జూడంగఁ జూడంగ నీ
జగతీచక్రమునందు నీమహిమలే సర్వత్ర గన్పట్టె నా
పగ బాపెన్ నినుతక్క నే నితరుఁ గొల్వం బోను జా మ్మింక నా
యగచాట్లం దొలగింపుమా కరుణన్మై యానందతేజోమయా!

క. క్షాత్రము దలకొని సంగర। ధాత్రికి నేతెంచి గురులు దండ్రులు దమ్ముల్
పౌత్రులు శిష్యులు మామలు। పుత్రులనం గలదె డొడరి పోరఁగ నలయున్. 177

క. దానాద్యుత్తమకర్మవి। ధానంబులఁ బడయుఁగతు లుదాత్తరణమునం
జా నేర్చువానిచనియెడు। మానితగతిఁ బోల వందురు మహనీయాత్ముల్. 178

క. ధర్మము దప్పక నయగతిఁ। గర్మాచరణంబు నడపఁగా ఫలసిద్ధుల్
నిర్మలయశ! యగుఁ దప్పినఁ। బేర్మి చెడదె నింద రా నభేద్యోత్సాహా. 179

ఉ. నీతి దొఱంగి కార్యముల నెట్టన నాగ్రహవృత్తిఁ జేసినం
బ్రీతిగ సిద్ధిఁ బొందినను భీతి జుగుప్సయుఁ బుట్టు భూజను
ల్వైతురు చేయుచేఁతలు ఫలింపక తక్కిన మున్న వచ్చు న
త్యాతురతాస్పదంబు లగునాపద లిద్ధవివేకవైభవా. 180

క. మతి నెప్పుడుఁ దా ధర్మ। స్థితి నూహింపుమను హితులు చెప్పెడివెర వు
ద్ధతి నక్కఱ యాచరించుచు। జితేంద్రియత గలిగి నడువఁ జెందును శుభముల్. 181

క. ఆర్యులు తటితోఁ దగిరెడు। కార్యమనుష్ఠింతు రట్లు గాకప్పని మా
త్సర్యమునఁ దెగిచి పట్టి య। నార్యులు దుది దూఱ నగుదు రాపద లైనన్ 182

క. వగచినఁ బోయినకార్యము। మగుడునె వగవంగ లోకమాన్యం బగునే
వగ పుణ్యగతికి మూలమె। వగ పెల్లవిధముల నుడుగ వలయు నరేంద్రా. 183

క. పెరుఁగుట సగ్గఁగఁ జవులం। బొరయుట యరుచంబు గాఁగఁ బుట్టుట చావం
బెరయుట పాయఁ బదార్థో। త్కరముల నైజ మది యెట్లు దప్పింప నగున్. 184

తే. యౌవనంబును రూపంబు జీవితంబు। ద్రవ్యసంచయములు ననిత్యములు గావె!
వీనిహానికి వగ నవివేక మగుటఁ। బండితులు వగఁ గూరరు పౌరవేంద్ర. 185

క. ప్రియవస్తు నెడలుటయు న। ప్రియంబు వాటిల్లుటయుఁ బరిజ్ఞానవివి
శ్చయహీను లైనయల్పా। శయులకు దుఃఖంబుఁ జేయు జగతీనాథా. 186

క. బాలత్వంబున నవివే। కాలోలత శుచియు నశుచి యైనదియు సమం
బై లీల జుగుప్సితవిధి। శీలత నొందంగ దుర్విచేష్టలఁ దిరుగున్. 187

క. యౌవనమున విషయపర। త్వావేశము దుఃఖకారి యై యలఁపఁగ నా
నావిధదుర్వ్యసనములకుఁ। దావల మై మెలఁగు నింద్యితప్రక్రియలన్. 188

క. తేరు శరీరము, దానికి। సారథి సత్త్వంబు, తురగచయ మింద్రియముల్,
దారుణతరబుద్ధివ్యా। పారంబులు దనరు జనుపసర్గము లధిపా. 189

క. కలిమియ చుట్టలఁ జేర్చుం। గలిమియ చెలులను ఘటించుఁ గలిమియ శౌర్యో
జ్జ్వలుఁ డనిపించుం గలిమియ। పలువురు సద్బుద్ధి యనఁగఁ బరఁగం జేయున్. 190

క. కేవలనిష్కర్మత మో। క్షావహ మగు నేని గిరులు నవనీజములున్
భూవర! ముక్తిం బడయుం। గా వలదే యడవి నునికి కైవల్యదమే. 191

చ. వినుము తమోమయం బయినవిశ్వముఁ దా వెలిగించు నీశ్వరుం
డన నొకరుండు వర్ణతతి నాశ్రమకోటిని వాఁడు గాదె చే
సె నిఖిలకర్మయోగసవిశేషత గల్గుటయుం దదీయక
ల్పనమ తదాజ్ఞకుం దొలఁగఁ బాడియె శోకము గారణంబుగన్. 192

క. రక్షు ప్రజ గోరు నిజయో। గక్షేమార్థముగ జనసుఖస్థితి నడపన్
దక్షుఁ డగురాజు నడప కు। పేక్షించినఁ బాప మొందదే కురుముఖ్యా. 193

క. నరరూపంబునఁ బరఁగెడు। పరదేవత గాక నృపుఁడు బాలుఁ డయిన న
ప్పురుషు నెడ నేమి పా మ్మని। తిరిగినధుర్మతులఁ బొందదే కీ డధిపా. 194

క. దండార్హు లైనవారల। దండింపక యున్నఁ జూవ్వె ధాత్రీవిభు నా
ఖండలసన్నిభు నైనఁ బ్రి। చండపుగిల్బిషము వొందు జగతీనాథా. 195

క. పేదలకును సాధులకును। వేదములకుఁ దాపసులకు వేయేల సమ
స్తాదిత్యులకును దండము। కాదె బ్రదుకుఁ జేయు రాజు గావింపంగన్. 196

ఆ. ఉచితదండవృత్తి నుర్వీపప్రజాభిర। క్షణము నోపి చేత గాక రాజ
వంశజునకు ధర్మ్మవా భూసురాగ్ర్యంబు। లైనశమదమాదు లాత్మ నిడుట. 197

తే. కామభోగముల్ మే లనగాదు వాని। విడిచి చూడుము పొందెదు విపులసుఖము
కాయ లాకులు నీళ్ళును గాలి యనుభ। వించియున్న మునీందుప్రిలు వెఱ్ఱివారె. 198

క. దుర్మతు లామిషగత మగు। కర్మము వాటించి బంధ కలితు లగుదు ర
య్యార్మి గడచి నువిచారులు। నిర్మమతను ముక్తి నడయ నేర్తురు వత్సా. 199

ఉ. ఆదటఁ బూర్వశాస్త్రములయర్థము లారఁగఁ గోరి తత్త్వసం
వేదనుధారసంబునఁ జవిం జిరసౌఖ్యముఁ బొంద నేర కి
మ్మేదిని నెందునుం దిరిగి మే లని కర్మమ యూఁది చెప్పచుం
గా దని శాంతి యొప్పనిదిగాఁ జెడనాడుదు రల్పబోధనుల్. 200

# గ్రామ్య నిరసనము.

శతావధాని, పిసుపాటి చిదంబరశాస్త్రిగారిచే

[శ్రీవీరేశలింగభాండాగారసంవత్సరోత్సవమున నాశువుగా రచింపఁబడినవి.]

శ్లో॥ బృందారకగణమస్తక । మందారమరందసిక్తపదకమలాం।
వంద్యారుకల్పవల్లీం । వందే వాక్సృష్టయే గిరాం దేవీం॥

గీ. నిలిచి సభలోనఁ బద్యముల్ నే రచింతుఁ
జదువు మన నెన్నిమార్లైనఁ జదువఁ గలను
కాని ప్రాసము యతియు సంకరము జేసి
పడిగఁ బాడుట కే సమర్థుఁడను గాను.

చ. అతులితకీర్తిదాయకములై భువిఁ జెన్నలరారు నాంధ్రసం
స్కృతములఁ గబ్బముల్ రచన సేయఁగఁ జాలక "గ్రామ్య" మంచు సం
తతము లిఖింపఁ బూనుదురు దా రటు జేయుటకన్న నట్టిస
త్కృతులకు నొక్కదండ మిడి యేమియుఁ జేయక యుంట మేలగున్.

శా. కృష్ణాపత్రికలోన వ్రాసితి వయాకీర్ణమ్ము లై శాస్త్రరో
చిష్ణుత్వమ్ము గలట్టి వ్యాస మొకఁ డీక్షింపుఁడు గ్రామ్యమ్ము వ
ర్ధిష్ణుత్వమ్మున నుండఁ బోలునను వాదివ్రాత మద్దాన భ్రా
జిష్ణుత్వమ్ము ద్యజించి మౌనమును సంసేవించెదుర్ సిగ్గుమై.

ఉ. పామరులైనవారల కపారముదం బిడు గ్రామ్యభాష య
ప్పామరు లెల్ల దాన నది పాడుదు రెల్లపు డట్టిదాని కే
సాములో పూజ్యభావము వెసన్ దగిలించెద రంట, శబ్దచిం
తామణి వ్యాఖ్య జూడ విశదంబు లగుం జూఁడి గ్రామ్యవృత్తముల్.

క. నయశబ్దశాసనుఁడు న। న్నయభట్టు వచించె నిట్టు లయ్యా! యది యే
మి యన "ననియమాద్గ్రామ్యం। హీయత్త్వపభ్రంశ" యని గ్రహింపుఁడు దీనిన్.

# గ్రామ్యనిరసనము.

మ. అపశబ్దమ్ములు గావ్యమందునఁ బ్రయోగార్హంబులా; యట్టి య
పశబ్దమ్ములవల్ల లోకమున కావంతేని లాభించునా?
విపరీతం బగుతోఁ జనఁ బోవక కవుల్ విద్వాంసు లెద్దాని ని
ష్కపటత్వమ్మున నిట్టిపోటుఁ బలుకంగా నోఁ బ్రమాణమ్ముగన్.

మ. అపశబ్దమ్ములు గావ్యమందునఁ బ్రయోగార్హమ్ములా కా విసీ
యపశబ్దమ్ములవల్ల లోకమున కావంతేని లాభింప దీ
విపరీతం బగుతోఁ జనఁ బో కిటుల భావింతుర్ మదిం గాన నే
యుపకారమ్మును లేదు గ్రామ్యమున వీ రూహింపుఁడీ పండితుల్.

గీ. అట్టిలాభవిహీనకార్యమ్మునందు
నెట్టి దైనఁ బ్రవర్తించునే ధరిత్రి
నం చయిన నెంచ కుండ గ్రామ్యమ్మునందుఁ
గష్టపడు చుండి రేమొ యిక్కాలమహిమ.

ఉ. ఇంతకుఁ జెప్పుమాట వినుఁడీ! కవు లైతే తనరారువార ల
త్యంతము సంస్కృతాంధ్రముల యం దభిమానపురస్సరంబుగా
నెంతె పరిశ్రమాన రచియింతురొ గ్రంథము లంతకీరితిం
గాంతురు గాని కాంచుదురె కాకితముల్ చెడఁగొట్టినంతనే.

ఉ. నన్నయభట్టముఖ్యకవినాయకు లుండెడికాలమందుఁ బే
ర్గన్నవి సంస్కృతాంధ్రములు గాని మఱొక్కఁడు గాదు గాన వా
రన్న మహానుభావులు మహాకృతికర్త లటంచు వాత్మలో
నున్న యెడం బ్రమాణమతి యొప్పదు గ్రామ్యము వింటిరా జనుల్.

గీ. పద్యములలోన నిమిడినపట్టు సుంత
చెప్పఁ దగినట్టిమాటలఁ జెప్పినాఁడఁ
గాని వావ్యాస మీక్షింపఁగాఁ గడింది
స్పష్టపడు నయ్యా వే, తెల శిష్టులార!

# క వు లు—క వ న ము.

11

తే. గీ. సత్వభావములఁ బ్రబలు సత్కవనము;
సత్వరసముల విలసిల్లు సత్కవనము;
సత్వభావరసములకు సాటి యైన
సత్వశైలిని జెలరేగు సత్కవనము.

తే. గీ. సర్వకలుషములను బాపు సత్కవనము;
సత్వసంపన్నులను జేయు సత్కవనము;
ఆత్మసంపదల నొసంగి యాపదలను
సర్వదా తోడునీ డగు సత్కవనము.

తే. గీ. సత్వగుణ మేమొ యెఱుఁగనిసరసులార!
సత్కథలకును మీకును జాల దవ్వ
సత్వగుణులకుఁ దోఁచెడుసత్కథ లెటు
సత్వగుణవిహీనుల కబ్బు సరసముగను?

తే. గీ. మానవులమనోవ్యాధికి మహిని మందు
కానరా దని ప్రకటించుగణ్యులార!
సత్వరసముల జెన్నొందుసత్కవనము
మనసులోనివ్యాధుల కెల్ల మంచిమందు.

తే. గీ. పచ్చిబూతులను రచించుపరమఖలులు
కలిమహిమచే మహాకావ్యకర్త లైరి;
బూతుల రచింపరా దను భూరిమతులు
కావ్య మన నేమొ యెఱుఁగనిఖరము లైరి.

తే. గీ. చేవ లేనిపద్యములను జేయువాఁడు
శుద్ధనీరసకవి గాని సుకవి గాఁడు;
తనకు లేనిచేవ సొబగు తవిలి యెట్లు
తనకవనమున నిమ్ముగఁ దారసిల్లు?

ఆ. వె. వేనవేలు వెట్టివెట్టిపద్యములను
జేయఁగాను గారు జెట్టికవులు
వేనవేలఁ గూయువెట్టికూఁతల నెట్లు
గండుకోయిల లగుఁ గాకిమూఁక?

ఉ. కోమలకాంతులన్ వెలఁగుకోమలసీమల సంచరించుచున్
గోమలసుందరాంగములఁ గోమలసృష్టులఁ జేయుచున్ మదిన్
గోమలవాంఛలన్ గలిగి కోవెలగుంపులమాడ్కిఁ బాడుచున్
గోమలకావ్యసంపదలఁ గోవిదుఁ డై కవి యొప్పుచుం డిలన్.

చ. గణయతిప్రాస లంగములు కా వవి లోపల నుండుప్రాణముల్
ఝణఝణ మ్రోగుమాటలనుజయ్యనగూర్పఁగ రావుజీవముల్
కణకణ మండుడెందములఁ గ్రొందుగఁ బుట్టు సజీవపద్యముల్
గుణముల నొప్పుసద్గుణులఁ గూడుచు నుండు కవిత్వతేజముల్.

ఉ. చక్కనితేటమాటలను సత్కవి కావ్యముఁ జెప్పఁగా భువిన్
ఎక్కడ లేనియందమును నెల్లరు నిమ్ముగఁ జూతు రన్నిటన్
ఎక్కడ లేనిహర్షమును నెల్లరు పొందుచునుందు రింపుగన్
నిక్కముగాను నెల్లరును నిర్జరులే యని యెంతు రందఱున్.

రాజమండ్రి.
15—5—12.

టంగుటూరి శ్రీరాములు బి. ఏ.
ప్లీడరు, ఎడిటరు, కార్లీలియను.

శ్రీ

# వీరేశలింగపుస్తకభాండాగారము.

## రాజమహేంద్రవరము.

మాపురమునందలి శ్రీ వీరేశలింగపుస్తకభాండాగారముయొక్క పదిరెండవ సంవత్సరచర్య తద్భాండాగారసభ్యులచే విమర్శనార్థమై పంపఁబడి మాకార్యస్థానము నలంకరించినది. ఈభాండాగారకార్యనిర్వాహణమునందు మేము మొదటినుండియు నేఁడ తెగనిసంబంధము గలవార మగుటచే, మా కీభాండారమునుగూర్చి వ్రాయుట యన్న నెంతయు సంతోషకర మని వేఱుగఁ జెప్ప నక్కఱ లేదు. ఈభాండాగారముయొక్క పదిరెండవసంవత్సరోత్సవము ఆగష్టు నెల 11, 12 తేదీలను మాపురమందిరమున జయప్రదముగ జరుపఁబడినది. తత్సభకు గుంటూరుపురవాసు లగు శ్రీయుత కొండా వేంకటప్పయ్య బి. ఏ, బి. ఎల్. గా రగ్రాసనాధిపత్యము వహించి సభాకార్యముల నత్యంత సమర్థతతో నిర్వహించిరి. కార్యక్రమ మంతయు మొదటిదినమున నాంధ్రభాషతోను, రెండవదినమున నాంగ్లేయభాషతోను నెఱవేర్పఁబడినది. మొదటిదినమున కాకినాడ కళాశాలోపాధ్యాయు లగు శ్రీ M. వేంకటరంగయ్య ఎమ్. ఏ, ఎల్. టి. గారు 'ఆంధ్రభాషాభివృద్ధి'ని గూర్చియు, శ్రీమతి చాట్రాతి లక్ష్మీనరసమ్మగారు 'ఐకమత్యము'ను గూర్చియు నుపన్యాసముల నొసంగిరి. మఱియు శ్రీకవిరాజ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు తాము రచించుచున్న యాంధ్రభారతమునుండి కొన్నిపద్యములను, శ్రీశతావధాని పిసుపాటి చిదంబరశాస్త్రిగారు 'గ్రామ్యభాషానిరసనము'ను గూర్చి కొన్ని యాశుపద్యములను, శ్రీ నూరాబత్తుల సూర్యనారాయణగారు కొన్నినీతిపద్యములను జదివిరి. సుమారు 500 మంది పురుషులును, 20 మంది స్త్రీలును నాఁటిసభ నలంకరించిరి.

రెండవదినమున బందరుజాతీయకళాశాలాప్రధానోపాధ్యాయు లగు శ్రీ కోపల్లి హనుమంతరావు ఎమ్. ఏ, బి. ఎల్. గారు "Religion of Patriotism" అను విషయమును గూర్చియు, రాజమహేంద్రవరకళాశాలోపాధ్యాయు లగు శ్రీ M. లక్ష్మీనారాయణ ఎమ్, ఏ. ఎల్. టి., గారు 'Moral struggle & Religions peace' అనువిషయమును గూర్చియు నుపన్యాసముల నొసంగిరి. శ్రీ టంగుటూరి శ్రీరాములు బి. ఏ. గారు ఆంగ్లేయమహాకవిప్రణీతగ్రంథములనుండి పద్యములఁ బఠించిరి. నాఁడు సుమారు 500 మంది పురుషులును, మువ్వురు నారీమణులును సభామందిరము నలంకరించిరి. మఱునాఁడు వీరేశలింగభాండాగారముయొక్క శాఖ యగు శ్రీ హిందూ బాలసమాజముయొక్క ద్వితీయవార్షికోత్సవము బ్రహ్మశ్రీ కవిరాజ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి గారి యాధిపత్యమున జరుపఁబడినది. తత్సమయమున శ్రీసత్తిరాజు లక్ష్మీనారాయణరావు గారు 'విద్యార్థులయావశ్యకకృత్యముల' గూర్చియు నంబూరి గోపాలరావుగారు 'హిందూవివాహధర్మముల' గూర్చియు నుపన్యసించిరి. మఱియు, సామాజికులచేఁ గొన్ని పద్యములు జదువఁబడినవి. తత్సభకు సుమారు 200 మంది సభ్యులు విచ్చేసిరి.

ఆంధ్రదేశమున నిపు డిప్పుడు పుస్తకభాండారములును బఠనమందిరములు ననేకస్థలములయందు నెలకొలుపఁబడుచున్నవి. కాని శ్రీవీరేశలింగభాండారమువలె జనులకంతయుపయోగకరములు భాషాభివృద్ధిదాయకములు నగుకార్యములఁ జేయుచుండు భాండారము లంతగ లేవని చెప్పవచ్చును. శ్రీవీరేశలింగపుస్తకభాండాగార మీపురమున 1900 వ సంవత్సరమున స్థాపింపఁబడి నేటిదనుక దినదినాభివృద్ధిఁ గాంచుచు నిరంతరాయముగ నడుచుచున్నది. ఈభాండార మిప్పుడు పురమందిరమునందలి ప్రార్థనసమాజసౌధమున నలరారుచు, 75 గురు సామాజికులను 128 గురు చందాదారులను గలిగి, 1600 ఆంధ్రగ్రంథములతోను 1500 ఆంగ్లేయగ్రంథములతోను 100 సంస్కృతగ్రంథములతోను నొప్పుచు, 50 ఆంధ్రాంగ్లేయవార్తాపత్రికలతో నలంకరింపఁబడుచు ననుదినము 30 మంది చదువరుల నాకర్షించుచున్నది.

ఈభాండాగారముయొక్క ముఖ్యోద్దేశములు:—(1) ఆంధ్రగీర్వాణభాషలయందు గలగ్రంథముల నన్నిటిని, వలసినంతవఱకు నాంగ్లేయగ్రంథములను, నందు ముఖ్యముగ హిందూదేశసంబంధమైనగ్రంథములను సంపాదించుటయు, (2) ఆంధ్రాంగ్లేయవార్తాపత్రికలను మాసపత్రికలను దెప్పించుటయు, (3) అముద్రితము లగుప్రాచీనాంధ్రమహాకవిప్రణీతగ్రంథముల దొరకినంతవఱకు సేకరించి యందు సుప్రసిద్ధగ్రంథముల నచ్చొత్తించుటయు, (4) ఈగ్రంథములను బత్రికలను బఠనమందిరమునకు వచ్చుచదువరుల కెల్ల నుచితముగఁ జదువుకొననిచ్చుటయు, (5) ఇందలిగ్రంథములఁ జదువుకొనఁ గోరుస్త్రీల కెట్టి చందా నైకొనకయె వలయుపుస్తకములను వారిగృహములకు సేవకునిచేఁ బంపి స్త్రీవిద్యఁ బ్రోత్సాహపఱచుటయు, (6) జ్ఞానదాయకములును దేశాభివృద్ధికరములు నగు నుపన్యాసముల నిప్పించుటయు, పొత్తములను పత్రికలను కరపత్రములను బ్రచురించుటయు, (7) బాలురకు స్త్రీలకు విద్యాభివృద్ధికరము లగుపరీక్షల వత్సరమున కొకసారి గావించుచు నందుఁ గృతార్థులైనవారికి బహుమతుల నొసంగి ప్రోత్సాహపఱచుటయు నై యున్నవి.

పైయుద్దేశములఁ గొనసాగించుట కీభాండాగారసభ్యులు దమశక్తివంచన లేక, పాటుపడుచున్నారు. అందు స్త్రీవిద్యాభివృద్ధికై యీభాండాగారము స్థాపించినది మొదలు నేఁటిదనుక వీరు పూనిననిరుపమానమైనపరిశ్రమ మిగుల సంస్తుతనీయము. ఇందుకొఱకై వీ రొకసేవకుని బ్రత్యేకముగ నియమించి స్త్రీలు కోరినపుస్తకములను వారిగృహముల కుచితముగఁ బంపుచు స్త్రీవిద్యకుఁ దోడ్పడుచున్నారు. ఇట్లీభాండాగారగ్రంథములఁ దమ సదనములకుఁ దెప్పించుకొని చదువుచున్నస్త్రీ లిప్పుడు 135 గురు కలరు. వీరిచే నీవత్సరమునఁ జదువఁబడినగ్రంథములు 2800 వఱకును గల వని తెలుపుటకు మే మెంతయు సంతసించుచున్నారము. మఱియు నీభాండాగారపక్షమున విజ్ఞానవల్లరి యను కరపత్రములు మాసమున కొకసారి వెలువడుచు నీపురవాసులకు నాంధ్రదేశమునందలిభాండాగారములకు స్త్రీసమాజములకు నుచితముగఁ బంపఁబడుచున్నవి. ఈవత్సరమున నీవల్లరి షట్పుష్పములఁ దాల్చినది. మఱియు నీభాండాగారాభివృద్ధికొఱకై యీమాసపత్రిక వెలువడుచున్న దని మాపాఠకులకు వేఱుగ విన్నవింపఁ బని లేదు. మఱియు నీభాండా

శపక్షమున బ్రహ్మజ్ఞానపరీక్ష యను పేర వత్సరమున కొకసారి యున్నతపాఠశాలావిద్యార్థుల కొకపరీక్షయు, కళాశాలావిద్యార్థుల కొకపరీక్షయుఁ గావింపఁబడుచున్నది. ఈపరీక్షలయందుఁ గృతార్థులైన మొదటినలువురువిద్యార్థులకును బహుమానము లొసంగఁబడును. ఈసంవత్సర మీపరీక్షలు అక్టోబరుమాసములో జరుపఁబడును. ఈవత్సరమున నున్నతపాఠశాలావిద్యార్థులకు 'Religion of the Brahma Samaj' అను గ్రంథమును, కళాశాలావిద్యార్థులకు 'Religion of the Brahman' అను గ్రంథమును బఠనీయగ్రంథములుగ నిర్ణయింపఁబడినవి. మఱియు నీభాండారమువారు భాండారముల కముద్రితము లైనప్రాచీనాంధ్రమహాకవికృతగ్రంథము లమూల్యాలంకారము లని యెంచి యీసంవత్సరమునఁ దత్ప్రయత్నమునఁ గడంగి 6 గ్రంథముల సేకరించిరి. ఇందు పోతన కృతమగు 'నారాయణశతకము'ను గొలఁదికాలములోఁ బ్రచురింపఁ దలఁచినారు. మఱియు నీభాండారమువారు ఆర్యాపురమునందలి శ్రీ హిందూబాలసమాజమును దమభాండారమునకు శాఖగఁ గైకొని దానికి సర్వవిధముల బ్రోత్సాహముగలుగఁ జేయుచున్నారు. ఈహిందూబాలసమాజ మిప్పుడు ఆర్యాపురమున శ్రీ గుండవరపు వారిగృహమున నలరారుచు 25 గురు చందాదారులను గలిగి 300 ఆంధ్రగ్రంథములతో 300 ఆంగ్లేయగ్రంథములతో నొప్పుచు, ప్రతిశనియాదివారములయందును తెరువఁబడుచున్నది.

ఈవత్సరమున నీభాండారము చందాలు విరాళములు మున్నగువానిమూలమున రు 1155 ల నార్జించి యున్నది. ఇందు రు 1005 లు పుస్తకములు, కుర్చీసామాను, మున్నగువానికి వ్యయపరుపబడినవి. ఈవత్సరమున నీభాండారము రు 425 ల విలువ గల 'ఆంగ్లేయవిశ్వవిద్యానిఘంటువు' (Encyclopaedia) అను 28 సంపుటములఁ దెప్పించి యున్నది. మఱియు నీభాండాగార మీవత్సరమున స్త్రీలకుఁ గూడ నుపయోగకము లగుపరీక్షలఁ గావించి వారికి బహుమతుల నొసంగి ప్రోత్సాహపఱుప నున్న దని వినుటకు మే మెంతయు సంతసించుచున్నారము.

ఈభాండారము జనోపకారము లగునిట్టిసత్కార్యములఁ గావించుచు నాంధ్రమండలి కెల్ల దిలకాయమానముగ విలసిల్లుచుఁ జిరకాలము ప్రవర్ధిల్లును గాక! ప్రతిపట్టణమునఁ బ్రతిగ్రామమున నిట్టిసదుద్దేశములతో భాండారములు నెలకొల్పఁబడి యాంధ్రా నగమును వెలయింపఁ జేయుఁ గాక!

కీ॥ శే॥ లైన శ్రీ కంగుల శ్రీనివాసరాయణ గారి జ్ఞాపకార్థమై పరిచరింపబడును.

సంపుటము. II || మే. 1912 || సంచిక. 1.

# మానవసేవ.

మత సంఘ పరిశ్రమ భాషావిషయములఁ జర్చించు

## సచిత్రమాసపత్రిక

రాజమహేంద్రవరము

పత్రికాసంపాదకులు

నాళము కృష్ణారావు

సత్యవోలు అప్పారావు.

సత్యవోలు అప్పారావుచే

శ్రీవిద్యానిలయ ముద్రాశాలయందు

ముద్రింపించి ప్రకటింపబడియె.

రాజమహేంద్రవరము.

1912.

# విషయములు

## I. పద్యములు.


1 ఆనందశతకము — మూరాబత్తుల సూర్యనారాయణగారు.

2 ఆర్యసూక్తిముక్తావళి

3 తేనెటీగ — ఉమేరి ఆలీషాగారు.


## II. సారస్వతము.


4 అనాథాభ్యుదయము (భాణము.) — కవుకొండల వేంకటరావుగారు.

5 ప్రేమసాగరము — నాళము కృష్ణారావుగారు.

6 పున్నాబాయి — సత్యవోలు అప్పారావుగారు.

7 వెన్నెలలోని ముచ్చటలు

8 ప్రభావతి — మూరాబత్తుల సూర్యనారాయణగారు.


## III. కృషిపరిశ్రమాదిశిల్పవిద్యలు.


9 పరిశ్రమపారిజాతము—క్రొవ్వొత్తులు. — కందుల శ్రీమన్నారాయణగారు.


## IV. మతము—సంఘము.


10 బ్రహ్మసమాజచారిత్రము — పులవర్తి సుబ్బారావుగారు.

# నయనోల్లాసకృతివిమర్శనము.

చ. పరివిమలకావ్యముల్ సలిపి పండితుఁ డై యశ మంది పొల్చుస
త్కవి ఋషి గాని లాతి యనఁ గాఁ దగ డాతఁడు మంత్రదృష్టిలోఁ
దవిలె ననన్ వినిశ్చలుఁ డుదారుఁడు నై పరశాస్త్రదృష్టిమై
భువనము లెల్లఁ జూచి తెలుపున్ విశదంబుగఁ దద్విశేషముల్.

అట్టిసుకవులం గూర్చియు, వారికిఁ బ్రధానము లైనలక్షణములం గూర్చియుఁ గవిత్వమునలవి ప్రయోజనములం గూర్చియు, విషయ మెట్టిదిగా నుండవలయు ననుసంగతులం గూర్చియు విపులముగా నయనోల్లాసము మొదట 'ప్రబంధపరిశీలన' మను శీర్షికక్రింద భాషాభిమాని యని పేర్కొనఁ బడినసువిమర్శకుఁడు నాతికఠినమృదుమధుర శైలిన్ యుక్తియుక్తముగా వ్రాసి గ్రంథవిమర్శనముఁ జేసి యున్నాఁడు. అది చమత్కారం జదువ నామనం బానందరసార్ణవంబున నోలలాడె ననుట స్వభావోక్తి యని విన్నవించుచు నట్టికవికవిత్వాదులం గూర్చి వ్రాయ నెంచి భాషాభిమానికన్న మిన్నగా వ్రాయుదు మని తొడంగిన మముఁబోంట్లు పరిహాసపాత్రు లగుదురో యని నే నావిషయమునందు వైముఖ్యముం బొంది యుండవలసినవాఁడ నే కాని మానవసేవా పత్రికాధిపతులు విమర్శనార్థము తమకు వచ్చిన నయనోల్లాసమును విమర్శించి తమపత్రిక కలంకారముఁ గావింపుఁ డని నన్నుం గోరుటం జేసి యి ట్లుద్యమించితిని. భాషాభిమానులు నన్ను మన్నింతురు గాక.

పీఠికాపురసంస్థానాస్థానకవులలో నగ్రగణ్యు లై కీర్తిశేషు లైనయేతద్గ్రంథ కర్తలు బ్రహ్మశ్రీ దేవులపల్లి తమ్మన్నశాస్త్రిగా రను వేంకటకృష్ణశాస్త్రిగారును వారి యగ్రజులు సుబ్బరాయశాస్త్రిగారును జగత్ప్రసిద్ధి నొందినవిద్వత్కవివరేణ్యులు. నిర్దుష్ట మై నాతికఠినమృదుమధురశైలిం దగిలి యుండువారికవిత్వముం గూర్చి మఱియొకవిధముగా వ్రాయ సాహసించువా రుండ రని నాయభిప్రాయము. కీర్తిశేషు లగు సుబ్బరాయశాస్త్రిగా రొకకాలమునఁ దాము రచించినకొన్నిపద్యములు చదువు చుండ నేను విని యుంటి. వానిస్వారస్య మిప్పటికి నాశ్రుతులకుఁ గట్టినట్లే యున్నది. "కవిజనసహకారావళీవసంతోత్సవసూక్తినిధి" యని ప్రసిద్ధి నొందినరామకృష్ణునిం బోలి విద్వత్కవివరేణ్యు లగు వేంకటకృష్ణశాస్త్రిగారీగ్రంథమునందుఁ బ్రథమాశ్వాసములో—

"తెలుఁగుంబలుకులఁ దేనెలు చిలుకం బలుకం దొడంగెఁ జెవులు దనియంగన్"

అని వ్రాసినట్లు నంది తిమ్మనప్రముఖులకుం దీసిపోక ధారాళమైన మృదుమధుర కవిత్వమును జెప్ప సమర్థులని వారిగ్రంథములే ఘంటాపథంబుగం జాటుచుండ నే నిది వ్రాయుట చర్వితచర్వణము గదా. వీరిం గూర్చి తద్గ్రంథాదియందు వ్రాయఁబడి యున్న కవిజీవితము, ప్రబంధపరిశీలనము ననువ్యాసములవలన స్పష్టపడుచునె యున్నది. భాషాభిమానికన్న తమ్మనశాస్త్రి గారికవిత్వముం గురించి నే నధికముగఁ జెప్పఁ జాలను. "కవులు స్వాతంత్ర్యజీవనమువలనఁ గాని రాజపోషణముచేఁ గాని పరితోషితాంతరంగు లైనను గావలెను..., మలమల మాడుచుఁ బొట్టకూటికై కావ్యరచన చేయవలసివచ్చినచో నది సర్వసాధారణముగ హృదయంగమంబుగ నుండ నోపదు" అని భాషాభిమాని వ్రాసినట్లు గాక దేవులపల్లివారు రాజసన్మానము గలిగి యున్నవారు గావున సర్వజనహృదయంగమంబులుగాఁ గావ్యములు రచియింపఁ గలవారనుట కీసన్మాత్రము సందేహము లేదు.

మన భాషాభిమాని తమ్మనశాస్త్రిగారికవిత్వ మనర్గళప్రవాహమువంటి దనియు "నాధునికులలో వీరికంటె నెక్కువధారాళముగను సర్వజనహృదయరంజకముగను వ్రాయఁ గలవారు పెక్కండ్రు లేరని నొక్కి చెప్పఁ గలను" అని యదార్థమును వ్రాసి ప్రమాణము లెన్నియో నగపఱచియు "వీరికవిత్వమునం దతిమాత్రముగ లేకున్నను వ్యర్థపదములు కలవు. వాక్యవిరచన గూడ విరళముగానే యుండును. ప్రాసానుప్రాసములకొఱకును బాదపూరణార్థమును నిరర్థకవిశేషణములు వీరు దఱుచు ప్రయోగించుట కలదు. చూడుడు" అని కొన్నిప్రయోగములు చూపెను. అట్లు లోకానోకచోఁ గానుపించినను అవి దోషములుగాఁ బరిగణించుట న్యాయము కాదు. నిజముగా నీష ద్దోషములే యయినను మహాగుణసముద్రమున నవి మునిఁగిపోవును గాని తల యెత్తఁ జాల వనియు భాషాభిమాని యుత్తమములుగాఁ బేర్కొనిన ప్రభావతీప్రద్యుమ్నోత్తర హరివంశగ్రంథములయందును నిట్టిస్వల్పములు గానవచ్చు ననియు విన్నవించుకొను చున్నాఁడను. అట్టివి మహాదోషములు గాఁబడ వని నాయభిప్రాయము. నిరర్థకపదములు లేకుండ గ్రంథములు వ్రాయుదు ననిన తెనాలి రామకృష్ణునికవిత్వమందును గొన్ని పడికట్టు ఱాలు పడియున్నవి గాని లేక పోలేదు. వీనివలన నేదే నొకయపార్థము గలిగినప్పుడు వీనికి నిరర్థకాదినామములు పెట్టవచ్చును. కాని యిట్టిచోఁ దగదు. "ముప్పిరి గొను మోద మెదను బొదలఁగఁ బలికెన్" ఇందు ముప్పిరి, పొదలఁగ నను నవియును దక్కినవియు నట్టి దోషయుక్తములు వ్యర్థములుఁ గావని నాతలంపు.

నయనోల్లాసము 400 గద్యపద్యములు గలమూఁడాశ్వాసములప్రబంధము. అందు మహాభారతమున నున్నసుకన్యాచ్యవనులకథ సందర్భోచితముగా వర్ణింపఁబడి యున్నది. కవిత్వము సాతిశతినమృదుమధురశైలిం దగిలి యున్నది. శర్యాతి యనురాజు వేటకుఁ బోయి యటకుఁ దనకుటుంబమును బిలిపించుకొని విహరించుచున్నపుడు రాజపుత్రిక యగుసుకన్య యొకపుట్టలోఁ దపించుచున్నచ్యవనునిచూడ్కులు బిలమునన్ మెఱయ నవి యేమిరో యని యొకముంటం బొడిచె. దానంజేసి చ్యవనుఁ డంధుఁడై కోపించి రాజునకును బరివారమునకు విణ్మూత్రనిరోధము గా శపించె. రాజు ప్రార్థించుటం జేసి యతఁడు సుకన్యను వంచింప నెంచి పెండ్లి యాడఁ గోరిన రాజట్లు చేసి శాపంబు బాపుకొని గృహం బరిగెను. సుకన్యయుఁ బతిభక్తిపరాయణ యై యుండె నపుడు దేవ వైద్యులు భూలోకమునకు వచ్చి సుకన్యం గని తద్వృత్తాంత మంతయు నెఱింగి చ్యవనుని కన్నులు చక్కఁ జేసి ముదిమిం బోఁగొట్టిరి. అది విని శర్యాతి వచ్చి తనరాజధానికిఁ గూఁతు నల్లుం దోడ్కొని పోయె. అచట చ్యవనుం డొక్కయజ్ఞంబు చేసి దేవవైద్యులకు హవిర్భాగంబు లొసంగె. ఇదియె యిందలికథాసంగ్రహము. ఈకథనే శాస్త్రులవారుచితముగం బెంచి వర్ణించినారు. సర్వజనులకును బుద్ధి యనునది యొక్కటియే గావున నీగ్రంథమందు నితరగ్రంథములలోనిపద్యములం బోలినపద్యములు కొన్ని కానుపించెడిని. 'తెల్పి' మొదలగుసంశయపదములు తక్క గ్రంథ మంతయు నవ్యాశప్రవాహమువలె మున్న దను టతిశయోక్తి కా దని విన్నవించుచు శైలిం దెలుపుటకు రెండుపద్యములీక్రింద నుదాహరించుచున్నాఁడను.

చ. చకితమృగాక్షి! చూచితె! రసాలమహీజముపై విహంగమ
ప్రకరము లెన్ని యున్న మధురం బగునుస్వరలీల దానికిం
బిక మిదె యొక్కటే మిగుల విశ్రుతిఁ గాంచుచు; నెంద ఱుండినన్
సుకవివరుం డొకండె కద సుస్థిరకీర్తి నొసంగు దేసికిన్.

మ. కృతికర్తల్ గ్రుతిభర్త లవ్వరవిధానైకాదరు లున్నృత
వ్రతదీక్షాపరతంత్రు లాశ్రితజనత్రాణప్రవీణు ల్దయా
న్వితచేతస్కు లధీశకార్యనిరతు ల్మైత్ర్యాన్నదు ల్గాకుదు
ర్మ్రతి నెల్లప్పుడు నుండుమస్క యగుఁ గాదే వేల్పువీ డెన్నఁగన్.

# విజ్ఞప్తి

పత్రికాపాఠకులారా!

మ. రా. రా శ్రీ వద్దాది సుబ్బారాయఁడుగారు తెలిగించినశాకుంతలనాటక మెట్టిపాకంబునం బడినదో కాళిదాసగ్రంథభావవివరణాదు లెట్లు చేయఁబడినవో చూతమని మిత్రులప్రోత్సాహంబున దాని విమర్శించుటకు మొదలుపెట్టి కొంచెము మాత్రమే మానవసేవలోఁ బ్రకటించితిని. ఇంతలో సుబ్బారాయఁడుగారు మాఱుపేరు పెట్టుకొని నన్ను దూషించుటయే ప్రధానముగాఁ గొని విమర్శననిరసన మని చెప్పి తమగొప్పం బ్రకటించుకొనుచుఁ బెద్దవ్రాఁత వ్రాసినారు. దానికి మానవసేవయే చోటిచ్చినది. అన్యోన్యవిరుద్ధము లగు రెండువ్యాసము లొకపత్రికలోఁ బ్రచురింపఁబడుచుండుట కొన్నికొన్ని విషయంబులఁ బత్రికాధిపతులకును మముబోంట్లకునుం దక్కినవారికిని మిక్కిలి చిక్కులకుఁ గారణ మగునంతేవఱకును వచ్చు నని నిశ్చయించుకొని యవసరముం బట్టి మఱియొకచో నావిమర్శనగ్రంథముం బ్రకటించువాఁడనై ప్రస్తుతము నింతతో నిలిపివేసితిని. దీనింగూర్చి పలువురు పలువిధంబుల నభిప్రాయము పడి పలుకఁ గలవారు కావచ్చును గాని యిందలిసత్యమునకు దైవమే ప్రమాణము. అని విన్నవించువిధేయుఁడు,

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి.

విమర్శనగ్రంథము లుచితరీతిని బ్రకటింపఁబడినచో భాషకుఁ దోడుపడు ననియుఁ బాఠకులకు జ్ఞానదాయకములై యుండు ననియు నెంచి, బ్రహ్మశ్రీ కవిరాజు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రులవారు బ్రహ్మశ్రీ వద్దాది సుబ్బారాయఁడుగారు వ్రాసినశాకుంతల నాటకమును విమర్శింప, వద్దానిని మాపత్రికయందుఁ బ్రకటించుటకు దొరకొంటిమి. అట్లు శాస్త్రులువారు వ్రాసినవిమర్శనమును బ్రకటించుచుండ, శ్రీతోలేటి సుబ్బారావుగారు విమర్శనానిరసనమును వ్రాయ, నదియు నిందుఁ బ్రకటించితిమి. కాని వీని వలన నేమియుఁ బ్రయోజనము లేదని మామిత్రు లనేకులును చందాదారులలోఁ గొందఱును మాకుఁ దెలిపియు నుత్తరముల వ్రాసియు నుండుటచే, మేము వారిరువురను బ్రార్థించి రెండుగ్రంథములను మాపత్రికయందుఁ బ్రకటించుట నిలిపివేయవలయు నని యోచించుచుండ, నింతలో శ్రీకృష్ణమూర్తిశాస్త్రిగా రిఁకమీఁదటఁ దమ గ్రంథమును మాపత్రికయందుఁ బ్రకటింపఁజాల మని వచించి యుంటచే, నిఁకముం దీరెండుగ్రంథములనుగూడఁ బ్రకటించుట నిలిపివేసితి మని మాపాఠకుల కిందుమూలమున విన్నవించుకొనుచున్నారము.

ఇట్లు పత్రికాసంపాదకులు.

రాజ్యపాలనము:—శంతనుఁడు కాలధర్మము నొందినవెనుకఁ జిత్రాంగద విచిత్ర వీర్యులు బాలు రై యున్నయప్పుడు రాజ్యాధికారము విడుచుకొన్నవాఁ డయినను భీష్ముఁడు సత్యవతీనియోగంబున రాజ్యపాలనము చేసె నని యీక్రిందిభారతశ్లోకములు చెప్పు చున్నవి:—

"శ్లో॥ భీష్మేణ విహితం రాష్ట్రే ధర్మచక్రే మవర్తత
విచిత్రవీర్యం చ తదాబాల మప్రాప్తయౌవనం
కురురాజ్యే మహాబాహు రభిషించ దనంతరం
హతే చిత్రాంగదే భీష్మో బాలే భ్రాతరి కౌరవ
పాలయామాస తద్రాజ్యం సత్యవత్యా మతేస్థితః
విచిత్రవీర్య స్తరుణో యక్ష్మణా సమగృహ్యత
జగామాస్త మివాదిత్యః కౌరవ్యో యమసాదనం॥"

చిత్రాంగదవిచిత్రవీర్యులు పోయి శంతనుసంతానవిచ్ఛిత్తి యై రాజ్య మరాజక మై యున్నకాలము మొదలుకొని పాండురాజు పుట్టి పెఱిగి పెద్దవాఁ డగువఱకు భీష్ముఁడే కురురాజ్య మేలెను. అట్లై పాండురాజు పరివ్రాజకుఁ డయినప్పుడు ధృత రాష్ట్రుఁడును రాజ్య మేలెను. మఱి యట్లు పుట్టినధృతరాష్ట్రపాండురాజవిదురులు:—

"శ్లో॥ జన్మప్రభృతి భీష్మేణ పుత్రవత్పరిపాలితాః
సంస్కారై స్సంస్కృతా స్తేతు తతో ధ్యయనసంయుతాః
పాండుర్ధనుషి విక్రాంతో సర్వేష్వభ్యధికో భవత్
అన్యేభ్యో బలవానాసీత్ ధృతరాష్ట్రో మహామతిః
ప్రణష్టం శంతనోర్వంశం సమీక్ష్య పునరుద్ధృతం
తతో నిర్వచనం లోకే సర్వరాష్ట్రే ష్వవర్తత॥
ధృతరాష్ట్రస్త్వచక్షుష్ట్వా ద్రాజ్యం నప్రతిపద్యత
పారశవత్వాద్విదురో రాజా పాండుర్బభూవహ॥"

(ఇత్యాదిపర్వాంతర్గతసంభవపర్వణి పాండురాజ్యపట్టాభిషేకే నవాధికశతతమోధ్యాయః)

అని శ్రీమహాభారతమందుఁ బుట్టంధుఁ డగుటచే ధృతరాష్ట్రుఁడును, శూద్రయోనిజుఁ డగుట విదురుఁడును రాజ్యార్హులు కాక పాండుఁడు కురురాజ్యమునకు రాజయ్యె నని స్పష్టతరముగాఁ జెప్పఁబడి యున్నది. ఇది యి ట్లుండఁగా:—

మనవిమర్శకులు "మొదటివాఁడు గ్రుడ్డివాఁ డగుటచేతను, రెండవవాఁడు పాండురోగి యగుటచేతను, మూఁడవవాఁడు పారశవుఁ డగుటచేతను రాజ్యానర్హు లై యై పోయిరి. ఇంక నియోగము పనికి రాదు గనుక రాష్ట్రజనులు "లేనివానికంటె గ్రుడ్డివాఁడు మే" లను సామెతను బట్టి యున్నవారినే రాజులనుగా నేర్పఱచుకొనిరి." అని వ్రాసిరి. ఇం దీచివరవాక్యమున కర్థ మేమో నాకుఁ దెలియదు గాని 'ప్రజలు రాజు నేర్పఱచు కొని, రనుటచే అది ప్రజాస్వామిక మైనరాజ్యమా? అప్పుడు గదా ప్రజలు రాజును (ప్రెసిడెంటును) నిర్ణయించుకొందురు. ఇది యెప్పటికి నట్టిరాజ్యము కాదు. ప్రజలకు రాజనిర్ణయమునకు నేమియు సంబంధము లేదు. అట్టిసంబంధమే యున్నచో శంతను సంతానవిచ్ఛిత్తి యయి పోయినప్పుడు సమర్థుఁ డైనమఱియెవ్వని నైనను రాజుగాఁ జేకొనక విచిత్రవీర్యక్షేత్రములయందు దేవరన్యాయమునఁ బుట్టింపఁబడినవారికై కాచుకొని యుండ నేల? మఱియుఁ "కురువంశము ప్రజానుకూలముగాఁ జాలకాలము చక్కనిపరిపాలనము గావించి ప్రజలమెప్పును బడసి యున్నది. కాన నీవంశ్యులందుఁ బ్రజలకుఁ జాల భక్తివిశ్వాసములు కలవు. అందుమూలముచే నీవంశమునందుఁ బుట్టిన గ్రుడ్డివానినే రాజునుగాఁ దీసికొనిరి" అని వ్రాసిరి. ఈవ్రాతలు నిరాధారములె కాని యిందు "గ్రుడ్డివానినే" యను నేనకారమున కర్థ మేమి? ఇత్యాదు లిట నసందర్భ వాక్యములు పెక్కులు వ్రాయఁబడినవి. అవియన్నియు గ్రంథవిస్తరభీతిచే విడువఁబడినవి.

పాండురాజు పట్టభద్రుఁ డయ్యె నని కదా యిందు మాచదువరు లెఱింగిరి. అట్టి పాండురాజు:—తాను రా జైనను భక్తివిశ్వాసంబులకలిమిం జేసి రాజ్యశాసనాధికార మంతయు నన్న యగుధృతరాష్ట్రునియం దునిచి యతనియొక్కయుఁ బితామహుని యొక్కయు విదురునియొక్కయు ననుమతంబున బ్రహ్మోత్తరంబుగా రాజ్యపాలనము చేయుచు వారి కనురక్తుం డై యుండె. ఇట్లుండ మనవారు కొంద ఱిపుడు ధృతరా ష్ట్రుఁడే రా జనియుఁ బాండుఁడు సేనాని కాని రాజు కా డనియు, ధృతరాష్ట్రుని మహీపతి యని రాజ యని నరపతి యనియు భారతమున వ్రాయుటం బట్టియుఁ బెద్ద వాఁ డగుటం బట్టియు నని యనేకయుక్తిప్రయుక్తులు పన్ని వ్రాయుచు, మఱియుం బెక్కుతావుల ధృతరాష్ట్రుఁడు రాజును, బాండురా జాతనిపక్షమునఁ బని చేయుప్రతిని ధియును గావుననే పాండురాజు దిగ్విజయము చేసి తెచ్చినద్రవ్యము ధృతరాష్ట్రునిష్టా నుసారముగాఁ జేసికొన నిచ్చె ననియు, రాజు గాన ధృతరాష్ట్రునెడ నడఁకువ గలిగి యుండు ననియు నతనికి నమస్కరించు ననియు మొదలయినవిషయములను గల్పించి చెప్పు చున్నారు. ఇవి యన్నియు ధృతరాష్ట్రరాజ్యాధికారస్థిరీకరణమునకుఁ జాలి యుండునా?

రాజ్యాధికారము లేకపోయిన గ్రుడ్డివాఁడు గనుకను, అన్నగారు గనుకను ధృతరాష్ట్రుని యందుఁ బాండురాజు గౌరవం జూపుచుండె ననియు దిగ్విజయము చేసి తెచ్చినధన మతనికిం దక్కినభీష్మవిదురాదులకును సత్యవత్యాదులకు నిచ్చుచుండు ననినఁ బాండురాజు రాజ్యాధికారము లేనివాఁడని స్థిరపడునా? పాండురాజు ధృతరాష్ట్రునభ్యనుజ్ఞకు లోఁబడి యుండె ననుటం జేసి ధృతరాష్ట్రుఁడు రాజు, పాండుఁడు భృత్యుఁడు నటఁ హాహా! ఇది యుక్తియా? సర్వసమర్థుఁడైన నొకానొకగృహస్థుఁడు తనయింటిలోఁ గ్రుడ్డివాఁడై యొకమూలఁ గూలఁబడి యుండు తాతమ్మతో నాలోచించి దానియాజ్ఞఁ గొనియే ప్రవర్తించుచుండు నాచారము మనదేశమం దిప్పటికి నుండుట కనుకలి వినుకలిం బట్టి యెఱుంగుదుము కదా. ఇట్టిచోఁ బాండురాజు అతనిం గాదని రాజై యున్న వాఁడు గావున గ్రుడ్డివాఁడైనయన్నయనుమతిం బ్రవర్తించె ననుట వానియుత్తమ గుణమును బ్రకటించుచున్నది గాని మనవారు చెప్పినట్లు భృత్యత్వమును బ్రకటించుచుండుట లేదు. లేదు.

"శ్లో॥ తస్య వీరస్య విక్రాంతైః సహస్రశతదక్షిణైః
అశ్వమేధశతైరీజే ధృతరాష్ట్రో మహామఖైః"

"అశ్వమేధము చేయువాఁడు రాజు గావలెను గదా. కావున నిచట ధృతరాష్ట్రుఁ డశ్వమేధముల నొనర్చినట్లు చెప్పుటచేత నాతఁడే రాజైనట్లు స్పష్టమగుచున్నది." అని వ్రాయుదిరి. ఇంతమాత్రముననే స్పష్టము చేసికొనుట యనుచితము. "అశ్వమేధశతైః" అని చెప్పుటచేత నివి నిజముగా నశ్వమేధములా? తత్స్థానమునం జెప్పఁబడినయజ్ఞములా యని సందేహింపనై యున్నది. (అశ్వమేధనరమేధరాజసూయాదిక్రతువులు బ్రాహ్మణులు చేయఁగూడదు గావున శతక్రతుసంపూర్తికిఁ దత్స్థానమున మహాపవిత్రయుష్మానాద్యస్తమేష్టులు పుట్టి చేయఁబడుచున్న వని కేశవీయచాంద్రపాణీయాది శ్రౌతవ్యాఖ్యానమహాగ్రంథములయందు విస్పష్టముగా వ్రాయఁబడి యున్నది. నేను శ్రౌతవిద్యాభ్యాసము చేయునప్పు డిత్యాదివిషయములాయాగ్రంథములం జూచుటయే గాక యాచరణమునం దుండుటయు నెఱుంగుదును) ఇది గాక యీవిషయమున నీలకంఠీయవ్యాఖ్యానములో 'అశ్వమేధశతైః = తత్తుల్యైర్మహామఖైః పంచమహాయజ్ఞైః గర్భాంధస్య శ్రౌతయజ్ఞేష్వనధికారాత్,, అని వ్రాయఁబడి యున్నది. ధర్మశాస్త్రప్రకారము జాత్యంధుఁడు శ్రౌతయజ్ఞానర్హుఁడు గావున నీయశ్వమేధములు నేఁ జెప్పినస్థానీయాశ్వమేధములే యనుట

రాజాదిశబ్దములకు:—

మహీపతి, నరపతి యిత్యాదిప్రభుశబ్దములు ధృతరాష్ట్రునకు వ్యాసులు ప్రయోగించుటచేతను నతనిరాజ్యాధికారత్వము తేటతెల్ల మగుచున్నది యని మొదలైనసంగతులు విమర్శకులు పలుకుచున్నారు. ఇంతమాత్రముననే కురుదేశపట్టభద్రుఁ డనుట తగదు. ఇట్టిపేరులు పాండురాజునకును బెక్కులు గలవు. చూడుఁడు:—

1 రాజ్ఞః పాండోర్యశస్వినః॥

2 జగామవిధివత్పాణిం మాద్ర్యాః పాండు ర్నరాధిపః॥

3 తతోవివాహే నిర్వృత్తే స రాజా కురునందనః

4 సతాభ్యాంవ్యచరత్సార్థం భార్యాభ్యాం రాజసత్తమః

5 తతస్సకౌరవో రాజా

6 ఆమంత్ర్యప్రియయా రాజా

7 స రాజా దేవగర్భాభో విజిగీషు ర్వసుంధరాం

8 గోరత్నాన్యశ్వరత్నాని....తత్సర్వం ప్రతిజగ్రాహ రాజా నాగపురాధిపః
తదాదాయయయౌ పాండుః పునర్ముదితవాహనః॥ హర్షయిష్యన్స్వరాష్ట్రాణి
పురంచ గజసాహ్వయం

9 రాజాపాండు ర్మహారణ్యే-

10 పౌరవాణాం మహారాజ! తేషామక్లిష్టకర్మణాం...నిగ్రాహ్యపార్థివశ్రేష్ఠ...
మునిమూలఫలాహారం మృగరూపధరం నృప

11 తం విహాయ మహీపతిం

12 అద్యపాండు ర్మహారాజో వనాదివ జనప్రియః

ఇత్యాదులు భారతములో వేనవేలు కలవు. ఇందు ముఖ్యముగా నరాధిపః, నాగపురాధిపః, పార్థివశ్రేష్ఠః, నృపః, ఇత్యాదులు గమనింపఁ దగు. ఇట్టిబిరుదములు ధృతరాష్ట్రపాండురాజులకే గాక "భీష్మశ్శాంతనవో రాజా, రాజాదుశ్శాసనస్తథా," అని భీష్మదుశ్శాసనప్రభృతులకుం గూడఁ జూపఁబడెడిని. దీనిం బట్టి విచారింపఁగా రాజవంశములోఁ బుట్టినయందఱకు నిట్టిపేర్లు వ్యాసాదులు వ్యవహరింపఁ జేసి రనియు వీనింబట్టి ప్రభుత్వాప్రభుత్వములు నిర్ణయింప వలను పడ దనియుం దెలిసికొందురు

ఇంక నామమునవలన:—

"ధరింపఁబడినరాష్ట్రము గలవాఁడు గావున ధృతరాష్ట్రుఁ డని పేరు వచ్చినది. దీనిబట్టియు నాంబికేయుఁడు రా జని తేలుచున్నది" అనిరి. భారతములో నిది యిట్టి వ్యుత్పత్తి గలపే రని చెప్పఁబడి యుండ లేదు. దీనిచే రాష్ట్రము ధరించె నని సిద్ధాంతీకరింప వలనుపడదు. ఇది నేతిబీరకాయపే రైనం గావచ్చును. ధృతరాష్ట్రుఁడు— ఈపేర నొక్కసర్పముం బిలువంబడుచుండు. రాష్ట్రశబ్దమునకు నుపద్రవ మర్థ మున్నది. ధరింపఁబడినయుపద్రవము గలవాఁడు గావున ధృతరాష్ట్రుఁ డయ్యె నని సమర్థించిన సమంజము కాని యిట్లు సమర్థించుట సమంజసము కాదు. మఱియుఁ బాండురాజరణ్యమునకుం బోయినప్పుడు దృఢగాత్రులు భీష్మ లుండఁగా ధృతరాష్ట్రుఁ డాతని క్షేమ మారసెను గావున ధృతరాష్ట్రుఁడు రాజు అని మఱియొకయుక్తిం జూపిరి. దీనిం గూర్చి విచారింతము. అడవికిఁ బోయినపాండురాజు భీష్మాదులకు సన్నిహితుఁడా ధృతరాష్ట్రునకు సన్నిహితుఁడా? తమ్ముఁడు గావున ధృతరాష్ట్రునకే సన్నిహితుఁడు. అట్టితమ్మున కడవిలో నేమికొదువ పడునో యని భృత్యముఖమున క్షేమ మారయుచుండఁ దగదా? ఇందు ధృతరాష్ట్రునకు దృఢగాత్ర ముండి తీరవలయునా? గ్రుడ్డివాఁడు ధనవంతుఁ డయినచో నిత్యాదికార్యములు చేయించుకొన లేడా? ఇత్యాదులు హేతుభూతములా? కాని, నా కీసందర్భమున ధృతరాష్ట్రప్రభుత్వము స్ఫురించుట లేదు. కాని మఱియొకటి స్ఫురించుచున్నది. ఏమి యన:—ధృతరాష్ట్రుఁడు తాను ప్రభు వౌటచే నిట్లు విధి యని కాని తమ్ముఁ డని ప్రేమచేత నని కాని పాండురాజు క్షేమ మరయుచుండినవాఁడు కాడు. గ్రుడ్డివాఁడై రాజ్యానర్హుఁడై యొకమూల కూరుచుండఁ దగిన తన్ను గౌరవించి పాండుఁడు తనరాజ్యభార మంతయు నివేదించి యతనియిష్టము ననుసరించి యున్నవాఁడు. అట్టిపాండునిపైఁ దన కిష్టము లే కున్నను పై కతనియందు మైత్రిం జూపుచు నిట్టిసమయముల క్షేమ మారయు చుండును. అట్లుండనిచో దమ్మునకు పార పుట్టి యెపుడు తన్ను నిరాకరించి త్రోసి రా జనునో యని భయ మతని చిత్తంబున హత్తుకొని యుండె నని మున్మాటికిం జెప్పి యొప్పించుట సులభసాధ్యము.

౬ ఛ ! ఇది యిట్లుండ నిండు.

# కురుపాండవదాయభాగవిమర్శనము.

పాండురాజు తనరాజ్యపాలనాధికారము గౌరవంబునం జేసి ధృతరాష్ట్రునకు నివేదించుచు వచ్చినను రాజ్యమునకు రాజతఁడే. సర్వము నతనిదే గదా. అట్టిచో ధృతరాష్ట్రదుర్యోధనాదులును గొంతకాలము రాజాధిరాజు లైనట్లు కనుపట్టు చున్నది. దీని కేమికారణము? పాండురాజ్యవైభవము వీరి కెట్లు లభ్య మైనది? దీనిగురించి చర్చించుకొందము.

పాండురా జడవిలో భార్యలతో విహరించుచు నొక్కనాఁడు మృగమిథునము నేయ నందు మృగరూపధరుం డగు కిందముఁడు మృతిఁ జెందుచు నతని శపింప విరక్తుండై పరివ్రాజితుండు గా నెంచి:—

"శ్లో॥ తతశ్చూడామణిం నిష్కమంగదే కుండలానిచ వాసాంసిచమహార్హాణి..."

రాజలక్షణ లక్షితము లగు నిత్యాను లాభరణములు తీసి యట నున్న బ్రాహ్మణులచేతి కిచ్చి తనవృత్తాంతము చెప్పి యన్న కిమ్మని యంపి పుచ్చె. వారు నవి తెచ్చి ధృతరాష్ట్రుని కిచ్చిరి. అప్పుడు ధృతరాష్ట్రుఁ డాయాభూషణంబులం గొని పాండురాజపరివాసమునకు వగచిన ట్లభినయించి యతనిరాజ్యవైభవ మంతయు నిరంకుశముగాఁ దాన యనుభవించు చుండె. (పాండురా జున్నప్పటిబెద రప్పుడు లేదు.) ధృతరాష్ట్రుఁడు పట్టాభిషిక్తుఁడు గాకున్నను బట్టభద్రుఁడు లేడు గావున దానె పట్టభద్రుఁడు వలెనై స్వేచ్ఛగాఁ బ్రవర్తించు చుండె. దానికి భీష్మాదులును నేయునది లేక యంగీకరించి యుండిరి. అది మొదలుకొని పాండురాజ్యము ధృతరాష్ట్రుని దుర్యోధనునిం జేరి వారికి స్వత్వ మైన ట్లయినది. దానం జేసియే కదా యట్టిదారుణ యుద్ధము జరిగి పదునెనిమిదియక్షౌహిణులసేన మడియవలసి వచ్చినది!! పాండురాజు పరివ్రాజితుఁడు కాక యున్నపక్షమున నతనిరాజ్య మతనిపుత్రుఁడు ధర్మరాజునకు వచ్చును. ఏచిక్కును దటస్థింపక పోవును. హాహా! లోకములో నొక్కనిసొత్తు మఱియొక్కనిస్వాధీన మై కొంతకాల మరిగినప్పుడు ఆసొత్తు వారిది వలెనై మొదటివానికి మరల దొరకుటయే దుర్లభము. దొరకినను గొండఁ ద్రవ్వి యెలుకఁ బట్టవలసి వచ్చుచున్నది గదా!

మఱియును బాండురాజే రాజని నిర్ణయించుటకు వేనవేలు గలనందు మఱికొన్ని నిదర్శనములు చూపుచున్నాను. చిత్తగింపుఁడు. అట్లు పరివ్రాజితుఁ డైనపాండురాజు భార్యలతో శతశృంగపర్వతముఁ జేరి యట దైవానుగ్రహంబున ధర్మజభీమార్జుననకులసహదేవులం బడసి కాలధర్మము నొంది యున్నప్పు డచటిమునులు గుమిగూడి పాండురాజు నుద్దేశించి:—

"శ్లో॥ హిత్వారాజ్యంచ రాష్ట్రంచ సమహాత్మా మహాయశాః
........................పాండుస్స్వర్గ మితోగతః"

అని చర్చించుకొనిరి. ఇందు "హిత్వారాజ్యంచ రాష్ట్రంచ" (పాండురాజు తన రాజ్యమును రాష్ట్రమును విడిచికొని) అనుటచేతఁ బాండురాజు ప్రభు వగుట సూచింపు చున్నది. తరువాత నామునులు వారిని హస్తిపురికిఁ దీసికొని వచ్చి భీష్మున కప్పగించి నప్పుడు——శ్లో॥ భీష్మే రాజ్యంచ రాష్ట్రంచ మహర్షిభ్యో న్యవేదయత్" (వీరు పాండుపుత్రు లని ఋషులు చెప్పఁగా భీష్ముఁ డుప్పొంగి "యిదిగో వీరిరాజ్యము రాష్ట్రము" అని మునులకు నివేదించెను.) దీనివలనను బాండురాజవిభుత్వము తెల్లమగు చున్నది.

అపుడు పాండురాజదేహమునకు (అస్థికి) సంస్కారములు చేయఁ గొనిపోవు తఱిఁ బ్రజలు:—

"శ్లో॥ రుదంతః శోకసంతప్తా అనుజగ్ము ర్నరాధిపం
అకాండే స్మానపాహాయ దుఃఖే బాధాయశాశ్వతే
కృత్వాచాస్మా ననాథాంశ్చ క్వయాస్యసి నరాధిప॥"

(దుఃఖించుచు నరాధిపుని (తత్కళేబరశల్యమును) అనుసరించి మమ్ము ననాథలను జేసి పోయితివా) అని విలపించిరి. దీనివలనను బాండురాజే రాజని తేలుచున్నది.

పాండుదేహమున కుత్తరక్రియలు చేయుసందర్భమున ధృతరాష్ట్రుఁడు విదురునితో నిట్లు పలికెను:—

శ్లో॥ పాండో ర్విదురసర్వాణి ప్రేతకార్యాణి కారయ
రాజ వద్రాజసింహస్య మాద్ర్యాశ్చైనవిశేషతః
నశోచ్యః పాండు రనఘః ప్రశస్యస్స నరాధిపః॥

ధృతరాష్ట్రుఁడు పాండురాజును "నరాధిపః" అనుటచేతను "రాజవద్రాజసింహస్య" అనుటచేతను నాతనిప్రభుత్వము స్థిరపడుచున్నది. రాజవ త్తనుటచేతఁ "బాండుఁడు రాజసదృశుఁడు గాని రాజు కాఁడని తెలియవచ్చు చున్నది" అని విమర్శకులు వ్రాయించిరి. ఈవత్తునకు వీ రనుకొన్నయర్థము కాదు. అయినను బాండురాజు వానప్రస్థాశ్రమస్వీకారము చేసినాడు గావున నావిధి ననుసరింతురేమో యని రాజునకువలె విశేషించి చేయింపు మనియో నని సమర్థించుకొనవచ్చును.

మఱియు దుర్యోధనుఁడు పుట్టినప్పుడు దుశ్శకునములు కాఁగా జడిసి ధృతరాష్ట్రుఁడు భీష్మవిదురాదులం బిలిచి తనకొడుకు రాజగునా లేదా యని విచారింపనెంచి యట్లడిగిన వారు గర్హింతు రని దానిం గప్పిపుచ్చినట్లు చేయుచు పాండురాజరాజ్య మతనిపుత్రుఁ డగు ధర్మజునిదే యని చెప్పుచుఁ జమత్కారముగా నిట్లు పలికెను.

"శ్లో॥ యుధిష్ఠిరో రాజపుత్రో జ్యేష్ఠో నః కులవర్ధనః
ప్రాప్తః స్వగుణతో రాజ్యం నతస్మిన్ వాచ్య మస్తినః
అయంత్వనంతర స్తస్మా దపిరాజా భవిష్యతి
ఏతద్విబ్రూత మేతథ్యం యదత్ర భవితా ధ్రువం॥"

(రాజపుత్రుఁ డైనయుధిష్ఠిరుఁడు పైతృక మైనరాజ్యమును పొందఁ దగినవాఁడే దాని కొండాడవలసినది లేదు. కాని వానితరువాత నైన నాకొడుకు ప్రభుత్వమును బొందునా) అని యడిగెను. దీనికి మదీయభారతములో:—

చ. అపశకునంబు లయ్యెడి మదాత్మజుపుట్టినవేళ యందుఁ బాం
డవుఁడు యుధిష్ఠిరుండు జననంబున వీనికిఁ బెద్ద గావునన్
ధ్రువముగ రాజ్య మేలుటకుఁ దొగును శంకకుఁ జోటు లే దిటన్
భువిఁ దదనంతరేశ్వరతఁ బొందునొ వీ డని సంశయించెదన్॥

ఇందు యుధిష్ఠిరుఁడు రాజపుత్రుఁ డని చెప్పుటచేతను జ్యేష్ఠుఁడు రాజ్యమును బొంద నర్హుఁ డని చెప్పుటచేతను ధ్రువముగాఁ బాండురాజే రాజని తేలుచున్నది. వానితరువాత నైన అనుటచేతను బాండవులను జంపి కాని వంచించి కాని తనకుంగొడుకులకు రాజ్య ముండునా యని యతనియభిప్రాయ మని యూహింప నై యున్నది. ఇట విమర్శకులు చేసినయర్థము సరి కా దని నిర్ణయింప నగు. మఱియు భీముని జలములలోఁ గట్టి పడ వైచినప్పుడు కుంతి విదురునితో:—"శ్లో॥ క్రూరోసౌ దుర్మతిః క్షుద్రో రాజ్యలుబ్ధో నపత్రపః॥" అని దుర్యోధను నుద్దేశించి "రాజ్యలుబ్ధః" అని పలుకుటచేతను దుర్యోధనుఁడు భీమునిబలము సైపక వానిం గట్టి గంగలోఁ ద్రోసి యనంతరము ధర్మజుని "ప్రసహ్యాబంధనే బధ్వాప్రశాశిష్యే వసుంధరాం" "ప్రశాశిష్యే వసుంధరాం" అని చెప్పుటను పాండురాజప్రభుత్వమే నిక్కముగఁ దేలుచున్నది. పాండుప్రభుత్వము పాండవులకు వచ్చునని భయముచే దుర్యోధనుఁ డట్లొనరుట స్పష్టము.

ఈకాళిదాసశ్లోకమున వ్రాసినకొలఁది భావము లూరుచునే యుండును. కావున గ్రంథవిస్తరభీతి నది యింతటితో నిలిపి, వసురాయఁడుగారి తెలుఁగుశాకుంతలములోని పద్యగద్యములను గుఱించి శాస్త్రిగారు వ్రాసినవిషయము విమర్శించుచున్నాను:

"ఏది విధి యాదిసృష్టి, యవహించు హుతం బేది, యేది హోత్రి, యే
వద నొనరించు రెండు, శ్రుతి కందుగుణంబున విశ్వవ్యాప్త మే,
దె దఖిలభూతపుంబ్రకృతి, యెందునఁ బ్రాణులు ప్రాణవంతముల్,
తదధిగతాష్టదృశ్యతనులం దగునీశుఁడు మిమ్ముఁ బ్రోచుతన్"

ఇది పయినాందీశ్లోకమునకు వసురాయఁడుగారు చేసినతెలుఁగుపద్యము: శ్లోకములోని "అహుః, విధి" యనురెండుశబ్దములయర్థము దప్ప తక్కినసర్వశబ్దముల యర్థము నీతెలుఁగుపద్యమున వచ్చియున్నది. భాషాజ్ఞానము గలవారి కిది సులభముగా నర్థము గాఁ దగినదే కావున, దీనికి శ్లోకమునకు వలెఁ టీక వ్రాయుట యవసర మని తోఁచ లేదు. ఈపద్యమును గూర్చి "ఇది గణబద్ధ మరయు సామాన్యయతిప్రాసలు కలనాలుగుపాదములలో నల్లఁబడినచంపకమాలావృత్త మన వచ్చు" నని శ్రీ॥ కృ॥ శాస్త్రిగారు వ్రాసినారు: సామాన్యయతిప్రాస లంట! ప్రాసశబ్దము తెలుఁగున నెట్లు ప్రయోగింపవలెనో శాస్త్రిగారికి నిప్పటికిని దెలియనే లేదు. ఒకప్పుడు తమవేంకటేశ్వరీయములోని దని శాస్త్రిగారు "నడుమన్ వృత్తము వో.../వడిఁ బ్రాసకుఁ గోశములో వెదకుచున్ వర్లించుచున్ మాటికి" నిత్యాదిపద్య మొకటి యుదాహరించుకోఁగా, దానిలోని "ప్రాసకు, వర్లించు" ననురూపములు తప్పు లని నే నాక్షేపించి యున్నాను: ఈసంగతి యుపోద్ఘాతమునఁ జూచుకొనుఁడు. శాస్త్రిగారు నాహితబోధమును దెలిసికొని తమవేంకటేశ్వరీయములో "వడిఁ బ్రాసంబులఁ గోశముల్ వెదకుచున్ వల్లించుచున్ మాటికి" నని యారెండుమాటలు దిద్దుకొన్నారు గాని, యాదిద్దుపాటున "వడిఁ బ్రాసంబులఁ గోశముల్ వెదకుచు" ననునది యర్థ మేమియు లేక యవ్యక్తభాషణము వలె నున్నది. 'ప్రాసకు' నని మునుపు వ్రాసికొన్నది 'ప్రాసంబుల' నని తరువాత దిద్దుకొనియు మరలఁ బూర్వపుఁదెలివినే పడి యిప్పుడు "సామాన్యయతిప్రాస" లని మువన్నలోపముగాఁ బ్రయోగించుటఁ జూడ వీరికి శబ్దసాధుత్వజ్ఞాన మిప్పటికిని దృఢపడ లే దన్నసంగతి విశద మగుచున్నది. దాని కేమి! ఉపోద్ఘాతములో నేను గనఁబఱిచిన వీరికలభాషిణిలోనిచంపకమాలావృత్తములవలెను, వీరివేణీసంహారమునుండి యిప్పటి

డెత్తి చూపినచంపకమాలావృత్తమువలెను, బ్రిస్తుతచంపకమాలావృత్తము పాదములలో విశేషములు గలది గాఁ దమకుఁ గనఁబడనందునఁ గాఁబోలు దీనివిషయమయి శాస్త్రిగారసంతృప్తిని జూపినారు. పోనిండు. చకారము లేకపోయినను జంపకమాల యని దాని నీయన గ్రహింపఁ గలిగినందులకే మనము సంతోషింతము. పద్యానామము గ్రహించి నారు గాని, మూలశ్లోకమును జంపకమాలావృత్తమున వసురాయఁడుగారేల దెనిఁగించిరో యావిషయము శాస్త్రిగారు గ్రహింపఁ గలిగినారా! అట్టివిషయములను గ్రహించుపాటిశక్తియే యుండిన నిట్టివిమర్శనాభాస మేల వారు వ్రాసి యుందురు? గుణగ్రహణశక్తి శాస్త్రిగారికి సున్న యని యీవఱకే విశదపఱిచి యున్నాను. చూడుఁడు. మూలశ్లోకము స్రగ్ధరావృత్తము. దానితెలుఁగు చంపకమాలావృత్తము. ఈరెండును బాదమున కేడేసిగణములు కలవి. వర్ణసంఖ్య పాదమున కిరువదియొకటి. సమాన వర్ణసంఖ్య గలవృత్తములో మూలార్థము నిముడ్పవలయు ననుతలంపుతో వసురాయఁడు గారు నాందీశ్లోకమును జంపకమాలావృత్తమున నాంధ్రీకరించినట్లు స్ఫురించుచున్నది. ప్రతిపాద్యవిషయ మధికముగా నుండుటచేత, మూలశ్లోకమును గాళిదానువలెనే ఛందో నియమాదుల మీఱకుండ దానిని దెలిఁగించువసురాయఁడుగారును, సాధ్య మయినంతవఱకుఁ జినచిన్నమాట లుపయోగించి యాపద్యమును రచించినారు. "యాసృష్టి స్స్రష్టు రాద్యా" ఇందు నేడక్షరము లున్నవి. "ఎది విధి యాదిసృష్టి" దీన నెనిమిదివర్ణము లున్నవి. 'యా' యనుసంస్కృతసర్వనామార్థ మేకాక్షరముతోఁ దెలుఁగునఁ జెప్ప వలనుపడమియే యీవాక్యమున నొకయక్షర మెక్కుడగుటకుఁ గారణము. ఇట్టే విశేషణము లేడింటిలోని యచ్ఛిద్రరూపము లేడును నెక్కునవర్ణములు గలమాటలతోఁ దెలిఁగింప వలసి వచ్చినను, శ్లోకము నందువలెనే తెలుఁగుపద్యమునందును మొదటిపాదమున వాక్యత్రయము నిమిడ్చి "ఎది విధి యాది, వహియించు హుతం బెది యేది హోత్రి, ప్రాణులు ప్రాణవంతముల్, తదధిగతాష్టదృశ్యతనుల" నునట్లు శబ్దాలంకారము గూడఁ గూర్చుచు, శ్లోకార్థ మెల్ల వచ్చునట్టును, గావ్యార్థసూచన గూడ ఘటిల్లునట్లును, ఇవిఁడికిగాను స్పష్టార్థముగాను బద్యరచన సేయఁ గలిగినవసురాయఁడుగారినేరు పీశాస్త్రిగారికడ—క॥ "చిలుకలకలభాషణములు। కలికితనంబులును, మాటకారితనంబుల్। కులశీలము లిన్నియు ని। ష్ఫలములు తే మార్జాలచక్రవర్తులపాలన్" అనునట్లు లయ్యెను గదా!

తెలుఁగుపద్యమునఁ జదువరులకు సరిగా నిలుపులు దెలుపుటకయి వసురాయఁడుగారు గుఱుతు లుంచి యున్నారు. అవి చూచిన నీశాస్త్రిగారికి భయ మగుచున్న దంట! పద్యములోనిగుఱుతులు చూచి కూడ భయపడునంతటిపందమానిసులు సయిత ముందు రని యిందువలనఁ దెలియవచ్చుచున్నది. ఇది క్రొత్తవిషయమె! వసురాయఁడుగారిపద్యము చదువ నారంభించినప్పుడు శాస్త్రిగారికి నత్తి వచ్చుచున్న దంట! ఇది నిజమే యయినచో నది వారిపురాకృతకర్మమున నే గాని పద్యదోషమున నయి యుండదు. ఇది గోష్ఠములోనగుచోటఁ జదివినచో నవి బెదరక మాన వంట! ఎవ్వఁ డేని గార్దభస్వరుఁడు హఠాత్తుగాఁ జదువఁ బూనినచో నిదియే గా దేది చదివినను నట్లే యగును. "గట్టుతలదారివడక నా నట్టు గొట్టి, కంపతోడు గీడ్చినట్టుల కయితఁ గూర్చు" అని శాస్త్రిగా రొకయుపమానవాక్యము వ్రాసికొన్నారు. ఇది వీరికలభాషిణిలోని బమ్మచెముడుపద్యములోనిది. ఈబమ్మచెము డనుమాటను గుఱించి యుపోద్ఘాతములో వ్రాయఁబడి యున్నవిషయముఁ జూడుఁడు. వీ రుదాహరించినపయివాక్యములో నన్వయము లేదు. వీరిబమ్మచెముడుపద్య మారంభమున నపశబ్దదోషము, నంత్యమున ననన్వయదోషము గలిగి యుండఁగా వీ రిది దిద్దుకొన కుండ నేల ప్రకటించుకొనుచుండిరో యూహింపఁ జాల కున్నాను. "ఎవి విధి యాదిసృష్టి" ఈయెత్తుగడ సరసముగా లే దంట! లేక పోవచ్చును. "జిహ్వ కొకరుచి, పుఱ్ఱె కొకగుణము" నందురు గదా! తమకు సరిపడునెత్తుగడ యేదో తెలిపికొనరాదా! ఇది నరసయ్యశాస్త్రిగారిపద్యపాదమును బోలి యున్న దంట! ఉండిన నేమితప్పు? "యాసృష్టి స్స్రష్టు రాద్యా" యనుమాటకు నిమిడికగాఁ దెలుఁగు నెవ రయిన నట్లే చేయవలయును. "విధిం దగ వేల్చు హవిస్సు (ఈమాట నరసయ్యశాస్త్రులుగారిపద్యములోనిది) అను మూలానుసరణసాధువాక్య మేల సేకరించిరి కారో యని యాలోచింప నయి యున్నది. ఇది యవిచారమే" యని మా శ్రీ॥ కృ॥ శాస్త్రిగారు వ్రాసికొన్నారు. అయ్యో! వీరికి సుశబ్దాపశబ్దజ్ఞానమెప్పటి కలవడునో! "సేకరించిరి కారో" యనునీప్రయోగము తప్పని పాపము! శాస్త్రిగారికిఁ దెలియదు కదా! సేకరింప రయిరో యని కాని, సేకరించినారు కారో యని కాని దానిని దిద్దుకోవలయును. వీరివిమర్శనాభాసవాక్యములకు నుత్తరములు వ్రాయుటకంటె వానిలోనితప్పులు దిద్దుటకే యెక్కువకాలము పట్టు నని తోఁచుచున్నది.

"ఇదియవిచారమే" యనుశాస్త్రిగారిమాట "సేకరించిరి కాగో" యనువారిప్రయోగమున కన్వయింపఁ దగినది గా నున్నది. ఆదిసృష్టి యనుటకన్న ఆద్యసృష్టి యనుటయే మంచి దంట! మూలములో న ట్లున్న దంట! రెంటికి భేద మేమో శాస్త్రిగారు వ్రాసినారు కారు. ఆదిపదమే యిక్కడ శబ్దాలంకారమునకుఁ బొసఁగి యున్నది. కాన, నది యట్లే యుండవలయును. "వహియించు హుతం బెది" యిటఁ దలక్రిందుగా నర్థము చెప్పవలయు నంట! విపరీతచేతస్కులకు నట్లే దోఁచును గాని, యిం దక్రమ మేమియు లేదు. విధిహుత మయినహవిస్సు నేది వహించునో యనునర్థ మిచ్చుమూలవాక్యమును హుతము నేది వహించునో యని వసురాయఁడుగారు తెలిఁగించినారు. హవి స్సను విశేష్యము వేఱుగఁ జెప్పఁబడనప్పుడు హుత మనువిశేషణమే విశేష్యార్థము గూడఁ జెప్పఁగలదు. "హితము విన్నఁడు" అనఁగా హితవాక్యమును వినఁడనియే గదా యర్థము. ఇక్కడ వాక్య మనువిశేష్యము చెప్పఁబడనప్పుడు తద్విశేష్యార్థము గూడ హిత మను విశేషణ మెట్లు దెలుపునో యట్లే "వహియించు హుతం" బను చోటఁ గూడ హుత మనువిశేషణము దానివిశేష్య మగుహవిస్సును సయితము దెలుపఁ గల దని సంప్రదాయ మెఱింగినవారు గ్రహించుకొందురు. "హుతవహుఁ" డనుమాటను విధిచేత వేల్వఁబడు హవిస్సును వహియించువాఁ డనియే యర్థము గాన విధిపద మిట లే కున్నను బాధ లేదు. "హుతము = వ్రేల్వఁబడ్డది. కట్టె లైనం గావచ్చును." అని శాస్త్రిగారు వ్రాసికొన్నారు. "వ్రేల్వ" ఇది తప్పు. దీనిని "వేల్వ" అనియు, "కట్టె లైనన్" ఇందు బహువచనము తప్పు. దీనిని "కట్టె యైన" ననియు శాస్త్రిగారు దిద్దుకోఁ లెను. కట్టె యైనఁ గాల్చుట యందురు గాని వేల్చుట యనరు. కాఁబట్టి "వ్రేల్వఁ బడ్డది, కట్టె లైనం గావచ్చు" ననుశాస్త్రిగారివ్రాఁత దోషవ్రాతదూషిత మయి గానవచ్చుచున్నది. మూలవ్యాఖ్యలోని దని మూఁడుబంతులు సంస్కృతము వ్రాసి, దానిచివర "అని చెప్పి యుండుటచేతఁ గావ్యార్థసూచనము తెనుఁగునఁ జెడిపోయినది" అని శాస్త్రిగారు వ్రాసికొన్నారు. ఈమూఁడుబంతులవ్రాఁత తమ్ము మహాపండితు లనుకొనుట కయి మార్గప్రతారణముగా శాస్త్రిగారు వేసినయెత్తులు. అట్లే కానియెడల వానియర్థము దెనుఁగున నేల వివరించి యుండరు? మూలములోనికావ్యార్థసూచనము తెలుఁగున నేమియుఁ ...లేదు. "వహియించు హుతం బెది" యనువాక్యముచేత శకుంతలాగర్భధారణము ...చిత మగుచునే యున్నది. శకుంతలాదుష్యంతులగాంధర్వవివాహాదులు నుప్రసి...తే గావున నాయర్థ మిట గమ్యమే! "యే ద్వేకాలం విధత్తః"—అనుచోటఁ

కాలము నిత్య మని దెలిసి యున్నందున సూర్యచంద్రులు పేరునది కాలవిభాగమే గాని కాలము కా దని గ్రహించుచున్నట్లు శకుంతలావివాహము గాంధర్వవిధానమున జరిగిన దనుప్రసిద్ధిని బట్టి విధిపదమిందు లేకపోయినను నున్నట్లే యర్థము చేసికొందురు. కావున దద్గర్భధారణవివరణమంతయు నిక్కడఁ జేయవలసినయవసరము లేదు.

"ఏది హోత్రి"—ఇది మూలమున నెంతక్లిష్టమో తెలుఁగున నంతకన్న క్లిష్టమై యజమానరూపమును బ్రకటించుచున్న దంట! శాస్త్రిగారిపదము మూలమునం దున్నదియే యనుచున్నారు. అట్లైనచో నంతకన్న నిది క్లిష్టమెట్లగును? వీరియాక్షేపము మూలమును గూడ స్పృశించుచున్నదే! "హోత్రి" యనుమాటకు యజమానార్థము క్లిష్టమా? ఇది మఱియొకవింత.

"ఏ వవ ళోనరించు రెండు,"—"ఇట నీకామాగుర్తు వేసినారు! ఇత్యాదిగుర్తులు లేకున్నచో వీరికవిత్వ మర్థము కాదు సరికదా చదువుటకుఁ గూడ సాధ్యము కాక, దశరా—మశరంబు లట్లగును. ఏవిరెండు అని కలిపి యర్థము చేసికో వలయును." అని శాస్త్రిగారు వ్రాసినారు. కామాగుర్తంట! ఇది యేమిమాట! ఇత్యాదిగుర్తు లంట! ఈసమాస మిట్లుండ వచ్చునా? తెలిసినవారి నడిగి శాస్త్రిగారు దీనిని దిద్దుకో వలయును. దశరా—మశరంబు లంట! దీనిసాధురూపము గాని ప్రయోగసందర్భము గాని శాస్త్రిగారికిఁ దెలిసినట్లు గన్పట్టదు. "దశరా—మశరా" యని గాని, "దశరా—మశరంబు" లనువ్యవహార మెక్కడను లేదు. ఆవ్యవహారము తప్పుకొని కాఁబోలు శాస్త్రిగా రిట్లు దిద్దినారు. ఈదిద్దుపాటువలన శరశబ్దములోని రేఫము హ్రస్వ మయినందునఁ బూర్వప్రశ్రావ్యత చెడినది. ఇది సంస్కృతలోకోక్తి కావున శరంబు లనఁ గూడదు. శబ్దాలంకారయుక్తముగా నొకానొకసంస్కృతకవి తనకావ్యమున "దశ—రామశరా" యని ప్రయోగింపఁగా, నొకయసంస్కారి దానిని "దశరా—మశరా" యని చదువుటను బట్టి నాఁటనుండియు స్వత్వబంధముల నర్థము గ్రహించి చదువనేరనివారిని వెక్కిరించుట కీసామెత వాడుచున్నారు. ఇది పాఠకులలోపమును దెలుపుటకు నుపయోగించునది యని యెఱుంగక శాస్త్రిగారలు వెక్కిరింపఁబోయి తమ్మే వెక్కిరించుకొన్నారు.

గుఱుతులు లేనిచో వీరికవిత్వ మర్థము గా దని శాస్త్రిగారు వ్రాసినమాటకు నవి యుండుటవలనఁ గదా తమ కది యర్థ మగుచున్న దని భావము. గుఱుతులు ప్రశ్నాదివాక్యభేదములనే కాని, "ఏవి రెండు అని కలిపి యర్థము చేసికోవలయు" నిత్యాదివిషయములను దెలుపఁ జాలునవి కావు కావున, శాస్త్రిగారివ్రాఁత సయుక్తికముగాను విశ్వాసార్హముగాను గానవచ్చుట లేదు. వీరియన్వయక్రమబోధము చూడఁగా "ఏవద నొనరించు రెం" డనువనురాయఁడుగారివాక్యములో, రెం డనుపద మేవి యనుపదమున కవ్యవహితముగా నుండలే దనునాక్షేపము సూచిత మగుచున్నది. కాని "సూ. వ్యవహితాశ్చసర్వేస్యుః" అనుపూర్వాచార్యసూత్రము ననుసరించి, చిన్నయసూరి తనబాలవ్యాకరణమునఁ గారకపరిచ్ఛేదముచివర "ఏకవాక్యంబునం దొకానొక్కండు తక్క సర్వపదంబులు క్రమనిరపేక్షంబుగం బ్రయోగింపఁ జను. 37. పూర్వ మిది పర మిది యనునియమ మపేక్షింపక వాక్యమం దెల్లపదంబులు వలచినట్లు ప్రయోగింపం దగును. ఏనిప్రభృతిశబ్దంబులు కొన్ని నియమసాపేక్షంబు లయి యుండు" నని స్పష్టముగాఁ దెలిపి యున్నాఁడు. కాఁబట్టి యట్టివ్యవహితాన్వయము దోషము కా దనియు, గుఱుతులు లేకపోయినను వనురాయఁడుగారికవిత్వ మన్వయజ్ఞానము కొంత యేని గలవారికి సుబోధమే యనియు నుదాహృతాంశములవలన శాస్త్రిగారు తెలిసికొందురు గాక! ఈసందర్భమున నుపేక్షింపక యొకవిషయము ప్రస్తావింపవలసి యున్నది.

"చ. అమలశశాంకవంశజుఁడ నం చిపుడున్ గద గిల్లు నంచు గ
ర్వము గొని, దుస్ససేనురుధిరంబును ద్రావి మదించుచున్న నా
సముఖమునంద దూరి మధుశత్రు మురారిఁ బరాభవించియున్
సమరము వీడి యిప్పు డిటు జంకి జలంబుల డాగితే నిసీ!"

ఇది శాస్త్రిగారివేణీసంహారమునందలియాఱవయంకములో నేడవపద్యము. దీనిలో "గర్వము గొని" యనుమాటతరువాత శాస్త్రిగారు వాక్యాంశబిందువును వేసికొన్నారు. గుఱుతు చూచిన గుండె దిగులు పడెడునీభీరుశిరోమణులు తాము కూడఁ దమపద్యమున దానికిఁ జోటిచ్చుట కెట్లు ధైర్యము దెచ్చుకొన్నారో యాశ్చర్య మగుచున్నది. ఉదాహృతపద్యమును గూర్చి చదువరులవినోదముకొఱకు వ్రాయవలసినవిషయ మొక్కింత యున్నది గాని, తమకు గిట్టని దగునగ్గుఱుతును నచ్చోఁ దెచ్చిపెట్టుకోవలసిన యవసరమును శాస్త్రిగార్లు చెప్పుకొనుటకు నద్దానిని నిలిపి యుంచి, ప్రస్తుత మనుసరించుచున్నాను.

"అదను = తఱి, వేళ, సమయము — దీని క్రిందఁ జెప్పినకాలార్థము మృగ్యము" అని వ్రాసి యింకను గాలము సమమాటనుగుఱించి వ్యాఖ్యానములో వ్రాసినకొన్నిబంతు లుదాహరించి, తుట్టతుదకు "కావున నదనుశబ్ద మిటఁ దప్పు" అని శాస్త్రిగారు శ్రమపడి సారాంశముఁ దెల్పినారు. ఈవ్రాఁత యంతయు నిస్సారము. అనఁగాఁ బొల్లు. ఇటఁ గాల మనుమాటకు నద ననియే యర్థము గాని వా రనుకొనుకాల మర్థము గాదు. ఏ మనఁగా సూర్యచంద్రులు సేయునది కర్మానుష్ఠానాదులకుఁ దగినయదవే యని వారు వ్రాసికొన్నవ్యాఖ్యానపఙ్క్తులవలననే యర్థ మగుచున్నది. ఇది తాము వ్రాసికొను ప్రమాణవాక్యములలోనియర్థ మేమో తెలిసికోలేక శాస్త్రిగారు చేసినదురాక్షేపము; కాఁబట్టి యద నిటఁ దప్పు గాదు గాని, శాస్త్రిగారు దానిని దప్పనుటయే తప్పు.

"శ్రుతి కందుగుణంబున విశ్వవ్యాప్త మేది"—ఇందు "శ్రుతి" యనునది యయుక్తపద మంట! ఈపదము "శ్రుతివిషయగుణా" యనుమూలములోనిదే సుండీ. కాళిదాసకవిత్వమునకే వసురాయఁడుగారు వంకఁ బెట్టినట్లు కని యున్నా మని, విని యున్నా మని శాస్త్రిగారు పీఠికలో వ్రాసికొన్నారు. ఇప్పుడు కాళిదాసకవిత్వములోని హోత్రి యనునది క్లిష్టపద మనియు, శ్రుతి యనునది యయుక్తపద మనియుఁ దామే వ్రాయుచున్నారు. దీనిం బట్టి నిజముగాఁ గాళిదాసకవిత్వమునకు వంకఁ బెట్టువారీశాస్త్రిగారా, వసురాయఁడుగారా? కాళిదాసకవిత్వమునకే యిట్టితప్పులు వంకలఁ బెట్టునీశాస్త్రిగారికిఁ గడమకవు లొక లెక్కలోనివారా? "శ్రుతి కందుగుణంబున" అను మాటలో శ్రోత్రవిషయ మగుశబ్ద మనునర్థము స్ఫురింప దంట! ఎవరికి? ఈశాస్త్రిగారికే. పృథ్వియొక్కగుణము గంధము. అది ఘ్రాణమునకుఁ గోచరించును. కావున ఘ్రాణమునకు గోచరించుగుణ మనిన, సంప్రదాయ మెఱిఁగినవారు గంధ మని గ్రహించుకోలేరా! అట్లే "శ్రుతి కందుగుణంబున" అనుమాటయందుఁ గూడ నాకాశగుణ మగుశబ్ద మని పండితు లూహించుకొందురు. మూలమున కాకాశరూప మనునర్థము కష్టతరముగాఁ గల్పింపఁబడిన దనియుఁ, దెలుఁగున దానికిఁ బూర్ణానుస్వారమే దిటష్ఠించిన దనియు శాస్త్రిగారాక్షేపించినారు గాని, పూర్ణానుస్వార మనఁగా శూన్య మని గదా యర్థము. శూన్య మనఁగా నాకాశమే గాదా! ఇచ్చటఁ దెలియక యన్నను శాస్త్రిగారిమాట సత్యమే యాయినది.

గుణంబున — ఈమాటను గుఱించి వ్రాయుసందర్భమున శాస్త్రిగారు విశ్వమును వ్యాపించి యనియు; కర్ణశష్కులి యనియు వ్రాసికొన్నారు. వ్యాపించుధాతువు దెలుఁగున సకర్మకము. "వ్యాప్యవిశ్వ" మ్మనుసంస్కృతమును జూచి భ్రాంతి పడి తెలుఁగెఱుఁగక యట్లు సకర్మకముగా వ్రాసికొనియుందురు. అవ్వారి తప్పు. విశ్వమున వ్యాపించి యని దిద్దుకోవలెను. శష్కులి యనుమాట పుస్తక మన్నట్లున్నది. పుస్తకశబ్దములో ద్వితీయాక్షరమునకు సత్వ మెట్టిదో; శష్కులిశబ్దములోనిప్రథమాక్షరమున శత్వ మట్టిదే. దానిని శష్కులి యని దిద్దుకోవలెను. వ్యాఖ్యానమున నది శష్కులి యనియే యున్నది. మఱియు "వసురాయఁడుగారిట ద్వితీయకుఁ దృతీయార్థమును గల్పించి" యని కూడ వ్రాసి, శాస్త్రిగారు దమయద్భుతపాండిత్యమును బ్రకటించుకొన్నారు. "గుణంబున" అనునది ద్వితీయ గాదు. తృతీయయే. ద్వితీయయే యయిన "గుణంబును" అని యుండును గాని "గుణంబున" అని యుండదు. కాఁబట్టి "ద్వితీయకుఁ దృతీయార్థమును గల్పించి" యనుమాట శాస్త్రిగారియాంధ్రవ్యాకరణజ్ఞానశూన్యతా సూచకముగా నున్నది. గుణంబు మొదలగుశబ్దముల కేకవచనమునఁ దృతీయార్థకద్వితీయ గలుగ దని కూడ శాస్త్రిగారు తెలిసికోవలయును.

"విశ్వపూర్ణ మేది"—దీనివలన విశ్వవ్యాప్త మయినశకుంతలాపాతివ్రత్యకీర్తి సూచింపఁబడుచున్నది గావున, నిందు గోవ్యాఘ్రసూచనము పోయిన దనుశాస్త్రిగారి మొఱ్ఱ వినువా రుండరు.

"ఎదఖిలభూతపుంబ్రీకృతి"—సంధి గలచోట్ల శబ్దమును విఱిచి చదువ నేర్ప చాలక శాస్త్రిగారిట నేమేమో యపభ్రంశములు వ్రాసినారు. వాని నుపేక్షయే ప్రత్యుత్తరము. "భూతపుంబ్రీకృతి"—ఈపుంబ్రీకృతి, స్త్రీప్రీకృతివలెనే యున్న దని శాస్త్రిగారొకయాఁడుమాట వ్రాసినారు. "భూతపత్రీకృతి" యనుమాటకుఁ దెలుఁగు సమాసమున భూతపుంబ్రీకృతి యనురూపభేదము కలుగు ననుజ్ఞానము శాస్త్రిగారి కున్నట్లు వారివ్రాఁతలవలనఁ గానఁబడదు. "ఆహుశీ" అనుక్రియకు వ్యాఖ్యాత లెంతో స్వారస్యమును గల్పించి చెప్పి యున్నా రఁట. వసురాయఁడుగారు దానిని విడిచి యాస్వారస్యమును జెఱిచినా రంట. వ్యాఖ్యాతలు వ్రాసినట్టియు, దాము గ్రహించినట్టియు నమ్మహాస్వారస్య మేదియో బ్రకటించి యున్నయెడల నది లోకోపకారక మగును గదా! ఈవ్యర్థసంరంభోక్తులవలన నేమిలాభము?

# తొమ్మిదవ ప్రకరణము

"ఉ. మాయలు గల్గుదుష్టులకు మాయపుభంగులె పొందు గాక, ని
ర్మాయత నుల్లసిల్లెడుపరాక్రమశీలుర గల్గు నెట్లు? దై
తేయులు తొల్లి మాయల నతిప్రబలాత్ములు లైనఁ దద్వధో
పాయములం జయింపరె నృపాలక! విష్ణుఁడు నింద్రుఁడున్ దగన్."

—(భారతము)

వనవీరుఁ డొకనాఁటిసాయంకాలము భోజనము చేసి తనకొలువుకూటమునఁ గూర్చుండి యుండఁగ పూలవర్తకుఁడు హరిదాసుఁడు ప్రవేశించి "దేవా! మొన్న మీతో మనవి చేసిన సన్యాసిని దోడ్కొని వచ్చినాను. దేవరముదల యయ్యె నేని రావించెద" నని చెప్ప విని వనవీరుఁడు తోడితెమ్మని యాన తిచ్చుటయుఁ దోడనే హరిదాసుఁడు పోయి ప్రాకారమున నున్నసన్యాసిని వెంటఁ బెట్టుకొని రచ్చచావడి ప్రవేశించెను. సన్యాసినిఁ జూచినతోడనే వనవీరుఁడు లేచి జోహారొనరించి వాని నొకయున్నతాసనమునఁ గూర్చుండఁ బెట్టి "స్వామీ! మీనామధేయము నెఱిఁగించెదరా?" యని యడిగెను. సన్యాసియుఁ దనమనమున నేదియో యోజించుచుఁ గొంతతడవు మాటాడక కూర్చుండెను. అంతట హరిదాసుఁడు రేనితో నిట్లనియె.

"అయ్యా! ఈమహానుభావునినామధేయము చిదానందస్వామి. వీరు కమలమీరుకోటసమీపమున మహారణ్యమున నున్న నారాయణస్వాములవారిశిష్యుఁడు. వీ రాదర్యావళీపర్వతప్రాంతభూముల సంచరించుచుభిల్లులసాయమున నందు వసియించి భగవంతు నారాధించుచుఁ బొద్దులు పుచ్చుచున్నారు."

వన—ఓహో! నారాయణస్వాములవారిశిష్యులు వీరేనా? వారు మహానుభావులు. అట్లయిన మనకార్యము తప్పక వీరిచే సాధింపఁబడఁ గలదు. స్వామీ! దేశక్షేమమును గోరురాజులకు మిముబోంటివారికి బాధలు కలుగకుండఁ జేయుట కర్తవ్యము. దేవర కామహారణ్యమున మృగములవలన బాధలు కలుగుచుండుట లేదు కదా?

చిదా—నారాయణ! మావలన నామృగములకు వానివలన మాకు నేవిధము లైన బాధలుఁ బొడముచుండుట లేదు. కాని మీరు నావలన నపేక్షించినకార్యమును దెలియఁ జేయఁ గోరు చున్నాను.

వన—మరేమియు లేదు. మీవారు రాజ్యమునఁ గలజనులు నాపైఁ గుట్రలు పన్ను చుండుట దేవర వినియే యుందురు.

చిదా—అవును. విన్నాను. పాపము సౌఖ్యదాయకము లైనపనులఁ జేసి రాజ్యమును గాపాడు చున్నను జనులు మీపైఁ గుట్రలు పన్ను చున్నా రఁట.

వన—హరిదాసుఁడు మీవలన నెఱవేఱవలసినకార్యము నెఱిఁగించియే యుండును. మీ రావిషయమున నాకుఁ దోడు సూపవలయు.

చిదా—మేము పారలౌకికముల నిర్వర్తింపవలసినసన్యాసుల మగుటచే లౌకిక వ్యాపారములలోఁ జొరము. కాని యుదయసింగును మాత్రము మీకు పట్టి యిచ్చెద.

హరి—స్వామీ! మీ రుదయసింగును పట్టి యిచ్చిన నియ్యకున్న నీరహస్యమును గాపాడవలయును.

చిదా—సరి సరి. రహస్యము బయలు పెట్టుట రాజధర్మము కా దనువిషయము నే నెఱుంగనా? కాని వానిని బట్టి మీకడ కంపినచో మోసము వాటిల్లు నేమో యని శంకించు చున్నాఁడ.

హరి—అది యెట్లు?

చిదా—ఉదయసింగు చిత్తూరుపురము చేరినతోడనే రసపుత్రులు వానికి బాసట గా నిలిచి మీపైఁ దిరుగఁబడ కుందురా?

వన—అట్లు తిరుగఁబడుట సహజమే. కాని వానిని వెంటనే సంహరించెదను.

చిదా—అట్లు వెంటనే సంహరించుట పొసఁగదు. మీరు వానిని రాజ్యమునఁ బ్రతిష్ఠింతు నని చాటఁ బంచి యుండుటచే రసపుత్రులు మిమ్ము ప్రతిష్ఠింపు మని కోరక మానరు. అప్పుడు మీరు వారికోరికె నెఱవేర్పవలసి యుండును. కావున వానిని సంహరించి వానిశిరస్సును మీకడ కంపుటయే యుత్తమము. కాని యట్లు చేయుటకు మేము సాహసింపము.

హరి—పోనిండు. ఉదయసింగును బట్టి భిల్లులచే మీరు చంపించి వానిశిరస్సును గాత్రిమే యిక్కడకు బంపుడు.

వన—అట్లు చేయుట మిక్కిలి మంచిది. అందు మీకు దోష మేమియు లేదు. మీ క్షేమమును గోరురాజులమనోరథముల నెఱవేర్చుట మీకును గర్తవ్యమే గదా.

చిదా—కావుననే యుదయసింగును బట్టి యిచ్చుటకు సమ్మతించితిని. కాని స్వహస్తములతో జీవహింస చేయుటకు మా కిష్టము లేదు.

వన—భిల్లులు మీకడ నుండ మీ రాపని జేయ నక్కఱ లేదు. మీ రాన తిచ్చినచో నంతయు వారే చక్కఁబెట్టఁ గలరు.

చిదా—అయినను నాశక్తి వంచన సేయక పాటుపడియెదను. మీఁద దైవమున్నాఁడు.

హరి—రాజా! చిదానందస్వామివలన మనకార్యము నెఱవేరును. ఈదినమున వారు కొంచెము విచారముగ నుండుటచే మీకడ సంతోషముగఁ గూర్చుండి ముచ్చటించుట లేదు. వీరిసహాధ్యాయుఁడు రోగపీడితుఁడై యుండుటయె యీవిచారమునకుఁ గారణము. కావున మాకు సెల వొసంగ వలయు నని కోరుచున్నాను.

వన—స్వామీ! మీకు విచారముగ నున్నసమయమున నిట్టిపనుల నియమించినందునకు క్షమింపవలయును. దేశసంరక్షణార్థము మీపై నట్టిభారము పడవేయ వలసివచ్చినందునకు మన్నించుచుఁ గార్యమును సాధింపఁ బ్రయత్నింప వలయు నని కోరుచున్నాను.

చిదా—(ఏదియో యోచించుచుఁ గొంతవడికి) సరి సరి. ఎంతమాట! మీకు గలిగిన బాధలు మావి కావా? దేశమును రక్షించురాజులు నిర్విచారముగ నుండినఁ గాని మముబోటిసన్యాసులకు సౌఖ్యము గలుగ నేరదు. కావున మీమనోరథము దీర్పఁ బ్రయత్నించెదను. మఱియు నేను మీసమక్షమునకు వచ్చి మాటలాడిన ట్లితరులకుఁ దెలియఁ గూడదు. అట్లు తెలిసినయెడఁ గార్యము చెడును.

వన—ఆవిషయమును వేరుగ నా కుపదేశింప వలయునా? మీ రీకార్యము నెట్లైన నెఱవేర్ప వలయును.

చిదా — మఱియు నారాయణయోగి మీ కుదయసింగును బట్టి యిచ్చువిషయమునఁ జాల ప్రయత్నము సేయు చున్నాఁడు. ఆమహానుభావునిపైఁ గిట్టనివారు కొందఱు శత్రుపక్షమున నాతఁడు పని సేయుచున్నాఁ డని మీ కుపదేశించినచో నమ్మవలదు. ఆమహానుభావునివలననే మీవారురాజ్య ముద్ధరింపఁబడఁ గలదు. కాన వానిపై భక్తి గలిగి వర్తింపవలయు నని కోరు చున్నాను.

వన — చిత్తము. అట్టివానిసాయ ముండ నా కేకొఱఁతయు లేదు. కాని సంస్థానాధిపతులలోఁ గొందఱు మాత్రము కుట్రలు పన్ను చున్నా రని విను చున్నాను.

హరి — ఒక్క చిత్తూరుపురవాసు లగురజపుత్రులు వారిబంధుగులు తక్క తక్కిన వారికి మీపైఁ గ్రోధ మున్నట్లు తోఁచదు.

చిదా — చాల ప్రొద్దు పోయినది. మరల నీరాత్రియే బయలుదేఱి మామఠమును జేరవలయును. కాన పోవుటకు ననుజ్ఞ నిండు.

వన — చిత్తము. స్వల్పకాలముననె కార్యము నెఱవేర్పవలయును.

చిదా — తప్పక చేయుదును.

హరి — మే మిరువురమును గలిసి నేఁడు పయనమై పోవుదుము. లేకున్నఁ గార్యము చెడి పోవును.

అని హరిదాసుఁడు పలికినతోడనె వా రిరువురకు సెల వొసంగి వనవీరుఁ డంతిపురమునకుఁ బోయి సన్యాసియొక్క రూపరేఖావిలాసములఁ దలపోయుచు వాని ముఖము వికాసము లేక దీనమై యుండుటకుఁ జింతించుచుఁ గొంతవడికి పండుకొని నిద్రించెను.

వనవీరునివద్ద సెలవు గైకొని హరిదాసుఁడును జిదానందయోగియుఁ గోట విడిచి పోయిరి. మార్గమధ్యమునఁ జిదానందుఁడు కోటవైపు తిరిగి తిరిగి చూచుచు "ఆహా! ఎంతకాలమునకుఁ జిత్తూరుకోట చూడఁ గలిగితిని? ఈకోట చూచినతోడనె నామనసు కలఁగి దుఃఖసాగర ముప్పొంగి ధైర్యమును దొలఁగఁ జేసెను. అట్లు దురపిల్లుట కోవిదుల కైన సహజమే యన నందు విచారములపాలైనవారు దుఃఖింప కుందురా? తల్లీ! చిత్తూరురాజ్యలక్ష్మీ! నీదుర్దశ లన్నియు నచిరకాలమునఁ దొలఁగి పోఁ గలవు. నిన్నాశ్రయించి యున్న ప్రజలస్వేచ్ఛకు భంగము కలుగ కుండఁ జేయునిమిత్తము చిత్తూరుసింహాసనసంరక్షణార్థము కాదె నే నిన్నివేషముల వేసి చేయ రానిపనులఁ జేయుచుఁ బడ రాని

కష్టములఁ బడుచుండుట. రసపుత్త్రులు నీకొలువుగూటమున విహరించుచు క్షాత్త్రమును వెలయించి దేశమును సుఖదాయకముగఁ జేయుదినము లచిరకాలమున సంప్రాప్తించుఁ గాక! ఎంత విచారించిన నేమి ప్రయోజనము! కార్యము సాధించి నీదుర్దశలఁ బాప వలయు'' నని తనలోఁ దాను విచారించుచు కన్నీళ్ళు కాలువలై కారఁ దనయుత్తరీయమునఁ దుడుచుకొనుచు హరిదాసుని వెంటఁ బోవుచుండెను. హరిదాసుఁడును కోట కుత్తరమున నున్న రాజమార్గమును బ్రవేశించినతోడనె చిదానందునిఁ జూచి "మంత్రియగు మాధవసేనుఁడు మననిమిత్తము చూచుచుండును. వానితో ముచ్చటించి పోవుదము రం'' డని పలికెను. అంతట చిదానందుఁడును హరిదాసుఁడును మాధవసేనునియింటికిఁ బోవ సాగిరి.

అప్పుడు జామునరరాత్రి యయ్యెను. నాఁడు కృష్ణపక్షసప్తమి యగుటచే రేరాజప్పు డప్పుడె యుదయించుచు వనవీరునిదురూపాయంబుల నెఱింగి రోసము జెందు రసపుత్త్రప్రదీపకులముఖారుణకాంతియో యన నెఱ్ఱవారి యుండెను. ఆసమయమున మాధవసేనుఁడు భోజనము చేసి వీధిగుమ్మముకడ నిలుచుండి హరిదాసునిరాక కెదురు చూచుచుండెను. అట్లు రాజమార్గమునఁ గొంతదూరము నడచి చనునప్పటికి మార్గమునకు పడమటివైపున నున్నమాధవసేనునిమందిరము వారికిఁ గాన నయ్యెను. తోడనే హరిదాసుఁడు చిదానందుని జూచి "యిదియె మాధవసేనునిమందిరము. అల్లదె మంత్రిపుంగవుఁడు మాధవసేనుఁడు హజారమున నిలిచి యున్నవాఁ'' డని సమీపమునకుఁ బోయెను. తోడనే మాధవసేనుఁడు హరిదాసునిఁ జూచి లోపలకుఁ దీసికొని పోయి మేడపై కెక్కెను. మేడమీఁద దక్షిణమున నున్నగదిలో బ్రవేశించినతోడనె మాధవసేనుఁడు హరిదాసునిఁ జూచి చిదానందస్వాములు వీరేనా యని యడిగెను. వీరే యని హరిదాసుఁడు బదులు చెప్పినతోడనె మాధవసేనుఁడు నమస్కరించి యుచితాసనమునఁ గూర్చుండఁ బనిచి చిదానందునితో నిట్లు ముచ్చటించెను.

"హరిదాసునివలన మీయుదంత మంతయుఁ దెలిసినది. రసపుత్త్రులు మీ ఋణము నెన్నటికిఁ దీర్పఁ జాలరు. మీయవస్థ యంతయు మారిపోయినది. ఒక్కమీకే గాదు. మాకును నట్టియవస్థయే తటస్థించినది. ఇంతకు రాణాసంగునివంశము మీవలన నుద్ధరింపఁబడెఁ గదా యని మిక్కిలి సంతసించుచున్నాఁడను. మిమ్ము మెచ్చుకొను

టకుఁ గాని మీయవస్థను జూచియు మీరు పడుకష్టములఁ దలపోసియుఁ విచారించుటకుఁ గాని యిది సమయము గాదు. ఆకష్టములు మేమును బడవలసినదే కదా. ఎట్లైనఁ బూనినపని నిర్విఘ్నముగఁ గొనసాగింపవలయు.''

చిదా—మిముబోఁటిరాజనీతివిశారదులసాయ ముండ నది నిర్విఘ్నముగఁ గొన సాగు ననుటకు సందియము లేదు. వనవీరుఁడు పన్నుమాయోపాయంబు లన్నియుఁ జిత్తూరురాజ్యమునకు మేలు సేయఁ గలవు.

మాధ—మిమ్ముఁ జూచినతోడనే నామనమున విచార ముదయించినది కాని సమయము గా కుండుటచే దిగ్రమింగ వలసి వచ్చినది. చిన్నతనమునుండియుఁ జిత్తూరు రాజులయాదరమునఁ బెఱిగినయీశరీరము వారిఋణము నెన్నటికిని దీర్పఁ జాలదు. అట్లు వారిఋణముఁ దీర్చి కృతార్థు లైనవారు మీ రొక్కరే.

చిదా—ఇందు మన మందరము సమానులమే. ఏల యన నీకార్యము మీసాయము లేనియెడ నెఱవేరుట దుస్తరము.

హరి—(మాధవసేనునితో) అయ్యా! చిదానందులవారిదర్శనమువలనఁ గలిగిన సంతోసమునఁ జేయవలసినకార్యమును గురించి విచారించుట మఱచినారు. అప్పుడే రెండు జాములు కా వచ్చినది. మేము చాలదూరము పో వలయును. వనవీరునితో మాటలాడినాము. కాన వేగముగాఁ బోవుట కనుజ్ఞ నిండు.

మాధ—వనవీరునితో ముచ్చటించునపుడు మీరహస్యము బయలుపడ కుండ నడచినారా? మీరు పోయినపిదప మీప్రయత్నములు మాకు దెలియు టెట్లు?

హరి—మీయుపదేశము మఱియొకలాగున నడపించునా? మేము పోయినవెనుక మీకు చంద్రసేనునికుమారుఁడు గోపాలసింగు రాయబారి యై యుండును. మఱియు నుదయసింగును బట్టి వానిశిరస్సును గొని వచ్చునపుడు మి మ్మొకభిల్లుఁడు కలిసికొనును. అప్పుడు వానిచేతి కొకలేఖ వ్రాసి యిచ్చి పంపుదును. ఆలేఖలో ముందు చేయు ప్రయత్నము లన్నియుఁ దెలియఁ జేసెదను. కాన మాకు సెల వొసంగుఁడు.

మాధ—సరియే. మీకు శుభ మగుఁ గాక! మీప్రయత్నము లన్నియు నిర్విఘ్నముగ సాగు గాక! రండు. మీనిమిత్తము రెండుగుఱ్ఱముల నాయత్తపరచి యుంచితిని. వానిపై నెక్కి మీరు సురక్షితముగఁ బ్రయాణము సేయుఁడు.

అని మాధవసేనుఁడు గుఱ్ఱములసాలకుఁ గొంపోయి మార్గమువెంట నిటు నటు చూచి యెవరును లేకుండుట నెఱింగి వారితో నేవియో గొన్ని విషయములు ముచ్చటించి గుఱ్ఱములఁ జూపి హరిదాసునకు సెలవొసంగెను. అనంతరము హరిదాసచిదానందులు హయములపై నెక్కి నాటి రేయి యంతయుఁ బ్రయాణము చేసిరి. వారు పోయినవెనుక మాధవసేనుఁడు పన్నిన కార్యము నిర్విఘ్నముగఁ గొనసాగునుపాయంబుల వెదకుచు మనోవీధిని విహరించి కొంతవడికి నిదురించెను.

ఆమరునా డుదయమున వనవీరుఁడు లేచి కాల్యకృత్యముల నిర్వర్తించుకొని విహారమందిరమునఁ గూర్చుండి యుండ నజమీరురాజు మానసింగు తనమంత్రి యగు మాధవసింగుతోఁ గోటలోనికి వచ్చుచుండెను. వారిని దూరమునఁ జూచి వనవీరుఁడు పీఠమునుండి లేచి యెదురుగఁ బోయి మానసింగును మంత్రిని గౌఁగిలించుకొని వెంటఁ బెట్టుకొని విహారమందిరమును బ్రవేశించి యుచితాసనముల వారి నిరువురను గూర్చుండఁ బెట్టి సేమ మడిగి హరిదాసుఁడు చిదానందునిఁ దనవద్దకుఁ గొని తెచ్చిన దాదిగ వారిని తా నుదయసింగును వెదకించుటకుఁ బంపువఱకు జరిగినవృత్తాంత మంతయుఁ బూస గ్రుచ్చినట్లు వారితోఁ జెప్పెను. వనవీరుఁడు చెప్పినవచనముల విని యజమీరురాజు "మిత్రుఁడా! ఇం దేదియో గొప్పమోసము జరుగఁగలదు. మనము చేయుప్రయత్నము లన్నియు నిష్ఫలము లై పోవుచున్న వని నానమ్మకము. సోనిగుఱ్ఱసంస్థానాధిపతి చేయుప్రయత్నములు చాలవఱకు సఫలములు కాఁగల వనియు నందుకు రసపుత్రుల ప్రోత్సాహమే కారణ మనియు నుదయసింగు మనకు దొరకక పోవు నేమో యనియు నే ననుమానించుచున్నాఁడ" నని పలుక వనవీరుఁడు మానసింగుతో నిట్లనియె. "అయ్యా! అ ట్లెన్నఁటికి జరుగ నేరదు. మీరు పొరబడుచుంటిరి. కాని హరిదాసుఁడు మిక్కిలి విశ్వాసము గలవాఁడు. అతఁడు తప్పక యుదయసింగును జంపి వానిశిరస్సు గొనివచ్చు నను నమ్మకము నాకు గలదు. అట్లతఁడు చేయుటకు మీరు సందేహింపఁ బని లేదు."

అనవుఁడు మానసింగు మంత్రి యగుమాధవసింగును జూచి మనము తెలిసికొనిన విషయము లన్నియుఁ నెఱిఁగించి బికనీరుసంస్థానాధిపతి రత్నసింగుమహారాజుగారికి సోనిగుఱ్ఱసంస్థానాధిపుఁడు వ్రాసినలేఖను వినిపించుఁ డని పలికెను. ఆపలుకుల విని వనవీరుఁడు "మీరు తెలిసికొనినవిషయములను నాలేఖలో నున్న దియుఁ దెలియఁ జేసి

నన్ను గృతార్థునిఁ జేయవలయు” నని పలికెను. తోడనే మాధవసింగు “మే మింతకాలమునుండియుఁ జారులఁ బంపియు మారువేసములతో దేశములవెంటఁ దిరిగియు నుదయసింగు బ్రతికి యున్నాఁ డనియు వానిని సంస్థానాధిపతులు కాపాడుచున్నా రనియుఁ దెలిసికొంటిమి. మఱియు సోనిగుఱ్ఱసంస్థానాధిపతి మహీపాలదేవుఁడు తనమంత్రి యగు విష్ణుశర్మకు బాలుఁ డైనయుదయసింగును బోషింపవలసిన దని యాజ్ఞాపించె ననియు నతఁడు మారువేసముతో సంచరించుచు బాలుని బోషించు చుండె ననియు మనచేఁ బంపబడినజగత్సింగును వానియనుచరులను సంహరించినవాఁడు వానితమ్ముఁడు శివప్రసాదుఁడే యనియు విష్ణుశర్మకుమారుఁడు హరిప్రసాదుఁడే హరిదాసుఁ డనుపేరు పెట్టుకొని యీపట్టణమునఁ బూలవర్తకము సేయుచు మీమైత్రిని సంపాదించి మెలంగుటయే గాక యుంగరమును గూడ నపహరించె ననియు మాకుఁ దెలియవచ్చినవి. ఈవిషయములు మాకుఁ గూరిమిచెలికాండ్రవలనను స్వయంకృషివలనను దెలిసిన వగుటచే విశ్వాసనీయములు. మేము చేసినకృషివలననె యీచిత్రకథ లన్నియు బయల్పడిన వని నేను దృఢముగఁ జెప్పఁ గలను. ఇందు మీరు సందేహింపఁ బని లే” దని నుడివెను.

ఆనుడువుల నాలించి వనవీరుఁడు సందేహించి “హరిదాసుఁడు మారువేసముతో నున్నహరిప్రసాదుఁ డని నాకుఁ దోఁచదు. మంత్రివంశసంభూతుఁ డైనహరిప్రసాదుఁ డెన్నఁటికి నింత నీచకర్మమున కొప్పుకొనఁడు. మఱియు నీతఁడు సత్యశీలుఁ డని నానమ్మకము. వీనియం దెంత పరీక్షించిన నొకదుర్గుణము నాకు పొడగట్ట లే” దని చెప్పెను. వనవీరుఁడు చెప్పినవచనముల నాలించి మానసింగు రోసముతో “మీరు నమ్మకపోయినమాత్రమున మేము తెలిసికొనినవిషయము లబద్ధ మని కొట్టివేయఁ దగదు. మీరు వాని మాటలను విని మోసపోయి యుందురు. అతఁ డిప్పు డున్నయెడ చెఱబెట్టి శిక్షింపవలయు నని మేము తలంచితిమి. కాని సమయము దాటిపోయినది. ఇఁక ముం దైన నాహరిదాసుఁడు మరల వచ్చినచో మాకడ కంపుఁడు. మేము వానిని పరీక్షించి చూడవలయు నని యున్నది. మేము వినినది నిజమే యైన యెడ హరిదాసునిఁ జేరదీసినచో మీమానప్రాణములకు హాని కలుగును. ఆతఁడు తప్పక గూఢచారియే. ఆవిషయమున సందేహింపఁబని లే” దని కఠినముగఁ బలికి మాధవసింగునకు సోనిగుఱ్ఱసంస్థానాధిపుఁడు వ్రాసినలేఖను చదివి వినిపించు మని యాజ్ఞాపించెను. మంత్రియు లేఖఁ దీసి యిట్లు చదువఁ దొడఁగెను.

"సంస్కరింపఁబడిన శబ్దజాలంబుల మైత్రి యర్థసంపదలఁ బొదలఁ జేయ, పున
రుక్తిదోషంబు పొంతఁ బోక, యాకాంక్షాస్ఫూర్తితోఁ గథాకల్పనాచమత్కారముం
జూపుచు, పూర్వోక్తవిరోధంబుగాని రీతి నీయక, స్వభావవర్ణనలతో నింపి, ప్రకృతార్థ
భావంబు పొసఁగునట్లు నడుపుచు, పదలిఁ దొలఁగ నీయక, మహావాక్యతాత్పర్యమునకు
సరిపడం బలుక నేర్పుట బహుజన్మకృతసుకృతపరిపాకంబునం గాక యేల చేకుర నేర్చు?
ఓ వరటామణీ! నీ వాచామృతవిశేషంబు చూడ సామాన్యపురాయంచలచందంబు కాదు.
భారతివో యామె దిద్దినకలికివో యని యెన్నఁ దగి యున్నదానవు. లేకున్న నీచాతు
ర్యంబు త్రిలోకైకవులకు సహజంబుకా" దనుటయు నావిహంగము "పురందరా! రెండవ
పక్షంబే నిజంబు. కమలాసనుని తేరు గడపు సారంథరాహ్వయుం డను మరాళతల్లజు
పుత్రికను. భారతిచే బాల్యంబునుండియుఁ బెంపఁబడి తద్విమలశిక్షచే సకలవిద్యలం
గ్రహించితి" నని తనవృత్తాంత మంతయు వినిపించిన సునాసీరుండు "వానం జేసి కాదె
నీ వింతసామర్థ్యంబున వన్నె కెక్కి యున్నదానవు. అనంతరకార్యంబునకుఁ దోవఁ
గానక దీనత్వంబుచే ధీరత్వంబును బాసి యున్న మాబోంట్ల నుద్ధరింప నెంచిన మాపాలిభా
గ్యదేవత యనుగ్రహంబుచే నిన్ను నీరూపంబున నన్నింటికి నాధారంబుగ ననుగ్రహించి
నట్లు పొడకట్టుచున్నది. ఈకార్యంబు నీవు తక్క యితరులు నిర్వహింప నేరరు.
దానికై నిన్నింత ప్రార్థించుచుంటి. నామనవి నంగీకరించి దేవతాకార్యంబు నెరపి చిర
కీర్తిం బొందుము. ఈకార్యంబు నెఱవేర్పఁ బతంగపరివారంబుతోడం గూడి యథాప్ర
కారంబుగ వజ్రపురంబునకుం జని యంతఃపురక్రీడాసరోవరంబుల సంచరించుచు ప్రభావతి
తోడిచెలిమి గలుగునల నెఱింగి యాపద్మినికి ప్రద్యుమ్నునియం దనురాగ ముప్పతిల్ల
నాతని సౌందర్యగుణంబు లభివర్ణించి యాయిరువురకును శీఘ్రసమాగమం బగురీతి నెఱింగి
యాయమకడ వదియించి ప్రేమ నుదయింపఁ జేసితి వేని వెదకఁ బోయినసంజీవనీలతిక
పాదంబులఁ బెనంగొనినచందంబున మనకార్యం బనలీల నెఱవేఱుటకు సందియంబు లేదు.
ఎవ్విధంబున నెఱవేర్తువో యెఱుంగ రాదు. బహుజాగ్రత్త. ఈకథ సమస్తంబును
జనార్దనున కెఱింగించి యాతని చిత్తానుసారంబుగ మెలంగుట యుచితంబు. నీవు
ద్వారకానగరంబునకుం జని దామోదరుని గాంచి యే ననిపితి నని తెలిపి
యీ పూనిక సకలంబును నాతనికడ వివరింపుము. తక్కినహంసంబు లన్నియు
దేవతాహితంబునకై ప్రయాసం బని యెంచక కార్యనియోగంబున కత్యను

కూలత్వం బ్రవర్తించి యీకార్యంబు కొనసాగింపవలయు'' నని నుడివి యనుపుటయు, మరాళి యమరాళికార్యంబు నెఱవేర్పం బూని సురలచేఁ బొగడొందుచు నధికోత్సాహంబున హంసపిండుతో వెడలి చని చని రాజమందిరంబు ప్రవేశించి యుపవనంబునఁ దటాకప్రాంతకేళీగృహంబునఁ జందనచారుచర్చలచే నలంకరింపఁబడి తలిరులశయ్యపై నష్టమహిషీసమేతుండై కృష్ణుండు వసియించి యున్నయవసరంబున తమ బలగంబుతో విలాసంబుగ నభంబు డిగ్గి యుపవనసరోలక్ష్మికిఁ దమశృంగారకాంతులఁ గానుకగా నొసంగుచు దవ్వుల నున్నకృష్ణు నవలోకించి యిదియె యద నని హంసలసమూహంబును బాసి తా నొక్కర్తుక, రుక్మిణియంకతలం బుపధానంబుగ నొనర్చి సత్యభామచేఁ బాదంబుల నొత్తించుకొనుచు భద్ర సురటియు మిత్రవింద పూసురటియు నిరుకెలంకుల నుండి వీవఁ, దములపుటాకుమడుపులను జాంబవతి యొసంగఁ, గాళంజిఁ దాల్చి కాళింది వేడ్క నిలువ, లక్షణ జలకలశంబును పాదుకాఛత్రసమన్వితంబుగ నాగ్నజితియు సేవ లొనరించుచుండ విరాజిల్లుపుండరీకాక్షునియెడ నిలువ, సురనదీపుండరీకంబు చందంబున నెలకొని ప్రకాశించుమానసౌకంబును గాంచి యామానవతులు ముక్కుమొగంబెఱుఁగనితిర్యక్జంతువు నదురు బెదురు లేక యీవిధంబునఁ జెంతకు రాఁ గతం బే మని యద్భుతంబు నొందుచున్నతరి నిజతనయుఁడు దనుజునిపై కేగుట రుక్మిణి కసమ్మతం బై కార్యంబు చెడు ననుశంకచేఁ గృష్ణునిం గాంచి యావిహంగము మీతో నొక్కరహస్యంబు మనవి చేయుటకై సుత్రామునిచెంతనుండి దూతగ 'నేగుదెంచితి' నని నుడివినఁ, గమలనాభుం డాయంచగరితసమయోచితప్రసంగకౌశలంబునకు మెచ్చుకొనుచు మందహాసంబుఁ జేసి సత్యారుక్మిణులయంకతలంబులనుండి చరణమస్తకంబుల నువ్వెత్తుగఁ దెరల్చి లేచి జాంబవతిచెంత నున్ననాగవల్లీదళంబులకపురంపుబాగాల నందు పుచ్చుకొనిన నతివ లంద ఱాసంకేతంబు నెఱింగి దూరంబుగఁ జన, హంసి కంసారిం గాంచి మృదుభాషణంబుల వజ్రి బిలిపించు టాదిగా నచటి కనుపుట తుదిగాఁ దమకు జరిగినవచఃప్రసంగంబు నిరవశేషంబుగఁ జెప్పుటయు, నాతం డాకార్యనిర్వాహంబునకు వటుశిఖామణిపల్కు, లుపశ్రుతిగ గ్రహించి నిశ్చితాత్ముం డగుచుఁ దన కార్యానుసరణంబునకు నీడోద్భవభాషితంబుచందంబున నాతనిం గడతేర్చుటకుఁ దగినసాధనంబుగ నీతఁ డేర్పడియె కార్యసాఫల్యమునకు సంశయింపం బని లే దని సంతసం బంది శకుంతంబున కి ట్లనియె.

"అభినవబలదర్పపరాక్రమోపార్జితుం డగురుక్మిణీసుతుండు కామరూపు లగు దానవులకల్పితమాయావిలాసము నతిక్రమించుబుద్ధివిశేషంబు గలవాఁడు. ప్రభావతికి నిశ్చయంబుగఁ బతి కాఁ గలాఁడు. వజ్రనాభుం డీతనిచే నిస్సందేహంబుగఁ బరిమార్పం బడు. ఆతనినగరం బితరులు తదనుజ్ఞానుసారంబునఁ గాని వేఱువిధంబునఁ జొర ననువు పడదు గదా! ఏవిధంబునఁ బ్రద్యుమ్నుం డాపురప్రవేశం బొనరించునో వివరించెద నాలకింపుము. మున్ను మజ్జనకాధ్వరసమయంబున భద్రుం డనునటప్రముఖుం డొక్కఁ డరుదెంచి ముఖంబుఁ జూపి వచ్చినమునిప్రకరంబులఁ దననృత్యప్రభావంబుచే సంతోషాంతరంగులం జేసి వారలచే సప్తద్వీపగమనోపాయంబును, నాట్యంబుల నెవ్వరిరూపంబు దాల్ప వారియట్లు తనరునట్లును తా నితరులచేఁ బ్రతిహతుండు గా కుండునటులును వరంబులఁ గొని యెల్లతావుల నర్తనప్రావీణ్యంబుఁ జూపుచు సంచరించు చున్నవాఁడు. దనుజున కావార్తఁ దెలిపి కౌతూహలం బుప్పతిల్లఁ జేసి వానిప్రవేశంబున కియ్యకోనఁ జేసితి వేని మీనకేతనుం డావేషంబున రాఁ గలండు. అది మనకు పరమప్రయోజనంబు. దీని నాతనికడ నడపుమార్గంబును నందు వాటిల్లుప్రమాదంబులకుఁ దగినయుపాయంబులను నీవ యెఱుంగుదువు. సురకార్యంబు సమర్థింపు" మని యనుపుటయు, నాపులుఁగుపడంతి కులజాతులం గూడి యటనుండి కదలి గగనంబున కెగసి వజ్రపురిగమనోన్ముఖం బై చనుచున్న యవసరంబున ద్వారకాపురబాహ్యప్రదేశంబున గందుకక్రీడాపరాయణుం డై యున్న ప్రద్యుమ్నుండు తనహృదయానుసారంబుగ హయంబునుఁ బో నిచ్చుచు వలయుచో పను పడ నిల్పి ముందటికిఁ బఱపి కెలంకులకు దొలంగించుచు వెనుకకు తగ్గించుచు సమయానుకూలంబుగ మరల్చి వడివడి నడిపించుచు కందుకం బుడ్డీనం బగురీతిఁ గొట్టుడు నితరులు తన్ననుసరింపకమున్న యాచెండును క్రిందఁ బడనీకుండ కోలచేఁ గొట్టుచుఁ జిత్రగతిని హయంబు నదలించుచు దనచేతిరత్నమయదండముకాంతులు చూచువారికనుదమ్ముల మిఱుమిట్లుగొలుప చక్రాకారంబుగ తురంగమును బరపుచు నాట లాడు చుండె. అత్తరి రాచూలి తురంగంబు వెన్నంటి తక్కినహయంబులు వ్యస్తంబు గాక చక్రాకారంబుగ పరిభ్రమించుతఱి రథికులయాభరణములకాంతి కొఱవులు దిప్పినచందంబునఁ గానుపించె. పంచమగతితో హయంబు లోరమోముగ మెలంగుచుండ వాగెల బిగియింప నిలచి వదనంబులఁ గలఖలీనములను ధ్వనింపఁ జేయుచు నురుగులను గ్రక్కుచున్నతఱి నంకవన్నె

నొక్కసాహిణి నొక్కి పట్టఁ దననెయ్యంపుచెలిమికాఁడు కైదండ యొసంగ ప్రద్యుమ్నుండు హయంబును డిగ్గె.

ఆయవసరంబున వియత్పథంబునఁ జనుచున్న శుచిముఖి యాతని విలోకించి నిశ్చయంబుగ నాతండె యితండుఁగఁ గన్పట్టుచున్నవాఁడు. ఈమోహనాకారునితోఁ బరిసంగించి చనుట కార్యసాఫల్యంబున కుపాయం బని యారాచకొమరునికి వినుపించురీతి నీడోద్భవంబులతోడ ముచ్చటించిన విని ప్రద్యుమ్నుం డచ్చెరు వొందుచుండ నయ్యంచపిండు భూతలంబునకు డిగ్గుచు నేలవాలుగ పేరెమువారి పక్షంబులు పార్శ్వంబులకు నిశ్చలంబుగఁ బరపి రతిపతియంతికంబున నెంతో వింతగఁ గొంతతడవు సంచరించి యుంచితంబుగ మించి పాఱి వెలువుగ మిఱిలి తెఱలి వారగ నోరగి మలపు దిరిగి యొరుకలు రెండు జక్కగ నెఱయఁ జాచి పుడమిపై కాలూని ఱెక్కలార్చి మణిచి నలువంకలకుం బరికించి మొగముల నొయారంబుగఁ ద్రిప్పుకొని భవనంబుల నిడిర్చికొనుచు నవరించి తమ బెడంగు విడంబింపఁ జేసె. అంతఁ బ్రద్యుమ్నుం డత్యంతకుతూహలంబున వానిని గాంచి "పక్షివరులార! మీలో మీరలు తొలుత నీతనితో సంభాషింపవలె నని నిశ్చయించికొంటిరి గాదె! ఇచ్చట నేవాక్యంబుల నెవ్వరితో ముచ్చటింప వలయునో యాతనిం బిలచి మాట్లాడుడు. ఎట్టికార్యంబునిమిత్త మెందులకుఁ బోవుచున్నవారో! మీర లన్యాపదేశంబునఁ గార్యవిరోధంబు సైరించి యుండరు గదా యనుసంశయంబుచేత సంకోచంబు లేక వేగిరించి యీచందంబున వచియింపవలసెఁ గాని భవదీయసౌందర్యవిలాసంబులకుం దనిసి కాదు. మీయాకారగుణభావపాండిత్యాదులం దిలకింప ద్విజాతి పక్షులచందంబునఁ గానుపించుచున్నారు కాని ప్రకృతిహంసంబులు గారు. కారణంబు లేక యిటు రా"రనుటయు నంత శుచిముఖి మృదుమధురస్వరంబున జనానురంజితంబుగ ని ట్లనియె.

ఈప్రదేశంబున నే మిత్రరు లెవ్వరితోడ మాటలాడఁ జనుదెంతుము? పురుహూతునియోగంబున పురుషోత్తమునిపాలి కేతెంచి యాతనిచే నీడ్కొలుపంబడి తదాజ్ఞానుసారంబున నాయిరువురియిష్టానుసారం బగుకార్యంబు రయంబున నెరవేర్ప వేఱొక్కచోటికి నేగుచొప్పిది యయ్యును నీవంటిగుణమణి నవలోకించి కొలువింపక నేయక యేగుట యుచితంబు గాదనియు సత్పురుషులసేవ శ్రేయస్కరంబున కాలవాల మనియు నీయనుగ్రహంబు కార్యసాఫల్యంబునకు మూలాధారం బనియు నెంచి యతిక్రమింపఁ జాలక నీసన్నిధానంబున కేతెంచితిమి.

క్రైస్తవదౌష్ట్యములనుగూర్చి జనులకు బోధించుటకై దేవేంద్రనాథుడు గొప్పసభలను జేసి హిందువులు క్రైస్తవు లగుటచే సంభవింపఁ గలనష్టములను విప్పి చెప్ప నారంభించి, మనయుపనిషత్తులలో నెట్టిమతము చెప్పఁబడి యున్నదో గంభీరముగా నన్నిచోటుల నుపన్యసించుచు నెల్లవారును దమతమబిడ్డలను గాపాడుకోఁ దగినసమయము వచ్చినదని హెచ్చరించుచుండెను. అట్టియాపత్కాలమున బ్రాహ్మసమాజికులు చేసినమహోపకారమును మఱవఁ జాలక, యదివఱకు గర్హ్యముగాఁ జూచినబ్రాహ్మసమాజమును స్వదేశోద్ధారణమునకై జన్మించినదానిని గా భావించి వంగదేశస్థు లందఱును దమయాదరణముఁ జూప సాగిరి. ఇరువదియెనిమిదవయేటనే, యనన్యసామాన్య మైనశక్తితో దేవేంద్రనాథు డీఘనకార్యములను నిర్వహించుచు జనులచే వినుతిఁ బడయుచుండఁగా 1845వ సంవత్సరమున నాతనితండ్రి యగుద్వారకనాథటాగోరు సీమలో మృతి జెందెననుకఠోరవార్త వినవచ్చెను.

## ఈశ్వరదత్తగ్రంథపరిశోధనము.

చతుర్వేదపఠనమునకై దేవేంద్రనాథుఁడు నల్వురువిద్యార్థులఁ గాశికాపురమునకు బంపె నని తెలిపి యుంటిమి కదా! అట్లు పంపఁబడినవారు:— పండితఆనందచంద్రవేదాంతవాగీశుడు 2 పండితరామనాథుఁడు 3 వనేశ్వరుఁడు 4 తారకనాథభట్టాచార్యుఁడు ననువారు. అందు మొదటియాతఁడు వేదాంతశాస్త్రమును, ఏబదిరెండుపనిషత్తులు గలయథర్వవేదమును నర్థముతోఁ బఠింప నాజ్ఞాపింపఁబడెను. తరువాతివారు ముగ్గురును వరుసగా ఋగ్యజుస్సామములఁ గూలంకషముగాఁ బఠింప నియమింపఁబడిరి. వేదాభ్యాసానంతరము వారు బ్రాహ్మసమాజాచార్యులుగ నియమింపఁబడిరి.

ఇట్లుండఁగా బ్రాహ్మసమాజస్థులకును క్రైస్తవులకును పూర్వమువలెనే పెద్దకలహములును వాదప్రతివాదములును పొసఁగెను. క్రైస్తవు లెన్ని తెఱంగుల బ్రాహ్మసమాజమతమును ఖండించుచు వచ్చినను దానిబల మెంతమాత్రమును తగ్గక క్రమక్రమముగా నున్నతస్థితికే వచ్చుచుండెను. అయిదుసంవత్సరములలో సామాజికులసంఖ్య 83 నుండి 573 వఱకును వృద్ధి యగుటఁ జూడగా దేవేంద్రనాథుఁ డెంత పాటు పడి యుండవలెనో సులభముగాఁ దెలియ నగును. అయినను క్రైస్తవు లొకవిషయమున బ్రాహ్మసమాజమున కెంతో మేలు చేసి రనియే చెప్పవలసి యున్నది. ఇంతవఱకును బ్రాహ్మ

సమాజికులు వేదములు దోషరహితము లై యమోఘము లైన వనియే నమ్ము చుండిరి. క్రైస్తవమతప్రచారకుఁ డగు డాక్టరు డఫ్ దొరగారు బ్రహ్మసమాజికులు వేదముల నీశ్వరదత్తము లని నమ్మి యవి దోషరహితము లని చెప్పెడిగుడ్డివేదాంతు లని హేళనము చేయుచు నొకపత్రికలో వ్రాసినప్పుడు, బ్రహ్మసమాజములో వేదము దైవదత్త మగునా కాదా, అందు చెప్పఁబడిన వన్నియు సత్యము లగునా కావా, యనుశంకలు కలిగి, వాదములు ముదురసాగెను. వేదములను బరిశోధించి మిగులప్రసిద్ధి కెక్కిన అక్షయకుమారదత్తపండితు డీవలకే వేదములలో సర్వవిషయములను పరమప్రమాణముగా నంగీకరింపఁ గూడ దని వాదించు చుండెను. దీనికిఁ దోడుగా దేవేంద్రనాథునిహృదయములోఁ గూడ ననుమానము కలిగి చతుర్వేదములను బఠించి యున్న పైనఁ బేర్కొనఁబడినపండితుల నొక్కసభగాఁ గూర్చి వేదములయొక్కసత్యమును గూర్చి చాలకాలము వాదములు సలిపి పిదప నట జేరినపండితులయభిప్రాయము నడుగఁగా, పరస్పరవిరుద్ధములై, సత్యమునకు దూరము లైనయెన్నోయంశములు వేదములలోఁ గానవచ్చుచుండుటచేత మనము వానిని పరమప్రమాణములుగా నంగీకరింపఁ జన దని యైకకంఠ్యముగా న్యాయైకదృష్టితోఁ దమహృదయమును వెల్లడించిరి. ఇది జరిగిన 1850వ సంవత్సరములో దేవేంద్రనాథుఁడు వేదములపైఁ దనకుఁ గలప్రామాణికబుద్ధిని వదలివేసి యం దెంతవఱకు సత్య మున్నదో యంతవఱకే మనము గ్రహింపవలెను గాని మనయంతరాత్మబోధములకును హేతువాదములకును బ్రత్యక్షవిరుద్ధములుగా నున్నపక్షమున మనము వానిని విసర్జింపవలసినదే యని వక్కాణించెను.

ఆసంవత్సరముననే యెల్లరచేతను మిక్కిలి కొనియాడఁబడిన "బ్రాహ్మధర్మము" అన్నగ్రంథమును దేవేంద్రనాథుఁడు రచించెను. అది హిందూధర్మశాస్త్రముల నన్నిటినుండియు నేర్చి కూర్చినరత్నాలహార మని చెప్ప నొప్పును. అక్షయకుమారుఁడు వ్రాయు చుండఁగా దేవేంద్రనాథునిచే ననర్గళధారగాఁ జెప్పఁబడి మూఁడుగంటలకాలములో గ్రంథము ముగింపఁబడెను! ఆగ్రంథము నొక్కసారి చూచినవారి కందఱకును మహర్షియొక్క విద్యావ్యాసంగమును, అమితజ్ఞాపకశక్తియు వెల్లడి కాక మానవు. హిందూమతసార మంతయు నందులో వడగట్టి దింపఁబడినది. మొట్టమొదట సంస్కృతములోను బంగాళీలోను బ్రచురింపఁబడి యాగ్రంథముయొక్కప్రాశస్త్యమును గని పెట్టి [illegible] భాషలలోను దానిని బ్రకటించి యున్నారు. అది తెనుఁగున సైతము ప్రక

టింపఁబడి యున్నది. ఆగ్రంథముయొక్క యనుబంధములో బ్రహ్మసమాజమతమున కీక్రిందివి ముఖ్యధర్మము లని వ్రాయఁబడి యున్నది.

## బ్రాహ్మధర్మబీజము

(1) బ్రహ్మ హా ఏక మిద మగ్ర ఆసీ నాన్యత్ కిఞ్చనాసీ త్తదిదం సర్వ మసృజత్

అనఁగా బ్రహ్మ యొక్కటే యాదియం దుండెను గాని వేఱొదియు లేదు. ఆబ్రహ్మమే యీసమస్తమును సృజించెను.

(2) తదేవ నిత్యం జ్ఞాన మనన్తం శివం స్వతన్త్రం నిరవయవ మేక మేవాద్వితీయమ్ సర్వవ్యాపి సర్వనియన్తృ సర్వాశ్రయ సర్వవిద్ సర్వశక్తిమత్ ధ్రువం పూర్ణ మప్రతిమమ్.

అనగా ఆబ్రహ్మము నిత్యము. జ్ఞానస్వరూపము. అంతము లేనిది. మంగళ స్వరూపము. స్వతంత్ర మైనది. అవయవములు లేనిది. రెండు గాక యొక్కటి యైనది. అంతటను వ్యాపించి యన్నింటిని నియమించునది. అన్నిటి కాశ్రయ మైనది. సర్వజ్ఞతయు సర్వశక్తియుఁ గలది. శాశ్వత మైనది. పూర్ణ మైనది. సమానము లేనిది.

(3) ఏకస్య తస్యై వోపాసనయా పారత్రిక మైహికఞ్చ శుభ మ్భవతి.

అనగా ఒక్క ఆబ్రహ్మమునే యుపాసించుటచేత నైహికాముష్మిక సుఖములు కలుగుచున్నవి.

(4) తస్మిన్ప్రీతి స్తస్య ప్రియకార్య సాధనంచ తదుపాసన మేవ.

అనఁగా నాబ్రహ్మమును ప్రేమించుటయు, తత్ప్రీతికరము లైనకార్యములు చేయుటయు నే దానిని ప్రార్థించుట యగును.

గీ. ఒప్పుగా నీతు లెన్నేని జెప్పవచ్చుఁ
జెప్పినట్టుల కార్యముల్ చేయ నగునె?
లోన బైటను నొకరీతిగాను నడుచు
వాఁడె లోకైకపూజ్యుఁడు, వాఁడె ఘనుఁడు.

# బ్రాహ్మమతము.

## మొదటిప్రకరణము.

### దేవుఁడు.

ఈమతమునం దయినను దేవునిగుఱించినయభిప్రాయము ప్రధానమైనది. వివిధమతములు భగవంతునిగూర్చి వివిధముగా బోధించుచున్నవి. ఒక్క హిందూమతమునే తీసికొని యాలోచించితి మేని, యీశ్వరునివిషయమై యనేకాభిప్రాయములు తేలఁగలవు. ఇట్లే క్రైస్తవమహమ్మదీయాదిమతములలోను భిన్నాభిప్రాయములు వెలయుచున్నవి. మతమున కంతకు మూలాధారమైనయీమహద్విషయమున బ్రాహ్మమతముయొక్క యుద్దేశ మేమో తెలిసికొనుటకు సన్మతాన్వేషులు కుతూహలులై యుందురు.

పుడమిమీఁద నుదయించినప్పటినుండి మనుష్యుఁడు భగవంతుఁ డెట్టివాఁడో గ్రహించుటకై ప్రయత్నించుచున్నాఁడు. కాలము గడచినకొలఁది యీవిషయము కష్టసాధ్యమైనది, కాని సులభము కాలేదు. నానాదేశములందలితత్త్వవేత్తలు తమ బుద్ధి ప్రసరించినట్లెల్ల నీశ్వరుని వర్ణించి సామాన్యజనులమనస్సులను గలవరపెట్టియున్నారు. ఆలోచింపఁ గడంగితి మేని పరమేశ్వరునిస్వభావమునుగుఱించి యనేకాభిప్రాయములు హృదయమునకు స్ఫురింపఁ గలవు. మానవులమానససరోవరములఁ గలుగుచున్నయెల్లభావములను నొక్కొక్కటిగాఁ దీసికొని చర్చించి యిది సిద్ధమని యొకదానిని స్థాపించుటకు వీలు గాదు. అందువలన భగవంతునిస్వరూపనిర్ణయము చేయుటకు ముఖ్యప్రతిబంధకములుగా నుండుకొన్నియభిప్రాయములను మాత్రము విమర్శించి, బ్రాహ్మమతముయొక్క యుద్దేశమును దెలుపఁ దలచినారము.

“దేవుఁ డున్నాఁడో లేఁడో మనము చెప్పఁజాలము. దేవుఁ డొకఁ డుండినను నతనిని మనము తెలిసికొన నేరము. అతఁ డనంతుఁ డగుటచే మానవబుద్ధికి గోచరుఁడు గాఁడు” అని బుద్ధిమంతులు కొందఱు వాదించుచున్నారు. ఇట్లనుటచే నిరుత్సాహులయి పలువు రీశ్వరునిగుఱించి చింతించుటయే మాని యథేచ్ఛగాఁ బ్రవర్తింపసాగిరి.

పాశ్చాత్యులలో స్పెన్సరు హక్స్లీ మొదలైనధీమంతులు మనోహరము లైనకమవాక్యములచే నిట్టిభావములను విశేషముగా జనసంఘములో వ్యాపింపఁ జేసిరి. ఆంగ్లవిద్య వ్యాపించిన దేశములలో నెల్ల నీయభిప్రాయము లల్లుకొని యొకప్పుడు యువజనులమనములఁ గొంత కలవర పెట్టెను. ఈవాదమునందుఁ గొంతవఱకు సత్యము లేక పోలేదు. అపారజ్ఞానసంపన్ను లగుమనపూర్వపురుషశ్రేష్ఠులును దీనిని గ్రహించి యుండిరి. "యతో వాచో నివర్తన్తే యప్రాప్య మనసాసహ" యని వారు నుడివిరి. మనసుతోఁ గూడ నేబ్రహ్మ స్వరూపమును బొందనేరక వాక్కును మఱలిపోవుచున్నదో, యని యీశ్లోకముయొక్క యర్థము. బ్రాహ్మసమాజము గూడ నీవాదమునందలియాదార్థ్యమును గుర్తించి యుండెను. భగవంతుఁ డనంతుఁ డనియు, నిరాకారుఁ డనియు, నవాఙ్మానసగోచరుఁ డనియు బ్రాహ్మసమాజముయొక్కయభిప్రాయము. పరమేశ్వరునియొక్క యీలక్షణముల నాధారము చేసికొనియే, బ్రాహ్మమతస్థు లతనికి మనయిచ్చవచ్చిన ట్లాకారములను గల్పించి నైవేద్యముల నొసంగుచు, కల్యాణాదులను జేయుచుండుట తగ దని యింతవఱకుఁ బోరాడుచున్నారు. ఇట్టిపోరాటము సలుపుటచేతనే బ్రాహ్మమతమును గూడ నొకరీతి నాస్తికమతముగా జనులు భావింపఁ జొచ్చిరి. భగవంతుఁ డనంతుఁ డనియు, మనమునమున కందనివాఁ డనియు బోధించెడు స్థితినాస్తివాదము (Agnosticism) జనులయాస్తికబుద్ధిని మూలమట్టుగఁ జలింపఁ జేయు నని పలువురు భయపడిరి. కాని యాజడుపునకు మా కావంతయు నవకాశము గనఁబడదు. పరిశుద్ధాస్తికమతమున కది యెట్లు భంగము నాపాదింపఁ గలదో మే మూహింపఁ జాలము. ఆస్తికమతజ్ఞానమును వ్యాపింపఁ జేసినప్రాచీనతత్త్వజ్ఞు లీవాదమునకు నొకవాక్యములో నుత్తర మొసంగిరి.'

శ్లో॥ నాహం మన్యే సువేదేతి నో న వేదేతి వేదచ
యో నస్తద్వేద తద్వేద నో న వేదేతి వేదచ॥ [కేనము]

[అర్థము:— బ్రహ్మమును జక్కఁగాఁ దెలిసికొంటి నని నేను తలఁచ లేదు. అయ్యది తెలియనిదియుఁ గాదు. తెలిసినదియుఁ గాదు] "తెలిసినదియుఁ దెలియనిదియుఁ గాదు" అనువాక్యముయొక్క తత్త్వమును మనలో నెవ్వరు తెలిసికొనియెదరో వారు బ్రహ్మమును దెలిసికొనుచున్నారు. స్థితినాస్తివాదమున కింతకంటె యుక్తియుక్త మైనసమాధానము మఱియొకటి లేదు. భగవంతుఁడు నిజముగా ననంతుఁడే. అతఁడు మనయోచనాశక్తి కందకపోవుటయు, నతనిని వర్ణించుటకు మనభాష చాల కుండుటయు వాస్తవమే. ఐనను పరమేశ్వరుఁ డనంతుఁ డనునపుడు మనబుద్ధి కేదోయొకభావము తోఁచక పోవుట లేదు. అనంతుఁ డనినపుడు లేఁ డనుభావము మనస్సున కేమాత్రమును స్ఫురింపదు.

అపరిమితస్వరూపము గలయెట్టిమహత్తర మైనవస్తువు నయినను భగవంతునిగా గ్రహించు టకు హృదయము సమ్మతింపదు. మితజ్ఞుల మైనమన మాతనిని నింతకంటె వేఱుగా నెట్లు వర్ణింపఁ గలము? ఈవిషయమునందు భగవంతుఁ డాకాశమును బోలి యున్నాఁ డని చెప్పవచ్చును. మననేత్రములతో నాకసముయొక్క యాద్యంతములను జూడఁ జాలము. ముందెన్నఁడును జూడఁ బోము. దాని కింతటి వైశాల్యము గల దని యూహిం చుటకు సయితము మనకు సాధ్యము గాదు. అటు లయ్యు గగనము నెఱుఁగ మని మనలో నెవ్వరును జెప్పఁజాలరు గదా! ఆవిధముననే పరమేశ్వరుఁ డిట్టివాఁ డని స్పష్ట ముగా నిర్ధారణ చేయ లేకపోయినను, మన మాతని నెఱుఁగుదు మని నుడువుట కేవిధ మైనయభ్యంతర ముండ నేరదు. మనోనేత్రమూలమున నతనియనంతస్వరూపమును జూచుటయే గాక యతనితో సమీపసంబంధమును గలిగి యున్నా మని చెప్పుటకును సందేహింపఁ బని లేదు. మనతొల్లింటిఋషీశ్వరులతోఁ బాటు బ్రహ్మసమాజము గూడ నిట్లు నుడువుచున్నది.

శ్లో॥ "నాహం మన్యే సువేదేతి నో న వేదేతి వేదచ
యో న స్తద్వేద తద్వేద నో న వేదేతి వేదచ [కేనము]

పరమేశ్వరునిస్వభావము నిర్ణయించుటకుఁ బ్రతిబంధకముగా నుండెడుమఱియొక వివాదాంశము గలదు. ఇది మనదేశములోనే ప్రత్యేకముగా బయలుదేరినది కాదు. పాశ్చాత్యులలోఁ గూడ నిట్టిమతవివాదము ప్రబలి యున్నది. భగవంతుఁడు సగుణుఁడా నిర్గుణుఁడా యనువిషయమునుగూర్చి మనదేశమునందలితత్త్వజ్ఞులు తమవాదనా నైపుణ్యము నంతయు వినియోగించి హెచ్చుగాఁ జర్చించి యున్నారు. అయినను నీయంశమును గుఱించి యింతవివాద మనావశ్యక మని మాయభిప్రాయము. ఉభయపక్షములవాదము లందును గొంతసత్య మున్నది. భగవంతుఁ డొకవిధముగా నిర్గుణుఁ డనియు మఱియొక విధముగా సగుణుఁ డనియుఁ జెప్పవచ్చును. విశ్వాధారుఁ డైనపరమపురుషుఁడు గుణ సంపదయందు మానవులతో సమానుఁడుగా నుండు నని మన మెంచుట సరి కాదు గదా! మితజ్ఞుఁడును మితశక్తియుతుఁడు నైనమనుష్యుఁ డెక్కడ? సర్వజ్ఞుఁడును, సర్వశక్తి సంపన్నుఁడు నగుభగవంతుఁ డెక్కడ? దురవగాహ మైనయాతనిమహత్స్వభావములో మిక్కిలియల్పతమాంశము నే మనము గ్రహింపఁ గలుగుచున్నాము. మనయనుభవమును బట్టి యారోపించెడుగుణము లాతనిస్వభావము నెన్నటికి సంపూర్ణముగాఁ జేయఁజాల వనుట వాస్తవము. నాలుగేండ్లబిడ్డడు తనతల్లినిగూర్చి యేపాటిగా గ్రహింపఁగలుగునో, యాపాటిజ్ఞానము నే మనమును భగవంతునివిషయమునందుఁ బొందఁ గలిగియున్నాము.

ఇట్లు మానవుల కనుభవసిద్ధము లగుగుణములకు పతీతుఁ డగుటచేతనే యతఁడు నిర్గుణుఁ డనఁ దగి యున్నాఁడు. ఇట్లనుటచే భగవంతునియందు గుణము లెవ్వియు లేవని యెంచఁ దగదు. మనప్రాచీనతత్త్వజ్ఞులు పరమేశ్వరుని సకలకల్యాణగుణసమన్వితుఁ డని వర్ణించి యున్నారు. క్షమ దయ శాంతము మొదలైనసద్గుణములు మానవస్వభావమునకంటె శ్రేష్ఠతర మైనస్వభావమునకుఁ జెందిన వగుటచేతనే, యవి యెల్లజనులకు నమూల్యము లై పవిత్రము లై పరగుచున్నవి. క్షమ, దయ, శాంతము అనుపదములు భగవంతునివిషయమునందు సంపూర్ణభావముతో వర్తించును. మానవుని యందే మిక్కిలి యమూల్యముగాఁ బరిగణింపఁబడెడునీసుగుణములు భగవంతునియం దుండ వని మన మెంచుటకు వీలు లేదు. అట్టిచో నీకల్యాణగుణము లన్నియు భగవంతునిస్వభావమునం దిమిడి యుండక తీరవు గదా. ఇట్లు యోచించునపుడు పరమేశ్వరుని సగుణుఁ డనుటకుఁ గాని, మానవులతో సంబంధము గలిగి యున్నాఁ డనుటకుఁ గాని యేమాత్రము సంశయ ముండదు. అయినను మానవునకుఁ గలభ్రమప్రమాదాదిలోపము లేమియు లేనివాఁ డగుటచేతను, భగవంతుని కంతకంటె నెక్కువగుణములు లేవని చెప్పుటకు నెంతటిబుద్ధిమంతుల కయినను నలవి గాక పోవుటచేతను నతఁడు మానవాతీతుఁ డనియు, నిర్గుణుఁ డనియు, నుడువుట కేమియు నాక్షేపణ ముండ నేరదు. అపారప్రేమాస్వరూపుఁ డనియే గాక మన పూర్వులు భగవంతుఁడు సచ్చిదానందమయ మని చెప్పియున్నారు. బ్రాహ్మమతముగూడ భగవత్స్వభావమునం దీగుణము లన్నియుఁ గలవని సమ్మతించుచున్నది. కాని యింతటితోనే యీశ్వరునిస్వభావము నంతయు గ్రహించితి మని మనము భ్రమపడఁగూడదు. పరమేశ్వరునిగుఱించి మనము తెలిసికొనవలసిన విషయము లటుండ, మన బుద్ధీంద్రియములవలనను, అంతరాత్మమూలమునను, గ్రహించిన గుణము లయినను, నతనియం దెట్టిపూర్ణత్వమును, నెట్టివికాసమును గాంచినవో మన మెఱుంగుటకు సాధ్యము గాదు.

భగవంతునిస్వరూపమును నిరూపించుటయందు నాటంకముగా నుండుపరస్పరవిరుద్ధము లైనమఱిరెండుపదములనుగూర్చి కూడ యోచింపవలసియున్నది. నిర్గుణుఁడా సగుణుఁడా యనువిషయము మనదేశస్థులను బాధించినట్లే యీశ్వరుఁడు ప్రకృతికతీతుఁడా, లేక ప్రకృతియం దంతర్భూతుఁడా యనువిషయము పాశ్చాత్యులను మిక్కిలి కలవర పెట్టినది. చూచుట కీరెండుపదములును వ్యతిరేకార్థమును సూచించునట్లు కనఁబడినను సూక్ష్మబుద్ధితో నాలోచించితి మేని రెండుభావములును సత్యములే యని తోఁచకమానవు. భగవంతుఁడు సృష్టియం దంతర్భూతుఁ డై యున్నాఁ డనుట వాస్తవమే,

గడియారమును జేసినయంత్రికారునివలె నాతఁడీసృష్టియంత్రమునకు విడిగా నుండుట లేదు. భగవంతుఁడీవిశ్వము నంతయుఁ గ్రమముగా నడపుచు దానియందే యుండి నిరంతరము పని సేయుచున్నాఁడు. హిందూమహర్షులతోఁ బాటు బ్రాహ్మమతస్థుఁడును నిట్లు వక్కాణించు చున్నాఁడు:—

శ్లో॥ యో దేవోఽగ్నౌ యోఽప్సు యో విశ్వం భువన మావివేశ

య ఓషధీషు యో వనస్పతిషు తస్మై దేవాయ నమో నమః [శ్వేతాశ్వతరము]

[అర్థము—ఏదేవుఁడు అగ్నియందును, జలమునందును, ఓషధులయందును, వృక్షములయందును భువనములం దెల్లెడలను వ్యాపించి యున్నాఁడో, యాదేవునికి నమస్కారము. నమస్కారము.]

శ్లో॥ శ్రోత్రస్య శ్రోత్రం మనసో మనో యద్వాచో హ వాచం

స ఉ ప్రాణస్య ప్రాణ శ్చక్షుష శ్చక్షుః॥ [కేనము]

[అర్థము—ఎవఁడు శ్రోత్రమునకు శ్రోత్రమో, మనసునకు మనసో, వాక్కునకు వాక్కో, అతఁడే ప్రాణమునకుఁ బ్రాణము; నేత్రమునకు నేత్రము.]

భూమ్యాకాశములు, సకలచేతనాచేతనపదార్థములు, సమస్తకాలములు, భగవంతుని యం దిమిడియున్నవి. ఎల్లవస్తువులును నతనినుండి వెలువడి యతనియందే జీవించు చున్నవి. అతఁ డాత్మలకు నాత్మ. ఈవిధముగా పరమాత్మ విశ్వమునం దంతర్వర్తి యై యున్నాఁడు. కాని యతఁ డనంతుఁ డగుటచే నాతనిమాహాత్మ్యము నీప్రపంచము పూర్ణముగాఁ బ్రకటింపఁ జాలదు. అప్రతిమానప్రభాసమేతుఁ డగుసూర్యునినుండి బయలువెడలినయొకకిరణమువలెను, అనంతభంగసమన్విత మగుమహాసముద్రమునందలి యొకతరంగమువలెను, విశాల మైనయీమహావిశ్వము గూడ నపార మైనయీశ్వర శక్తిలో మిక్కిలిస్వల్పాంశ మే యై యున్నది. మహాతేజోమయుఁ డగు భగవంతుని ప్రకాశముముందట సూర్యచంద్రాదులవెలుతు రేపాటిది?

శ్లో॥ న తత్ర సూర్యో భాతి న చంద్రతారకం

నేమా విద్యుతో భాన్తి కుతోఽయ మగ్నిః

[అర్థము—అచ్చట (బ్రహ్మమునందు) సూర్యుఁడు ప్రకాశింప నేరఁడు. చంద్రతారలును, మెఱుపులును బ్రకాశింపవు. ఈయగ్ని యెక్కడ?]

అతఁ డనంతుఁడు, శాశ్వతుఁడు. విశ్వముతో సంబంధించినంతవఱకు విశ్వాంత ర్భూతుఁ డైనను, అనంత మైనమహిమ గలవాఁ డగుటచే విశ్వాతీతుఁడు నై యున్నాఁడు.

పైన చర్చించినవిషయములనుబట్టి భగవంతునిగూర్చి కొన్నియంశములు బోధపడఁ గలవు. అతఁడు సగుణుఁ డయ్యు నిర్గుణుఁ డనియు, సకలవిశ్వాంతర్వ్యాప్తి యయ్యు విశ్వాతీతుఁ డనియు, అనంతుఁ డయ్యు నగోచరుఁడు కాఁ డనియు మనము తెలిసికొని యున్నాము. మనము పరమేశ్వరునిగుఱించి యెఱిఁగిన దంతయు నింతటితోఁ బూర్తి కా లేదు. అయినను దేవుఁ డిట్టివాఁ డని స్పష్టముగా నిర్వచించుట కెవ్వరికిని శక్యము గాదు. ఒక్క భగవంతునిగూర్చియే యన నేల? పదార్థము, వెలుతురు, వాయువు, శక్తి మొదలయినయేస్వల్పవస్తువులను గుఱించియు నేశాస్త్రజ్ఞుఁడును గట్టిగా నిర్వచనము చేయఁ జాలఁడు. వాయువునుగూర్చి మన మేమి చెప్పుదుమో యాలోచింతము. చెట్ల యాకులను గదలింపఁ జేయునది, మనదేహమునకు సోకునది, మనప్రాణమునకు నాధారమైనది వాయు వని గదా మనము చెప్పుదుము. ఇట్లు ఫలితములనుబట్టి యావస్తువును తెలియఁ జేయు చున్నాము. ఇదేవిధమున భగవంతుని గూడ మనపూర్వపుఋషీశ్వరు లుపనిషత్తులలో వర్ణించి యున్నారు.

శ్లో॥ యతో వా ఇమాని భూతాని జాయన్తే యేన జాతాని జీవన్తి
యత్ప్రయ న్త్యభిసంవిశన్తి తద్విజిజ్ఞాసస్వ తద్బ్రహ్మ. [తైత్తిరీయము]

అర్థము— దేనివలన నీభూతములు పుట్టుచున్నవో, దేనివలన పుట్టినవి జీవించు చున్నవో, దేనినిగూర్చి తిరిగి యివి పోయి పొందు చున్నవో, దానిని చక్కగాఁ దెలిసికొనుటకు కోరుఁడీ. అదియే బ్రహ్మము.

ఈశ్వరుఁ డొక్కఁడె సృష్టికిఁ బూర్వమం దుండెను. చరాచరాత్మక మైన విశ్వ మంతయు నతనినుండియే పుట్టి యతనియందే వెలుగు చున్నది. అపారమహిమోపేతుఁ డగుటచే నతనిని మనస్సు పూర్తిగా గ్రహింప లేక మఱలిపోవు చున్నది. సంపూర్ణముగా నతనిని మన మెఱుఁగ లేకపోయినను దెలిసినకొలఁదిపాటిజ్ఞానమే మన యక్కఱలను దీర్పఁ గలిగియున్నది. కొందఱు దేవుఁ డనినను, కొందఱు శక్తి యనినను, కొందఱు మన స్సనినను, మఱికొందఱు సత్పదార్థ మనినను, ప్రకృతి కంతకు మూలకారణ మొకటి గల దని చెప్పుటలో నెల్లవారును నేకీభవించు చున్నారు. పరమేశ్వరుఁ డిన్ని విధములుగా విశ్వములోఁ దనమహిమను బ్రకటించు చున్నాఁడు.

అధికారిఁ డని తెలిసికొనినతోడనే మనము భగవంతునిగూర్చి యెఱుఁగఁ గలిగినదంతయు ముగియ లేదు. ఇంతకంటె నెక్కుడుజ్ఞానమును మనము పొంది యుంటిమి. అతనినిగుఱించి మనకుఁ దెలియక మఱుఁగయి యున్నవిషయములతోఁ బోల్చి చూచి నపుడు తెలిసినది మిక్కిలికొంచెముగాఁ గాన్పించినను నిదియే మనజ్ఞాననేత్రమును మిఱుమిట్లు గొల్పునంతయధికముగా నున్న దనుటకు సందియము లేదు. విశ్వమున కంతకు నాధారభూత మైనయామూలప్రకృతి జ్ఞానసమేత మయిన దనియు సులభముగా నెఱుఁగవచ్చును. నిర్జీవ మై యంధప్రాయ మైనశక్తిచే నీవిశ్వ మంతయు నడపఁబడు చున్న దనుటకంటె విశ్వాసానర్హ మైనయుక్తి యింకొకటి యుండఁ బోదు. అచేతన మయినప్రకృతిపదార్థమునందును, సచేతన మయినయుత్తమమానవస్వభావమునందును, క్షణభంగుర మైనపిపీలకయందును, మహత్తర మైనమానవచరిత్రమునందును, భూమిమీఁది యిసుకరేణువు మొదలుకొని యాకాశమునందలినక్షత్రములవఱకుఁ గలసమస్తవిశ్వము నందును నమోఘ మైనబుద్ధిచాతుర్యము ప్రకాశించుచున్నది. జ్ఞానాత్మక మైనయీమూల ప్రకృతి నీతిసమేత మయిన దనుటకుఁ గూడ ననేకనిదర్శనములు గలవు. విశ్వనిర్మాణ మంతయు ధర్మాభివృద్ధికి ననుకూలముగా నున్నట్లు బుద్ధిమంతు లందఱు సమ్మతింపక తప్పదు. సృష్టియందుఁ గలయీధర్మచింత మనుష్యునియందును, మానవసంఘమునందును నంతరాత్మరూపమునఁ బరిణమించినది. న్యాయాన్యాయములను, సత్యాసత్యములను నిరూపించెడునీయంతరాత్మను ప్రతిమనుజుఁడును గలిగి యుండుటచేతనే భగవంతుఁడు నీతివంతుఁ డని చెప్పవచ్చును. మఱింతజాగరూకతతోఁ బరీక్షించితి మేని విశ్వనిర్మాణ మునందు ప్రేమాత్మక మైనయొకయద్భుతశక్తి పని చేయుచున్నట్లు మనకు గోచరము గాక మానదు. తల్లిబిడ్డలయందును, భార్యాభర్తలయందును, సోదరీసోదరులయందును, మనుష్య లోండొరులయందును, జంతుసంతానమునందును చిత్రవిచిత్రముగాఁ బ్రేమా విధానము కానవచ్చుచున్నది. దీనిని గుఱించియే మనఋషీశ్వరులు "ఆనందాద్ధ్యేవఖ ల్విమాని భూతాని జాయన్తే" యని యానందమునుండియే సమస్తభూతములును బుట్టి నట్లు చెప్పి యున్నారు. మానవులు తమబుద్ధీంద్రియములనను, అంతరాత్మమూలమునను హృదయముమూలమునను గ్రహించి యనుభవించినవిషయము లెల్ల నీక్రిందిశ్లోకరాజ ములో నిమిడి యున్న దని నుడువవచ్చును.

# బ్రహ్మమతము

శ్లో॥ "నిత్యో నిత్యానాం చేతన శ్చేతనానా మేకో బహూనాం
యో విదధాతి కామాన్ తమాత్మస్థం"

[అనిత్యవస్తువులలో నిత్యుఁడై, చేతనపదార్థములకుఁ జైతన్యమును బ్రసాదించువాఁడై, యనేకరూపములఁ దాల్చియున్నవస్తువులలో నేకరూపుఁడై, సకలజీవులకుఁ గావలసినవి యెల్ల నొసంగుచు, భగవంతుఁడు విశ్వమునం దంతటను వర్తించుచున్నాఁడు.]

ప్రకృతియందును మానవసంఘమునందును జిరకాలానుగతముగా నడచుచున్నధర్మమునే గాక సకలభక్తులును పరమేశ్వరునికల్యాణగుణములనుగూర్చి సాక్ష్య మిచ్చుచున్నారు. తమహృదయములయందు నిశ్చల మైనభక్తివిశ్వాసములతో ధ్యానించుచు, ప్రార్థించుచుండెడు నెల్లజనులకును పరమేశ్వరుఁ డొకప్పుడు తండ్రివలెను, మఱియొకప్పుడు తల్లివలెను, నొకవేళ హితునివలెను, మఱియొకవేళ ప్రియునివలెను, నానారూపములఁ బ్రత్యక్షమయి బుద్ధులను జెప్పుచు, ప్రేమను జిల్కుచు, హితములఁ గఱపుచు, సరససల్లాపముల నలుపుచు విచిత్రగతుల వినోదించుచుండును. ఆహా! యీయద్భుతములన్నియు భక్తులకుఁ దక్క నన్యులను గోచరమగునవి గాకపోయినను, ప్రకృతిధర్మము లెట్లు మాఱక శాశ్వతముగా వర్తించుచుండునో, యదేతీరున నవియు జరుగుచుండును. సృష్టిలోనియొకయణువు మఱియొకయణువు నాకర్షించుచున్నట్లు సర్వేశ్వరుఁడును తన పుత్రుల నందఱను దనవైపున కాకర్షించుకొనుటకు పరిపరివిధములఁ బ్రయత్నించుచున్నాఁడు. భగవంతునిస్వభావమునుగూర్చి స్వానుభవమువలన మానవులు వెల్లడించిన విషయముల నెల్ల ఋషిసత్తములసరసవచనములలో బ్రాహ్మమత మిట్లు వర్ణించుచున్నది.

శ్లో॥ సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ ఆనందరూప మమృతం యద్విభాతి
శాన్తం శివ మద్వైతమ్ శుద్ధ మపాపవిద్ధమ్.

[అర్థము:—ఈశ్వరుఁడు సత్స్వరూపుఁడును, జ్ఞానస్వరూపుఁడును, అనంతుఁడును, ఆనందమయుఁడును, అమృతస్వరూపుఁడును, స్వప్రకాశుఁడును, శాంతుఁడును, శివస్వరూపుఁడును, అద్వితీయుఁడును, పరిశుద్ధుఁడును, పాపరహితుఁడు, నై యున్నాఁడు.]

అయినను నీయభిప్రాయము మాఱక యెప్పు డొకేతీరున నుండు నని గాని, యిన్నింటికంటె నున్నతభావములు భగవంతునిగూర్చి మనుష్యునికిఁ గలుగఁ జాల వని గాని బ్రాహ్మమత మెన్నటికిని జెప్ప సాహసింపదు.

రామమోహనునకును పూర్వాచారపరాయణులకును తీవ్రమైనకక్షలు ప్రబలియున్నయీకాలమునందే రామమోహనుఁడు బ్రహ్మసమాజమును స్థాపించి కొందఱిసంరక్షకులస్వాధీనము చేసి యైరోపాసందర్శనార్థమై వెడలెను. అనంతరము దానిని ద్వారకనాథటాగోరు కాశీనాథమున్షీ మథురనాథమల్లికుఁడు ననుమువ్వురును జరపుచుండిరి. ఇంతకుమున్నె రామమోహనుఁడు 1825వ సంవత్సరమున ననఁగా బ్రహ్మసమాజమును స్థాపించుటకుఁ బూర్వమే యాస్తికసిద్ధాంతముల బోధించుటకై యొకవేదాంతకళాశాలను స్థాపించెను. జనులయం దప్పుడు ప్రబలియున్నవిగ్రహారాధనను మూఢత్వమును పోనడపఁ దగినసాధనములు వేదాంతమునందుఁ జక్కఁగ విశదీకరింపఁబడియుండుటఁ గాంచి యాతఁ డాపాఠశాలను స్థాపించెను. ఇది బ్రహ్మసమాజము స్థాపింపఁబడినపిదప నంతరించిపోయెను.

ఏకేశ్వరోపాసనాలయమును హిందూదేశమున నెలకొల్పుటయే రామమోహనుఁడు తనకుఁ బరమావధిగ నెంచికొనెను గావున, నాతఁడు దనమనోరథసిద్ధికై తనజీవితకాలము నంతయు వినియోగపఱచెను. సర్వసమ్మతమైనమతముపై నాతని కభిమానము మెండు. కలకత్తావీధులయందు విగ్రహముల నూరేగించుచుఁ గొనిపోవునప్పుఁ డాతని మిత్రులెవరైన నావిషయము నాతనికి స్మరణకుఁ దెచ్చినయెడల నాతఁడు తననేత్రములనుండి దుఃఖాశ్రువుల జలజల రాల్చుచు, "సోదరులారా! మనది సర్వసమ్మతమైన మతము. విగ్రహారాధనకంటె మిగుల నుత్కృష్ట మయినది" యని నుడువుచుండును. సంరక్షకపత్రమున నాతఁ డానూతనమందిర మన్నితెగలవారికిని సత్యస్వరూపుఁ డయిన యేకేశ్వరు నారాధించుటకు సర్వసామాన్యస్థలముగా నుండవలెనని యుద్దేశించి యుండెను. దాని ననుభవమునకుఁ దెచ్చుట కాతఁడు క్రైస్తవమహమ్మదీయబాలుర నచ్చటికిఁ దీసికొని వచ్చి యాస్తికగీతములఁ బాడించి యాస్తికమతధర్మముల బోధించుచుండెను. రామమోహనుఁడు 1820వ సంవత్సరము మొదలు 1830వ సంవత్సరమువఱకు వివిధాంశములపై వేలువేలుగ్రంథములఁ బ్రచురించెను.

## రామమోహనుఁడు ప్రచురించినగ్రంథములు.

1821 సం. క్రైస్తవులకు ద్వితీయవిన్నపమును, బ్రాహ్మణపత్రికయొక్క మూఁడు భాగములును, సంవాదకౌముది యను బెంగాలీవార్తాపత్రికను ప్రచురించెను.

1822 "మీరటు-ఉల్-అక్బరు" అను నురుదూపత్రికను, ప్రాచీనస్త్రీస్వాతంత్ర్యములను గూర్చి యొకకరపత్రమును, 'నాలుగుప్రశ్నల కుత్తరము' అను బెంగాలీ గ్రంథమును రచించెను.

1823 'క్రైస్తవులకు కడపటివిన్నపమును' ముద్రాయంత్రస్వాతంత్ర్యమును గూర్చి యింగ్లాండురాజున కొకవిన్నపమును, క్రైస్తవవాదనల గూర్చి 'రామదాసు' అను పేరఁ గొన్నిపత్రికలను, బ్రాహ్మణపత్రికయొక్క నాల్గగసంచికను, ఆంగ్లేయవిద్యావిషయమై అమహర్స్టుప్రభువున కొకయుత్తరమును, 'వినయ సూచన' లనుకరపత్రమును, 'పథ్యప్రధానము' లేక రోగుల కౌషధ మను బెంగాలీగ్రంథమును రచించెను.

1824 'హిందూదేశమున క్రైస్తవమతమునకుఁ గలయాశయములు' అనువిషయము గూర్చి హేరుదొర కొకయుత్తరమును, దక్షిణహిందూదేశములో దుర్భిక్ష పీడితు లగుస్వదేశీయులకొఱ కొకవిన్నపము' అనుదానిని ప్రచురించెను.

1825 'ఆరాధనయొక్క వివిధమార్గములు' అనుపుస్తకమును ప్రచురించెను.

1826 'ఈశ్వరభక్తి గలగృహస్థునిధర్మములు' అను బెంగాలీగ్రంథమును, కాయస్థునితో జరపినవాదనను, ఆంగ్లేయభాషలో బెంగాలీవ్యాకరణమును వ్రాసెను.

1827 'గాయత్ర్యాత్మక మైనయీశ్వరోపాసనము' అనుసంస్కృతగ్రంథమును, దానికే యాంగ్లేయభాషలో భాషాంతరీకరణమును, వర్ణముల ఖండించుచు గీర్వాణభాషయం దొకగ్రంథమును "ప్రశ్న కొకహైందవునిప్రత్యుత్తరము" అనుకరపత్రమును ప్రచురించెను.

1828 ఈశ్వరోపాసనావిధానమును, కొన్నిగీతములను ప్రచురించెను.

1829 "పవిత్రప్రమాణాధారము గలమతోపదేశములు" అనుగ్రంథమును ఆంగ్లేయ గీర్వాణభాషలలోను, "అనుష్ఠానము" అనుగ్రంథమును బెంగాలీభాషలోను, సహగమనమును గూర్చి యొకవిన్నపమును వ్రాసెను.

1830 ఒక బెంగాలీకరపత్రమును, బెంగాలీవ్యాకరణమును, బ్రహ్మసమాజసంరక్షక పత్రమును, సహగమనమును మాన్పినందునకు విలియము బెంటికుప్రభువు నభి నందించుచు నొకయుపన్యాసమును, వితంతువివాహఖండనమును గూర్చి హేతు

వాదనమును 'హిందువులపితార్జితద్రవ్యాధీనము'ను గూర్చి యాంగ్లేయభాష లో నొకగ్రంథమును వ్రాసెను.

రామమోహనుఁడు తనప్రతికక్షులతో తీవ్ర మగునిట్టివాదనలు జరపుచున్న యా కాలములో నిన్నియుత్కృష్టగ్రంథముల ననేకభాషలలో రచించుట యెంతయు నాశ్చర్యకరము. రామమోహనుఁడు గ్రంథరచనము మాత్రమే గాక యాకాలమునం దనేకమైనయద్భుతకార్యములఁ గూడ గావించుచుండెను. అందు మొదటిది సంఘసంస్కరణము.

ఆకాలమున వంగదేశమున నారీమణులస్థితిగతు లెట్లుండెనో యింతదనుక సూచించి యుంటిమి. స్త్రీలు మిక్కిలి నీచ మైనబానిసలుగఁ జూడఁబడుచుండిరి. పురుషులు తమభార్యలు గుణవంతురాండ్రు యవ్వనవంతురాండ్రు నయ్యును, వారు తమయాగ్రహమునకుఁ బాత్రురాం డ్రయినయెడల వారిని విడనాడి మఱియొకభార్యను వివాహ మాడుచుండిరి. ఈదుస్థితికిఁ బాల్పడినయబలలను న్యాయచట్ట మేవిధమునను రక్షించుట లేదు. కావున నప్పుడె గాక యిప్పుడును కుటుంబమున స్త్రీలస్థితి మిక్కిలి భయంకరముగనే యున్నది. వివాహ మయి భర్త సజీవుఁ డై యున్నపుడే స్త్రీలస్థితి యింతభయంకరముగా నుండ, విధివశముచే భర్తృవియోగముఁ జెంది వైధవ్య మనుభవించుస్త్రీల స్థితి మఱి యెంత భయంకరముగ నుండునో వేఱుగఁ జెప్ప నవసరము లేదు. 1828వ సంవత్సరమున ననఁగా బ్రహ్మసభ స్థాపింపఁబడినసంవత్సరమున గలకత్తాలోను తత్ప్రాంతమునందును 309 మంది వితంతువులు బ్రతికియుండగనె మృతి నొందినతమభర్తలతోఁ గూడ కాల్చివేయఁబడి రని చెప్పుటయే స్త్రీలస్థితి యెంత భయంకరముగ నుండెనో తెలియఁ జేయుటకుఁ జాలి యున్నది. నారీమణులదురవస్థయు వా రనుభవించుచుండినబానిసత్వమును దయార్ద్రహృదయుఁ డగురామమోహనిమనస్సును గరగించె ననుట యొక వింత గాదు.

## రామమోహనుఁడు సహగమనమును మాన్ప శపథము పట్టుట.

రామమోహనుఁడు స్త్రీలవిద్యావిషయమునను వారిహక్కులవిషయమునను విస్తారముగాఁ దనగ్రంథములమూలమునను నిరంతరపరిశ్రమవలనను పాటుబడుచుండెను. 1811వ సంవత్సరమున నాతఁడు రంగపూరునం దుండునపుడె సోదరుఁ డయిన జగన్మోహనుఁడు కాలధర్మము నొందఁగా, నాతనిభార్యలలో సద్గుణసంపన్నురా లగునొకర్తు తనభర్త

తోఁ గూడ సహగమనము చేయఁబడెను. రామమోహనుఁ డీభయంకరదుర్మరణవార్తను కర్ణకఠోరముగా విననప్పు డాతనిహృదయము నీరై చెప్పరానివిచారమునకు లోనై యత్యంతదారుణమును ఘోరమును నైనయీరాక్షసాచారమును నిర్మూలనము చేసి నారీరత్నముల నుద్ధరింపఁ గృతనిశ్చయుఁ డై తనయంతరంగమున శపథముఁ బట్టెను. నాటనుండి రేయింబవ ళ్ళాతఁడు తదేకధ్యానమున నీదురాచారమును మాన్పుటకై యెడతెగక పాటుపడుచుండెను. కలకత్తాలోఁ దాను స్థిరనివాసము నేర్పరచుకొన్నపిదప మతసంస్కరణముతోఁ బాటు సహగమనఖండనమును గూడ నినుమడించినయుత్సాహముతోను పట్టుదలతోను గడకు దానిని రూపు మాపుటకై న్యాయచట్టము పుట్టువఱకును బాటుపడి యెట్టకేలకు సఫలమనోరథుఁ డయ్యెను.

## సహగమనమును మాన్పుటకై ప్రభుత్వమువారు చేసినప్రయత్నములు.

1789వ సంవత్సరమున బీహారురాజధానియందలిషహబాదున్యాయాధ్యక్షుఁడు తన యధికారమునకు లోఁబడినదేశమున సహగమనము చేయుట కీయకొన లేదు. ఈవిషయము నప్పటిరాజప్రతినిధి యయినకారనువాలిసుప్రభువునకుఁ దెలియఁ జేసినప్పు డతఁడు హిందువులమతవిషయమై తా నేమియు జోక్యము గలుగఁ జేసికొన ననెను. అనంతరము పదునారుసంవత్సరములకు ననఁగా 1805వ సంవత్సరమున మఱియొకస్థలమునుండి మఱియొకన్యాయాధ్యక్షుఁ డీదురాచారమును మాన్ప ననుజ్ఞ యొసంగవలసిన దని ప్రభుత్వమువారికి విన్నవించెను. అంతట నప్పుడు రాజప్రతినిధిగా నుండిన వెలస్లేప్రభువు సహగమనమును గూర్చి హిందూశాస్త్రము లేమి చెప్పుచున్నవో తెలియఁ జేయుటకును దానివిషయ మైనసంగతుల నన్నిఁటిని కనుఁగొనుటకును నొకరిని నియమించి తన్మూలమున నిజస్థితిని దెలిసికొనెను గాని యావిషయమై యేమియుఁ గృషి జేయలేకపోయెను. 1812వ సంవత్సరమున మఱియొకన్యాయాధ్యక్షుఁ డప్పటిగవర్నరుజనరల్ అయిన మాయిర్ ప్రభువునకు సహగమనమును గూర్చి తెలియఁ జేసెను. అంత నాప్రభువు 1813వ సంవత్సరమున సహగమనమును మాన్పఁ గొన్నిశాసనములఁ జేసెను. 1815 మొదలు 1818వ సంవత్సరమువఱకు దేశమునం దంతట 2365 వితంతువులు తమమృతభర్తలతోఁ గలిపి కాల్చివేయబడి రని తెలియవచ్చినది. అందు 1528 మంది కలకత్తాయందును తత్సమీపగ్రామములయందును నివసించువా రై యుండిరి.

# విజ్ఞాపనము

ఆంధ్రభాషాభిమానులారా ! గుణగ్రహణపారీణులారా !

ఆంధ్రదేశమునందు వారపత్రికలేమి, మాసపత్రికలేమి లెక్కకు నిరువదిం మించకుండ నడుపఁబడుచున్నయవి. వాటిలో గొన్ని ఆయాపత్రికాధిపతుల మతముననుసరించియు, యుద్దేశములననుసరించియు నడుపబడుచున్నవిగాని సకలజనుల కుపయోగించునట్లును, స్త్రీపురుషులకేకపత్రికయందు గ్రహింపఁదగిన నీతిని గలిగియుండునట్లును నడుపఁబడుట లేదని మాయభిప్రాయము.

మాయాకాశవాణి బుక్కుసైజున 48 పేజీలుగలదానిని మాసపత్రికగా ప్రకటింపుచుంటిమి. ఇందొకప్రహసనము, ఒకనవల, ఒకనాటకము, చక్కనిచిన్న చిత్రకథ, స్త్రీపురుషుల కుపయుక్తంబగునట్లు పతివ్రతలు మున్నగువారిచరిత్ర యొకటి, అప్పుడప్పుడు గౌర్నరుగారి సభయందును, ఇండియాగౌర్నమెంటు సభయందు జరుగు రాజకీయచర్చలు మొదలగు తదితర రాజ్యాంగవిషయములును, మరికొన్ని విచిత్రగాథలను, చక్కని చిత్రపద్యములు ఆనెలపంచాంగము (అనగా తిథివారనక్షత్రవర్జ్యములును పర్వపండుగదినములను తెలుపునది) ప్రతి నెలయందు ప్రకటించుచుందుము.

ఈమాదిరి మాయాకాశవాణి వెలువడి సకలజనరంజకమై, స్త్రీపురుషుల కుపయోగించునట్లుండి చాలమందిచే పోషింపఁబడగలదని మాయాశయము.

చందా: వరుస పోషకులకు రు 10—0—0 సహాయులకు రు 5—0—0 చందాదారులకు రు 2—8—0 మాత్రమె.

*N. B.* పత్రికమాదిరిని గోరువారు 4 అణాలు పోష్టుబిళ్ళలు కవరలో బంపినయెడల బడయగలరు. వారు చందాదారులుగా నుండునెడల యీ నాలుగుఅణాలుపోను మిగిలిన రు 2—4—0 లుమాత్రమె చందాధనముగ గ్రహించెదము.

రాజమహేంద్రవరము,
27-8-12.

ఇట్లువిధేయులు,
పత్రికాధిపతులు.

# మానవసేవ.

మత సంఘ పరిశ్రమ భాషావిషయములఁ జర్చించు

## సచిత్రమానపత్రిక.

రాజమహేంద్రవరము.

పత్రికాసంపాదకులు — నాళము కృష్ణారావు, సత్యవోలు అప్పారావు.

మ. గరిమన్ స్వర్ణమనేకభూషణములై కన్పట్టుచందంబునన్
బరమాత్ముం డఖిలప్రపంచమయుఁడై భాసిల్లుఁ గావన్ జరా
చరరూపోజ్జ్వలసర్వభూతములకున్ సంప్రీతి గావించుచున్
నిరతిన్ మానవసేవ సర్వజనముల్ నిత్యంబు సేయం దగున్.

భూమండలమున మనభరతఖండము తక్క తక్కిన దేశములెల్ల నాగరికాగ్రగణ్యములై సమస్తసౌఖ్యములతోఁ దులదూగుచు భూలోకస్వర్గములో యన భాసిల్లుచున్నవి. నిన్న మొన్నటివఱకును గన్నులు దెఱవని విదేశీయులు తమగాఢనిద్రనుండి మేల్కాంచి యొక్కపెట్టున మహోన్నతదశ నందుచున్నారు.

అనేకశతాబ్దములకుఁ బూర్వమే లోకపూజ్యు లగుమహర్షులచేతను, జగద్విఖ్యాతయశు లగుచక్రవర్తులచేతను, దేశభక్తు లగుప్రజలచేతను ప్రకాశించుచు సకలలోకగురుపీఠము నధిష్ఠించిన మనభరతవర్షము నేఁడు కళావిహీనమై యధఃపతిత మగుచున్నది.

అశేషశేముషీధురంధరు లగుదేశబంధు లహోరాత్రములు శ్రమపడి సముపార్జించిన జ్యోతిశ్శాస్త్రము గగనకుసుమమైనది. వైద్యశాస్త్రములు మందునకైనఁ గానరాకున్నవి. శిల్పములు స్వల్పములైనవి. చేతిపనులు చేజారిపోయినవి.

అజ్ఞానవ్యాధిగ్రస్తమై ప్రాణమాత్రావశిష్టమై యున్న మనదేశదేహమును సమయసముచితోపాయసిద్ధౌషధసేవనంబున నారోగ్యభాగ్యయుక్తముగఁ జేయక కతిపయకాలముపేక్షించితిమేని యపాయము సంభవించును. కావున మనయార్యసన్మతమును సముద్ధరింపవలయును. మనయాచారముల సంస్కరించుకొనవలయును. సారస్వతము నుజ్జీవింపఁజేయవలయును. ప్రకృతిశాస్త్రముల బలపరచుకొనవలయును.

ఇవ్విధముగ మానవసేవ సేయవలయు ననియె యీ 'మానవసేవను' నెలకొల్పినారము. మానవసేవయె దేశసేవయు, దేశసేవయె యీశ్వరసేవయు, గావున దీనిం జేపట్టి మీపట్టివలెఁ బోషించుభారము మీపయిం బెట్టినారము.

**64** పుటలను గలిగి, చిత్రపటశోభితమై విలసిల్లు నీపత్రిక సర్వజనసులభముగ నుండునట్లు సంవత్సరమునకు రు **3** లు మాత్రమె చందా నేర్పరచినారము. అభిమానులకు రు. **5** లు; పోషకులకు రు. **10** లు; రాజపోషకులయాదరణము వారియనుగ్రహాధీనము.

మానవసేవాకార్యస్థానమునందు వెలకు దొరకు గ్రంథములు.

1. కబీరు.—(ఇందు చరిత్రాంశము వచనముగను ఉపదేశములు పద్యములుగ నుండును.) అత్తిలి సూర్యనారాయణగారిచే రచియింపబడినది. 0—3—0

2. బంగాళాదుంప.—నిడదవోలు వేంకటరావుగారిచే రచియింపబడినది. 0—2—0

3. అగ్గిపెట్టెలయంత్రశాల.—కందుల శ్రీమన్నారాయణగారిచే రచియింపబడినది. 0—4—0

4. లోకపావనశతకము.—(ఇందలిపద్యములు భక్తిరసము నొలికించును) ఆదిపూడి సోమనాథరావుగారిచే రచియింపబడినది. 0—2—0

5. కోటిలింగశతకము.—(ఇది రామలింగేశశతకము ననుసరించి వ్రాయబడినది. ఇందలిపద్యములు నీతిని దేశభక్తిని పురిగొల్పును.) సత్యవోలు అప్పారావుగారిచే రచియింపబడినది. 0—2—0

6. స్త్రీలయెడ మనము గావించు పంచమహాపాతకములు.—నాళము కృష్ణారావుగారిచే రచియింపబడినది. 0—1—0

7. వీరమతి.—(వీరరసప్రధానమైన యేడంకముల నాటకము. ఇందు దేశాభిమానము స్వార్థత్యాగము స్త్రీసాహసము ప్రదర్శింపబడును) మంగిపూడి వేంకటశర్మ, ముట్నూరి వేంకటసుబ్బారాయుడుగార్లచే రచియింపబడినది. 0—10—0

8. భారతీయసందేశము.—(స్వదేశాభిమానమును, విదేశయాత్రవలని ప్రయోజనములను వెల్లడించు నొక భాషణము.) కవుకొండల వేంకటరావుగారిచే రచియింపబడినది. 0—1—6

9. భక్తితరంగిణి.—(ఇందు భగవద్భక్తి, దేశభక్తి, మానవసేవ మున్నగువానిని గూర్చినపద్యములు గలవు.) 0—2—0

## కలరా! కలరా!! కలరా!!!

మాకలరామందులు అనేకమునిసిపాలిటీలవారిచేత పొగడబడియున్నవి. ఈరాజధానిలో నీకలరావ్యాధికై నుపయోగించెడు మందులలో నెల్ల మాకలరామందులు శ్రేష్ఠమైనవని ఖ్యాతివహించెను. మామందులుగలచోట కలరా లేదనియే నమ్మవచ్చును.

| | | | |
|---|---|---|---|
| కర్పూరాద్యర్కిష్టం 6 ఔన్సులబుడ్డి | రు 0—8—0 | 0—12—0 | కలరామందు సెట్టు ఒకటి |
| విషూచిసంజీవని 12 మాత్రలు | 0—4—0 | | |

## మాధవనిదానము

ఇయ్యది అనేకవ్యాఖ్యాతల యభిప్రాయములతోడను, చరకసుశ్రుతవాగ్భటాదుల మతములతోడను వ్రాయబడినది. వైద్యులసహాయము లేకయే సులభముగ వ్యాధులను గుర్తించునటుల జేయుటయందు దీనిని మించిన గ్రంథ మింకొక్కటి లేదు.

వెల పోస్టేజిఖర్చులుగాక రు 3—0—0

## పథ్యాపథ్యము

ఇయ్యది ప్రతివ్యాధులయందును సేవింపదగిన ఆహారములు, ఔషధములు మున్నగువాని, విడువవలసిన ఆహారౌషధాదులను వేర్వేరుగ దెల్పునుగాన దీనికి పథ్యాపథ్యమని పేరు కలిగెను. ఇది ప్రతికుటుంబమున ముఖ్యముగా నుండదగినది.

వెల పోష్టుఖర్చులుగాక రు 1—3—0

## ఆయుర్వేదము

ఆయుర్వేదవైద్యము ఏకాలమునుండి ఆరంభమైనదియు, అందు ఏయేవిషయములు గలదియు, వానిభాగములును, అక్కాలమునగల శస్త్రవైద్యముయొక్క అభివృద్ధియు ప్రకృతకాలమున మనభరతఖండమున నాయుర్వేద మెట్లభివృద్ధి యగుచున్నదియు, మందు కెట్లు దెచ్చుకోవలసినదియు నీగ్రంథమున జక్కగ జర్చింపబడియున్నది.

వెల పోష్టుఖర్చుగాక రు 0—4—0

ఆయుర్వేదమార్తాండ భిషఙ్మణి

## పండిత డి. గోపాలాచార్యులు

టెలిగ్రాఫుఅడ్రసు "పండిట్" మదరాసు

ప్రిన్సిపాలు, యస్. కె. పి. డి. ఆయుర్వేదకాలేజి, సీనియర్ ఫిజిషన్ యస్.కె.పి.డి.ఎ.వి.యస్. హాస్పిటల్, మదరాసు ET
ఆయుర్వేదాశ్రమం, 5 ఆచారప్పన్ వీధి జార్జిటవున్ మదరాసు

# ధనార్జనము!

చదువరులారా! ధన మార్జించి స్వతంత్రజీవనము చేయవలయు ననిన యీదిగువ నుదహరించినపరిశ్రమలను నేర్చుకొనుటయే ముఖ్యము. ఈపరిశ్రమలను అత్యల్పమూల్యమునకే మీకు ఉత్తరప్రత్యుత్తరములముగా నేర్పెదను.

| | | | |
|---|---|---|---|
| (1) మలామా | చార్జి | రు | 1—0—0 |
| (2) అగ్గిపుల్లలు చేయుట (రెండురకములు) | | | 1—0—0 |
| (3) అద్దములుచేయుట (Mirrors) | | | 1—0—0 |
| (4) జోళ్లకు మెరుగులు | | | 1—0—0 |
| (5) సిరాలు చేయుట (Inks) | | | 0—8—0 |
| (6) షర్బతులు (Syrrups) | | | 0—4—0 |

## ఫొటోగ్రాఫ్ సామానులు.

నేను అన్నివిధములఫొటోగ్రాఫ్ సామానులును అమ్ముచుందును. అద్దెకు గాని ఖరీదుకు గాని క్యామెరాలు ఇచ్చుచుందును. వలయువారు ఖరీదులు వగైరాలనుగూర్చి వ్రాయవలయును.

## ది "సర్దార్" లివర్ వాచ్.

ది సుపీరియర్ బ్యాలెన్సు "సర్దార్" లివర్ వాచ్ చాలాప్రసిద్ధి కెక్కినజేబుగడియారము. దానిని కొన్నికంపెనీలవారు చార్జీలు గాక రు 19- అమ్ముచున్నారు. నేను పోస్టు, బంగీ, పేరు చెక్కుట, మొదలగుచార్జీలు కలుపుకుని రు 15-లకే ఇచ్చుచున్నాను. వలయువారు నాకు వ్రాయవలయును.

## ది "సుబ్బారావు" పెన్.

ది "సుబ్బారావు" అను ఫౌంటెన్ కలమును అమెరికాలో తయారుచేయించి ధనికులకును సాధారణులకును వీలగు క్రయమునకు నేను అమ్ముచున్నాను. స్వదేశకలములు ఇంతచౌకగా అమ్మబడుచుండుట లేదు గనుక విదేశమునుండి తెప్పించి అమ్ముచున్నాను. ఖరీదు రు 3- వలయువారు నాకు వ్రాయవలయును.

ఆర్. వెంకటసుబ్బారావు

పొటోగ్రాఫరు, అండు కమీషనుఏజంటు.

వావిలివలస, విశాఖపట్టణముజిల్లా.

# పి. సుబ్బరాయి. తంజావూరు

చంద్రామృతరస్:—అన్ని విధములయిన దగ్గులు, క్షయం, ఉబ్బసములను వెంటనే గుణము చూపును. నమ్మకముగ పనిచేయును. ఆకలి వృద్ధిచేయుచు బలము నిచ్చును. డబ్బి 1 కి 1 రూపాయ, వి. పి. చార్జి 6 డబ్బీలవరకు 5 అణాలు ప్రత్యేకము.

శీతభేది రక్తభేదికి మందు:—రక్తభేదులకు శ్రేష్ఠమగు ఔషధము. ఉత్తరవిరేచనములకు వాడవచ్చును. డబ్బి 1కి 1 రూపాయ, వి. పి. చార్జి, ఆరుడబ్బీలకు 5 అణాలు ప్రత్యేకము.

కీళ్లనొప్పితైలం:—ఎటువంటితలనొప్పులకును, వాళ్ళనొప్పి, మెడనొప్పి, ప్రక్కనొప్పులు, చేతులుకాళ్ళ నొప్పులు, మరియు దేహములో కలిగేటటువంటి యేనొప్పులకును ఈమందు సిద్ధౌషధము. రెండు లేక మూడు చుక్కలు రుద్దిన తక్షణం స్వస్థమగును. ఇదిగాక తేలు, మండ్రకప్పలు,విషపురుగులు కరచిన ఈమందును పైచెప్పినప్రకారం కరచినతావున తోమినయెడల సౌఖ్య మగును. సీసా 1కి అణాలు 8, వి. పి. ఖర్చులు ఒకటి మొదలు 6 సీసాలవరకు అణాలు 5 ప్రత్యేకము.

సుకుమారతైల:—దీనిని పురుషచిహ్నమునకు పూసినట్టయితే మొగతనముకల్ల కలిగెడు సర్వనొప్పులు, నరము బెణకడం, వంకర మొదలగునవి పోగొట్టి మొగతనమువల్ల కలిగిన బలహీనములన్నిటిని స్వస్థపరచగలదు. వెల సీసా 1కి రూపాయ, 1, వి.పి. చార్జి ఒకటి మొదలు 6 సీసాలవరకు 5 అణాలు ప్రత్యేకము.

ఏలికపాము మందు:—పేగులోనుండు యెటువంటికల్మషములను బయలుపరచి ఏలుకపాములవలన గలుగు యావత్తుబాధలును నివారణచేయును. దేహారోగ్యము నిచ్చును ఏలుకపాములు కడుపులోనుండి అడుగు కడుపు బరువు ఆకలిబాధ అపరిమితమైన ఆకలివలె తోచుట, భోజనం చేసినవెనుక కడుపునొప్పి, విరోచనం కావడం, నోరుదుర్గంధం వాంతి, అరోచనంగా యుండుట, జ్వరం, తలనొప్పి, ముక్కులోను ఆసనములోదురద, నోటిలో చేపునట్టినీరు, నాలుక యెండిపోవుట, కొంతసమయం జలభాధచిక్కు, కొంత సమయం జలబాధవిరోచనం కావడం, గర్భములో కల్మషంచే కలుగు నొప్పులు, ఏలుకపాములవలన గలుగునటువంటినొప్పులు సర్వమునకు యీమందు గుణపరచును. వెల సీసా 1కి అణాలు 10. 1 మొదలు 12 సీసాలవరకు పంపడమునకు వి. పి. ఖర్చు అణాలు 5 ప్రత్యేకము.

# ఫలపుష్పసుగంధద్రవ్యములు.

నానావిధము లైనవృక్షములు, వానివిత్తనములు, అంటుమామిడి, మొదలగుసకల జాతులపండ్లచెట్లు, పండ్లు, యితరఅలంకారము లైనపుష్పదినుసులచెట్లు, వానివిత్తనములు, పుష్పములు, ఇంగ్లీషు ఇండియన్ కూరగాయలు, వానివిత్తనములు, మరియు, అగరవత్తులు, బిళ్లలు, అత్తరు, మొదలైనసుగంధద్రవ్యములు, మాకంపెనీయందు విక్రయమునకు సిద్ధముగా నున్నవి. వలయువారు వి. పి. పోస్టుద్వారా గాని రైలువేద్వారా గాని తెప్పించుకొనవచ్చును. మావద్ద దొరకు పైన వివరించినవానిని గాని, మరియేయితరవస్తువులు గాని విశదముగ తెలిసికొనఁ గోరువారు మా కేటలాగునకు వ్రాసినయెడల నుచితముగా పంపుదుము. వలయువారు ఈక్రిందిచిరునామాకు వ్రాసి బడయగలరు.

| | | | |
|---|---|---|---|
| గుర్రం మసాలా ఆకు విత్తనము | హా 1 కి | రు | 1—8—0 |
| నరాక కనువు విత్తనము | ,, | ,, | 1—8—0 |
| క్యాసరాక విత్తనము | ,, | ,, | 1—8—0 |
| ఇంగ్లీషు కూరగాయల విత్తనము | ప్యాకెట్లు 12 కి | ,, | 2—0—0 |
| ఇండియన్ కూరగాయల విత్తనము | ,, ,, | ,, | 2—0—0 |
| పుష్పముల విత్తనములు | ,, ,, | ,, | 1—0—0 |

తపాలా ఖర్చులు కొనువారు భరించవలెను.

టి. యన్. గిరియప్ప. అండుసన్.

లాలుభాగ్ రోడ్డు

బెంగుళూరు.

# విజ్ఞానచంద్రికాగ్రంథమాల.

ఈ పేరుతో సంవత్సరమునకు నాలుగు వచనగ్రంథములు ప్రకటింపబడును. ఇంగ్లీషు రానివారికిని ఆభాషలలోగల జ్ఞానమును తెలుగుమాటలమున నేర్పుటయే యీగ్రంథమాల యుద్దేశము. ఇది మాసపత్రిక కాదు.

ఇందు దేశచరిత్రలు, ప్రకృతిశాస్త్రములు, చరిత్రవిషయక నవలలు, మహాపురుషుల జీవితములు, ఇంగ్లీషులోని ఉద్గ్రంథముల భాషాంతరీకరణములు మాత్రము ప్రచురింపబడును. కావ్యనాటకాదు లిం దుండవు.

## ఇదివరకు ప్రకటింపబడిన గ్రంథములు.

| పేరు | చందాదారులకు | ఇతరులకు |
|---|---|---|
| 1. అబ్రహాములింకను | 0 8 0 | 0 12 0 |
| 2. హిందూమహాయుగము (Hindu Period) | 0 11 0 | 1 0 0 |
| 3. జీవశాస్త్రము (Biology) | 1 0 0 | 1 8 0 |
| 4. రాణీసంయుక్త [అద్భుతనవల] | 0 9 0 | 0 12 0 |
| 5. మహమ్మదీయమహాయుగము | 1 2 0 | 1 8 0 |
| 6. పదార్థవిజ్ఞానశాస్త్రము (Physics) | 0 14 0 | 1 5 0 |
| 7. రసాయన శాస్త్రము (Chemistry) | 0 13 0 | 1 4 0 |
| 8. ఆంధ్రులచరిత్ర | 1 0 0 | 1 4 0 |
| 9. విమలాదేవి [విచిత్రమైన నవల] | 0 12 0 | 1 2 0 |
| 10. కలరా | 0 4 0 | 0 6 0 |
| 11, 12, 13. ప్రకృతిశాస్త్రముల ప్రథమపాఠము | 1 2 0 | 1 10 0 |

**N B:**—ఈపైవెలలలో శాశ్వతపు చందాదారులు పోస్టేజీ నియ్యనక్కరలేదు. ఇతరులు పోస్టేజిభరించవలెను. శాశ్వతపు చందాదారులనగా మేము ప్రచురించు గ్రంథములన్నియు కొనుటకు నొప్పుకొనువారు. అట్టివారికి 100 పేజీలకు 0 4 0 ల చొప్పున వెలకట్టి ప్రతిపుస్తకము వి. పి. గాపంపి సొమ్ము వసూలుచేసుకొనబడును. వెనుకటిగ్రంథములన్నియు గొనువారు 0 4 0 లు, ముందుప్రచురింపనవిమాత్రము గొనువారు 1 0 0 ప్రవేశరుసుముక్రింద చెల్లించవలెను. మాగ్రంథములన్నియు చక్కని క్యాలికోతో బైండుచేయబడి పెక్కు బొమ్మలతో ముద్దులు మూటగట్టుచుండును.

ఆ. లక్ష్మీపతి బి. ఎ. ఎం. బి. సి. ఎం.

మేనేజరు, విజ్ఞానచంద్రిక, చింతాద్రిపేట, మదరాసు.

# ఆంధ్రప్రచారిణీ గ్రంథనిలయము

నిడదవోలు, కృష్ణాజిల్లా

ఇందు చరిత్రబోధకములు, మనోహరకథాకల్పితములు నగునవలలు కాలీకో బైండు చేయింపఁబడి రెండుమాసముల కొక్కొక్కటిగ వెలువడుచుండును. ఆంధ్రభాషాభివృద్ధి కీనవలలు ప్రథమసోపానము లని చెప్పవచ్చును. ఇందు శాశ్వతచందాదారులుగా చేరువారి కీగ్రంథములు డెమ్మీసైజున 100 పేజీలకు పోస్టేజిసహా రు 0 6 0 చొ॥ పంపఁబడుచుండును. సామాన్యముగా నవల 1కి రు 1 0 0 వెలకు మించి యుండదు. ఇతరుల కీగ్రంథములు పోస్టేజి గాక 100 పేజీలకు రు 0 8 0 చొ॥ నీయబడును. శాశ్వతచందాదారులు అడ్మిషన్ ఫీజుక్రింద రు 0 2 0లు మాత్రము చెల్లింపవలయును.

**N B:**—ఈగ్రంథమాలిక కైదుగురుచందాదారులను చేర్చినవారి కిందు వెలువడిన గ్రంథములలో వారు కోరిననవల బహుమానముగా నీయబడును..

## ఇందు వెలువడిననవలలు

| | చందాదార్లకు | ఇతరులకు |
|---|---|---|
| దుర్గేశనందని | 0 12 0 | 1 0 0 |
| వసుమతీవసంతము | 1 0 0 | 1 8 0 |
| లలితచంద్రహాసము | 0 10 0 | 0 14 0 |
| మృణ్మయి | 1 0 0 | 1 8 0 |
| సీతారామ | 1 0 0 | 1 8 0 |
| నూర్జహాను | 1 0 0 | 1 8 0 |
| రాధారాణి | 0 4 0 | 0 4 0 |
| యుగళాంగుళీయకము | 0 3 0 | 0 3 0 |

వలయువారు

సెక్రటరీ, ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయము

నిడదవోలు, కృష్ణాజిల్లా

అని వ్రాయవలయును.

# మనోరంజని

## మాసపత్రిక.

ఉ॥ మంజులవాక్యసంచయస ♦ మంజసమై లతనీతిసత్కథా
మంజరియై సుబోధనస ♦ మంచితమై బుధలోకసన్మనో
రంజకమై సమస్తమత ♦ రాజసమాదరణీయమై "మనో
రంజని" మాసపత్రిక క ♦ రంబు తిరంబుగ ఖ్యాతిఁ జెందుతన్॥

ఇయ్యది ప్రతిమాసమున 15 వ తేదిని కాకినాడపురంబు నుండి వెలువడుచుండును. ఇందు నీతికథలు, దేశచరిత్రలు, వివిధశాస్త్ర కృషి సాంఘిక జ్ఞానవిషయములు, మృదుమధురశైలితో వ్రాయఁబడు చుండును. ముఖ్యమైన దేశసమాచారములు ప్రకటింపఁబడును. మంచి మంచి యముద్రితగ్రంథము లిందుఁ బ్రచురింపఁబడుచుండును. విద్యార్థులకు భాషాపరిజ్ఞానదాయకము. స్త్రీలకు నీతిబోధకము. భక్తులకు విజ్ఞానజనకము. వర్తకులు, వ్యవసాయదారులు మున్నగువారి కైహిక వ్యాపారసాధనము. వేయేల సకలజనోపయోగమై సర్వమతసమ్మతమైన యీమనోరంజని సకలజన మనోరంజని యగుటకు సందియము లేదు. అన్ని తరగతుల వారలు పొందగలుగునట్లు సంవత్సరమునకు రు 2 లు మాత్రము చందా యేర్పఱుపఁబడెను.

మహాత్ముల జీవితచారిత్రములును వారి చిత్రపటములు నవలలు ప్రబంధములు మొదలగు పుస్తకములు ఇంతటినుండి యిందు వెలువడు చుండును.

పత్రికను మాదిరిగఁ జూడఁదలచినవారును చందాదారులుగాఁ గోరువారును పత్రికాధిపతులకు వ్రాసికొనవలెను.

కాళ్ళకూరి నారాయణరావు.
సంపాదకుడు.

జి. వెంకన్న బ్రదర్సు,
పత్రికాధిపతులు,
కాకినాడటవున్.

# ఆంధ్రభాషాభివర్ధనీసంఘము

## —మచిలీపట్టణము—

ఈసంఘముచేఁ బ్రచురింపఁబడు గ్రంథములన్నియుఁ గొనుటకు నొప్పుకొనువారు శాశ్వతచందాదారులుగా నెంచఁబడుదురు. వారికి మాచేఁ బ్రచురింపఁబడు గ్రంథము లన్నియు నూరుపుటలకు 0—4—0 చొ॥ నీయఁబడును. ప్రవేశరుసుము నాలుగు అణాలు మాత్రము చెల్లించవలెను. ఇతరులకు నూరుపేజీలకు 0—6—0 చొప్పున నీయఁబడును.

### —*ఈసంఘమువారిచేఁ బ్రకటితమైన గ్రంథములు*—

| | చందాదారులకు | ఇతరులకు |
|---|---|---|
| 1. భారతధర్మదర్శనము | రు 0 1 6 | 0 2 0 |
| 2. అక్బరుచరిత్ర 128 పుటలు | 0 4 0 | 0 6 0 |
| 3. పీష్వానారాయరావు | 0 1 6 | 0 2 0 |
| 4. వివేకానందస్వామిజీవితము 157 పుటలు | 0 6 0 | 0 9 0 |
| 5. సిక్కులచరిత్ర 256 పుటలు | 0 10 0 | 0 15 0 |
| 6. విద్యాసాగరునిచరిత్ర 150 పుటలు | 0 6 0 | 0 9 0 |
| 7. రామమోహనరాయలచరిత్ర 200 పుటలు | 0 8 0 | 0 12 0 |
| 8. స్వాతంత్ర్యదర్శనము కాలికోబైండు | 0 7 0 | 0 12 0 |
| 9. మహారాష్ట్రచరిత్ర 500 పుటలు | 1 4 0 | 1 14 0 |
| 10. ఆంగ్లేయరాజ్యాంగనిర్మాణచరిత్ర 200 పుటలు | 0 12 0 | 1 4 0 |
| 11. ఆరోగ్యశాస్త్రము 265 పుటలు | 0 10 0 | 1 4 0 |
| 12. అశోకచరిత్రము 330 పుటలు | 0 13 0 | 1 4 0 |

పునర్ముద్రితములోనున్న గ్రంథములు.

నెం. 2, 4, 5, 6 ర్లు గ్రంథములు.

ముద్రణములోనున్న గ్రంథములు.

1. పశుశాస్త్రము. 2. ప్రభావతి (నవల.) 3. జ్యోతిశ్శాస్త్రము. 4 చీనాచరిత్ర.

వలయువారు—మేనేజరు,
ఆంధ్రభాషాభివర్ధనీసంఘము,
మచిలీపట్టణము.

# భారతమాత

ఇది చక్కని వార్తాపత్త్రిక. వ్యాసములు ఆంగ్లేయభాషలో గడుతక్కువగను ఆంధ్రభాషలో నెక్కువగను వ్రాసి ప్రతిబుధవారము విజయనగరమున ప్రచురింపఁబడును. రాజకీయ కృషి వాణిజ్య మతసాంఘికాదివిషయములు గలిగియుండును. చందా సంవత్సరమునకు పోష్టుఖర్చులు సహా రు 3—0—0 లు.

## ప్రకటన పద్ధతులు.

(తెలుగు ఇంగ్లీషు ఓఢ్రభాషలో దేనియందైన ప్రకటింపబడును.)

| | | | |
|---|---|---|---|
| 1 | కాలం | సం. 1కి | రు 80—0—0 |
| ½ | ...... | ...... | 45—0—0 |
| ¼ | ...... | ...... | 25—0—0 |

కంటాక్టు రేట్లు మాకువ్రాసిన తెలుపుదుము.

మాభారతమాతా కార్యస్థానమునందలి ముద్రాయంత్రమున శుభలేఖలు, కవులు, కదపాలు, రశీదులు, పుస్తకములు మొదలగునవి అతిస్వల్పధరలకు ముద్రింపఁబడును.

భారతమాతాకార్యస్థానము,
విజయనగరము.

మేనేజరు
(భారతమాత.)

# సువర్ణలేఖ

తణుకు, కృష్ణాజిల్లా.

(ఎడిటరు. డి. వి. రమణారావు పంతులుగారు)

ఇదియొక యాంధ్రవారపత్త్రిక. ప్రతిమంగళవారమును వెలువడును. ఇందు స్వదేశవార్తలు విదేశవార్తలు, మతసాంఘిక, రాజకీయ, వైషిజ్య, విద్యావిషయములు, ప్రహసనములు, వ్యాసములు, స్త్రీలవార్తలు, వింతలు, చిత్రకథలు, మొదలగునవి వ్రాయబడుచుండును.

| | | |
|---|---|---|
| చందా సంవత్సరమునకు పోస్టేజీసహా | | 2—8—0 |
| అర్ధసంవత్సరమునకు | ... ... | 1—8—0 |
| మూడునెలలకు | ... ... | 1—0—0 |

ప్రకటనలు బంపువారికి ప్రకటనరేట్లు మిక్కిలి చవుకగా నుండును.

వలయువారిట్లు వ్రాయవలెను.

వే॥ శేషగిరిరావు, మేనేజరు.

శాంపిల్ కాపీ రు. 0—2—0 పోష్టుచీట్లు పంపినయెడల పంపఁబడును.

# తెలుగు లా జర్నల్

మచిలీపట్నము. మాసపత్రిక. కృష్ణాజిల్లా.

కృష్ణాజిల్లా బందరులో ప్లీడరు తురగా పురుషోత్తం పంతులుగారిచే వ్రాయబడి ప్రచురింపఁబడుచున్నది. ఇందులో లావర్తమానములు నూతనముగా ప్యాసుచేయఁబడు చట్టములు, అన్ని హైకోర్టులయొక్కయు, శివిల్ క్రిమినల్ తీర్పుల సంగ్రహములున్ను, ప్రీవీకౌన్సిల్ తీర్పులును, చట్టనిర్మాణసభలలో చర్చలును, ప్రచురింపఁబడును. దీనిని చదువువారలకు వ్యవహారికజ్ఞానము చక్కగా కలుగును. యీపత్రిక ఇంగ్లీషుభాష తెలియని ప్లీడరుగుమస్తాలకును, ప్రైవేటువకీళ్ళకును, గ్రామఉద్యోగస్థులకును, వర్తకులకును, తదితరులకును చాలా ఉపయోగముగ నుండును.

| | | |
|---|---|---|
| సంవత్సరము 1 కి రు | 2—0—0 | జనేవరు లగాయతు జూను ఆఖరుకు. |
| అర్ధసంవత్సరమునకు | 1—12—0 | జూలై లగాయతు డిశంబరు ఆఖరుకు. |
| విడిపత్రిక | 0—5—0 | |

సంవత్సరములో యెప్పుడైనను చందాదార్లుగా చేరవచ్చును. అట్టివారికి సంవత్సరమునకు చందాదార్లయినయెడల ఆసంవత్సరపు అన్ని పత్రికలున్ను అర్ధసంవత్సరపు చందాదార్లయినయెడల ఆయా అర్ధసంవత్సరపు పత్రికలున్ను వి. పి. గా పంపబడి చందాధనము ముందుగా వసూలుచేయబడును. చందాధనము ముట్టినపిదప వరుసపత్రికలు పంపబడును.

ప్రకటనలను బంపువారు ప్రకటన ఖర్చులను ముందుగా పంపనియెడల ముద్రింపబడ నేరవు.

ప్రకటన రేట్లు—పేజీకి సం॥కు రు 60 లు; ఆరునెలలకు రు 30 లు; మూడునెలలకు రు 20 లు. అర, పావు పేజీలకు ఆయా రేట్లవంతున దామాషాయిగా చార్జీ వసూలుచేయబడును.

తురగా పురుషోత్తంపంతులు, ప్లీడరు అండ్ యెడిటర్

తెలుగు లా జర్నల్ ఆఫీసు, మచిలీపట్నం. కృష్ణాజిల్లా.

సంపూర్ణయెరువు ఉపయోగించుటకు. అవసరమైన చోట్ల అది 1 ఏకరాకు 5 ండ్రెడ్వైట్లువంతున ఉపయోగించబడుచున్నది. దీని వెల రూ 17—8—0 లు వును ఒకసారి ఉపయోగించినచో దానిఫలమును మూడేండ్లు పొందవచ్చును. గాన, కుగాను సాలుకు 1 ఏకరాకు సుమారు 6 రూపాయలుమాత్రమే కర్చు పెట్టి గును.

సూపర్ ఫ్యాస్ఫేట్ మాత్రము కావలసినప్పుడు అది 1 ఏకరాకు 2 మొదలు 3 హండ్రెడ్వైట్లువరకు కావలసియుండును. ఉప్పుగల భూమికి అర్డినెరి సూపర్ ఫాస్ఫేట్ 2 హండ్రెడ్వైట్లును, ఉప్పులేనిభూమికి బేసిక్ సూప్యర్ ఫ్యాస్ఫేటు 3 హండ్రెడ్వైట్లును, ఉపయోగించినతోడనే, మంచిఫలమువచ్చునట్లు కనిపెట్టబడెను. మొదటితరహాకు 1 ఏకరాకు రూ 7 లును, రెండవతరహాకు 1 ఏకరాకు రు. 9—12 లును, ఖర్చగును. మూడవయేట బాగా ఫలము కనిపించును. కాబట్టి సాలీయానాఖర్చు బహుస్వల్పము.

అన్నివిధముల పయిరులకు మేము యెరువులను తయారుచేయుచున్నాము. (పైన పేర్కొనబడిన మా "సయన్టిఫిక్ మెన్యూరింగు" కరపత్రములనుదయచేసి చూడుడు.)

మదార్సు,
1911—వ సం॥ ఫిబ్రేవరి తే 22 ది

ప్యారీ అండు కంపెని,
మేనేజింగుయేజంట్లు.

# దేశమాత.

ఇది చిలకమర్తి లక్ష్మీనరసింహముగారి యాధిపత్యముక్రింద ప్రచురింపబడు వారపత్రిక. ఇందు చక్కని కథలు, హాస్యలతలు, సంఘాభివృద్ధికరములగు వ్యాసములు చరిత్రాంశములు, పరిశ్రామిక విషయములు, నీతిబోధకములగు నుపన్యాసములు, చమత్కారములయిన కథలు, గవర్నరుగారియొక్కయు గవర్నరు జనరలుగారియొక్కయు ఆలోచనసభలో జరుగుచర్చలు, ఏర్పడుశాసనములు, పార్లమెంటు మహాసభలో జరుగుచర్చలు, విదేశవృత్తాంతములు స్వదేశవృత్తాంతములు, ప్రచురింపబడుచుండును. ఈ త్రికలో చర్చింపని విషయములుండవు. ఈపత్రికయొక్కచందా సం॥ రమునకు రు3-0-0 వలసినవారు, పత్రికాధిపతిగారైన మహారాజశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహముగారికి పుండి, అని వ్రాసి తెప్పించుకొనవచ్చును.




అనేకులు ప్రతిసృష్టిని జేయుచున్నారు. పంచభాషి చీటినిజూచి కొనిన మోసముగలుగదు.

వేలసీసాల విక్రియము. లాభించక

సొమ్ముతిరిగి ఇవ్వబడును.

# అమృతాంజనము

అన్ని నొప్పులకు సిద్ధౌషధము.

తలనొప్పులకు, కీళ్ళపోటుకు వాయువు నొప్పులకు, పక్షవాతములకు, బెణుకులకు, వాపులకు, పార్శ్వపునొప్పులకు, తేలుకాటుకు, ఉబ్బులకు, దగ్గుకు, శైత్యమునకు, పుండ్లకు మంచిమందు. వేలమంది దీనిని పొగడి వ్రాయుచున్నారు. ప్రతిగృహమున నుండతగినది వాడిన నిజము తెలియును. వెల సీసా 1 కి 0—8—0 వి. పి. 0—12—0.

గజ్జి, దురద మొదలగు చర్మరోగములు ఈతైలమును నాలుగైదుసారులు రాచినతోడనే నశించును. రాచిన మంటయుండదు. వెంటనే పనిజేయును. వెల డబ్బి 1 కి 0—6—0

దంతచూర్ణము—ఇది సువాసనగలిగి మనోహరముగ నుండును. దీనితో పండ్లను తోముటవలన పండ్లుతెల్లపడును, గట్టిపడును. నెత్తురుకారదు, పండ్లపోటు పోవును. వెల డబ్బి 1కి 0—2—0 వి. పి. 0—6—0

కేశవర్ధని;—సువాసనగలనూనె. తలకట్టును, పెంచును. వెల రు. 1—0—0 గజ్జికి తైలము;—గజ్జికి, చీడకు. మందులు, ప్రకటనలు దొరకుచోటు.— విలియంకంపెని, ఓక్‌లేను, బొంబయి, లేక

అమృతాంజనండిపో, ఫోర్టు, బొంబయి.

# మెస్సర్సు ప్యారీ అండ్ కంపెని

## ది ప్రెసిడెన్సీ మెన్యూర్ వర్క్సు (లిమిటెడ్) మేనేజింగు ఏజంట్లు.

---

పాటిమన్నుకు ప్రత్యామ్నాయములు.

ఇప్పుడు దాదాపుగ అయిపోయిన పాటిమన్నుకు బదులుగ ఉపయోగించతగిన ఎరువుల (పెంట) విషయమై, భూస్వాములును, వరిపంటయందాసక్తి గలవారందరును జాగ్రత్తగ చూడవలెను. ఆయెరువులు మావద్ద దొరకును—

"సయన్టిఫిక్ మెన్యూరింగు" అను మాకరపత్రములలో వివరించియుండు ప్రకారము, పైరుకు సత్తువనిచ్చుటకు ముఖ్యాధారములైన వస్తువులన్నియు మావద్ద దొరకు సంపూర్ణయెరువులలోనే యున్నవి. మావద్ద వరిపైరుకు కావలసిన యెరువులు ఆ పైరుకు మిక్కిలి యనుకూలములైనవి. ఈయెరువులలో పాటిమట్టి సారము నిండియున్నది. కృష్ణ, గోదావరిజిల్లాల పల్లపుభూములకు తగిన యెరువు యిదే. (ఈకరపత్రముల ను, మదరాసు-ఇ-పోష్టు బాక్సు నెం 12 రు గల మాహెడ్డు ఆఫీసుకుగాని, బెజవాడ నిడదవోలు; యీచోట్లలోగల శాఖాఆఫీసులకుగాని, వ్రాసి ఉచితముగ తెప్పించుకొనవచ్చును.)

సాధారణముగా భూములయొక్క రకములు స్వాభావికముగా భేదించియుండును. కాబట్టి, యెరువులను కొనగోరువారు, కొనుటకుపూర్వామే, ఉచితముగ మన్ను పరీక్షించే నిమిత్తము, తమభూములయొక్క మట్టి మచ్చుగ పంపవలెను. మావద్దనుండి యెరువులను కొనగోరువారు, తమభూములకు తగిన యెరువును యేర్పరచుకొనుటలో, వారికి తోడ్పడ తలచియున్నాము గాన, వారు పంపుకొను మచ్చుమట్టిని మేము మాపరిశోధనశాలలో ఉచితముగనే (ఫీజు యేమియు లేకుండా) పరిశోధింతుము. ఇట్లుమచ్చుమట్టిని పరీక్షించుటవలన, ఆయాభూములకు తగిన యెరువు లివియని సలహా యియ్యగలిగియుందుము.

ఈమచ్చుమట్టిని రాణిపేటలోనుండు ప్యారికంపెనివారి చిరునామాకు పంపవలె రువులుకోరువారికి, బెజవాడ నిడదవోలు డిపోలనుండి సప్లయిచేయబడును.

మాకు పంపేమచ్చుమట్టిని పంపేటప్పుడు, జాగ్రతగా, భూమిగుణములను చక్కగ తెలుపగలరీతిని, మట్టినితీసి, విశదముగ తడిసీళ్ళను తెలుపుచు, పంపవలెను. ఒక పొలములో అనేకరకముల భూములుకలిసియుండినయెడల, ప్రతిరకమునుండి మచ్చుమట్టిని తీసి, గుర్తులుపెట్టి పంపవలెను. మచ్చుమట్టిని నేల బొత్తిగ తడిగాగాని, లేక బొత్తిగా పొడిగాగాని, యుండునపుడు, అనగా, ఆరిఆరకయుండునపుడు తీయవలయును మచ్చుమట్టిని పంపునపుడు, యీాక్రింది తప్సీళ్ళునుగల చీట్లనుకూడ పంపవలయును.

(a) పొలములయొక్కగాని, లేక, మడియొక్కగాని విర్తీర్ణము.

(b) నాగలి తెగునంత భూమియొక్కలోతు.

(c) వెనుకటిదఫాఉపయోగించిన యెరువుయొక్క స్వభావమును, పరిమాణమును

(d) బాగుగా పెరుగుపైర్లు, వానిసగటుపంట, వెనుకటిపంట.

(e) ఏయెరువువేసిన, పైరు సాధారణముగ వృద్ధియగునా? గడ్డిపోచ అధికమా? లేక స్వల్పమా? ధాన్యము అధికమా? లేక స్వల్పమా?

(f) నీటిపారుదల సౌకర్యములు.

(g) ఇంకను తెలుపదగిన యితరవిశేషములు.

వరిధాన్యమును అధికముగా ఫలింపచేయుటకు దగినయెరువు లేవనగా—

## కంప్లీట్ (సంపూర్ణ) యెరువులు (పేంటలు)

1. కంప్లీట్ ప్యాడీ ఫర్టిలైజర్

1. డిటో,, డిటో కాలముతక్కువగనుండు భూములకు ముఖ్యముగ తగినది.

(N. B. రెండవరకమును గుర్తించుటకు యీ * మార్కు ఉండును.)

ప్రతిరకమును ఒక హండ్రెడ్వెయిట్ రూ 3—4—0 వంతున నిడదవోలు, బెజవాడ డిపోలలో దొరకును.

## సింపిల్ (సామాన్య) యెరువులు.

| | | | |
|---|---|---|---|
| 1. | ఆర్డినెరి స్యూపర్ ఫాస్ఫేటు | 1 హండ్రెడ్వెయిట్ | రు. 3—8—0 |
| 2. | బేసిక్ ,, ,, { కారముతగ్గిన భూములకు } | ,, ,, | ,, 3—4—0 |

పైకనిన వెలలప్రకారం యెరువులు నిడదవోలు, బెజవాడ డిపోలలో దొరకును.

# మానవ సేవ

సీ. కడలేనియజ్ఞానజలధి దాటెడినావ, భావింప మానవసేవ సూవె
సదమలగుణరత్నసమితిఁ గూర్చినకోవ, భావింప మానవసేవ సూవె
నిర్వాణనగరికి నిర్మలంబగుత్రోవ, భావింప మానవసేవ సూవె
నిఖిలవిద్యాధరణీరుహంబులచేవ, భావింప మానవసేవ సూవె

గీ. ముదము లాదవి[illegible]మాల్యంపుబువ్వుతీవ, యఖిలసుఖముల కాకర మైనకోవ
దేశపర మేశ సేవలఁ దెల్పుత్రోవ, చింత సేయంగ మానవసేవ సూవె.

సీ. దేశాభివృద్ధికి దివ్యసాధన మేది? భావింప మానవసేవ కాదె!
పరమాత్మఁ దెలిపెడిభవ్యసాధన మేది? భావింప మానవసేవ కాదె!
విద్యల నెలకొల్పువిమలసాధన మేది? భావింప మానవసేవ కాదె!
భాగ్యంబు లొనగూర్చుపరమసాధన మేది? భావింప మానవసేవ కాదె!

గీ. ఐకమత్యంబు ప్రబలించునట్టి దేది? ప్రజల నన్యోన్యమైత్రిని పఱచు నేది?
నిఖిలమతసామరస్యంబు నెరపు నేది? చింతసేయంగ మానవసేవ కాదె!

సీ. రాజ్యాధికారులై ప్రజల నేలెడివారు, పరుల సేవించుచు బ్రతుకువారు
అతిభోగభాగ్యంబు లనుభవించెడువారు, తిరిప మెత్తుచు నూరఁ దిరుగువారు
విజ్ఞానవేత్తలై వెలయుచుండెడివారు, కాయకష్టంబున గడపువారు
యత్యాశ్రమముఁ బూని యలరుచుండెడివారు, సంసారయాత్రను జరపువారు.

గీ. ఆర్య క్రైస్తవ బౌద్ధ మహమ్మదీయ, వివిధమతములఁ జేపట్టి వెలయువారు
స్త్రీలు, పురుషులు, వృద్ధులు, బాలకులును, సేయఁ దగినది మానవసేవ కాదె!

సీ. క్రూరదురాచారఘోరాకాంతారంబు భస్మీకృతము జేయు పావకంబు,
అజ్ఞాన మనియెడియంధకారంబును సదమదంబుగఁ జేయుచందమామ,
దారిద్ర్య మనియెడిఘోరాధరంబును దూరంబుగాఁ ద్రోలుమారుతంబు,
వర్ణభేదంబు లన్ పర్వతపంక్తుల గులగుల్లగాఁ జేయుకులిశధార,
స్వార్థపారీణతావ్యాధి కౌషధంబు, సోమరితనంబునకుఁ బెద్దసుత్తిపెట్టు
కష్టవా[illegible]టించునట్టినావ, జగతి మానవసేవకు సాటి గలదె?

# భారతోదయము

## ముఖపత్రప్రతిమాభివర్ణన.

సీ. ప్రకృతి పరిశ్రమ వ్యవసాయ చిత్రలేఖనములు గాఢనిద్రను వహించె;
వాణిజ్య మొక్కింత తాల్మిఁ జెందిన దయ్యెఁ, బశ్చిమదిక్కునఁ బరపెఁ జూడ్కి;
సంగీత మిప్పుడ సగము మేల్కాంచియుఁ, గనుదమ్ముల నులుముకొనుచునుండె;
భాగ్యదేవత దన్ను బాయ లే కుండియు, విధివశంబునఁ జేసి విడిచి చనియె;

గీ. తనసుతశ్రేణు లెల్లు పరవశత్వంబు జెంది
కాంతిహీనంబులై యుండఁ గాంచి, "యకట!
యెట్టిదురవస్థ లొగిఁ జుట్టుముట్టె" ననుచు
భరతమాత కరంబును పరితపించి.

గీ. "అల్లదే! నాదుపాలిభాగ్యంపులక్ష్మి
కరుణఁ దెగఁగోసి నను బాసి యరుగుచుండె,
దిక్కెవ్వరు నా కిప్డు తెరువు జూప?"
ననుచు నిట్టూర్పు విడుచుచు వనరుచుండె.

గీ. బ్రహ్మమత మనుపుత్రికారత్న మంత
జననిమ్రోలకుఁ జనుదెంచి చనవు మెరయ
"మాతరో! నీదుతనయులు మత్సరంబు
బూనుటను గాదె యీపాట్లు బొదలె నీకు"

గీ. ననుచు, మతభేదములచేతఁ, బెనఁగులాడు
నార్య క్రైస్తవ పార్సి మహమ్మదీయ
నిఖిలజనులకు సఖ్యంబు నెరపుచుండ,
"నైకమత్యము ప్రేమయు నలరుగాత"

గీ. మంచు ఋషియొక్కఁ డాశీర్వదించుచుండ,
దివిని 'మానవసేవ' యన్ దివిజకాంత
కుసుమమాలిక సద్భక్తి నొసఁగుచుండ,
పరివిమలానందమునఁ దేలె భరతమాత.